

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 353 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, మార్చి, 30, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


# లింక్ రోడ్ల నిర్మాణ పనులలో వేగం పెంచండి

## ప్రజా అవసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు...



### భవిష్యత్తులో అవసరాలకు తగ్గట్లు రోడ్ల విస్తరణ
### అవసరమైతే కొత్త రోడ్లు నిర్మించాలి: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి,29,తెలంగాణ పత్రిక : హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అను గుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధి కారులకు సూచించారు. రాజ ధాని నగరం తో పాటు హెచ్ఎండీఏ పరిధి లో హైదరా బాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కా ర్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసం ధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ పరిధిలో 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.**

రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్ఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం,విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిశనివారం సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణ పైముఖ్యమంత్రి పలుసూచనలు చేశారు. వివిధప్రాంతాల మధ్య అనుసంధానత పెం చడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశి ంచారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలు, విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలని అధికారులకు సూచించారు.
ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని చెప్పారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# వేదికపై కరాటే చేసిన మంత్రి పొన్నం, స్పీకర్ గడ్డం ప్రసాద్...

### హైదరాబాదులో కరాటే నేషనల్ టోర్నమెంట్
### గచ్చిబౌలిలో ప్రారంభోత్సవం
### ప్రారంభోత్సవానికి హాజరైన తెలంగాణ ప్రభుత్వ పెద్దలు



హైదరాబాద్,మార్చి,29, తెలంగాణ పత్రిక : హైదరాబాదులోని గచ్చిబౌలిలో 4వ కియో కరాటే ఛాంపియన్ షిప్ ప్రారంభమైంది. ఈ మార్షల్ ఆర్ట్స్ ఈవెంట్ ప్రారంభోత్స వంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కరాటే డ్రెస్ లు వేసుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం... వేదికగా సరదాగా స్పేరింగ్ చేశారు. అనంతరం నవ్వుతూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారిద్దరికీ టోర్నీ ఆర్గనైజర్స్ గౌరవ బ్లాక్ బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. కాగా, కియో కరాటే పోటీలు మూడు రోజుల పాటు సాగనున్నాయి. ఇవాళ్టి ప్రారంభోత్సవంలో భారత స్టార్ బాక్సర్, తెలంగాణ ఆణిముత్యం నిఖత్ జరీన్ కూడా పాల్గొని, స్ఫూర్తిదాయకంగా ప్రసంగించింది.

# నేటి నుంచి సన్నబియ్యం పంపిణీ



హైదరాబాద్,మార్చి,29,తెలంగాణ పత్రిక : సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నేటి నుంచి ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రేపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా మొత్తం కేబినెట్,ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. ఇవాళ(శనివారం) మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## హిమాచల్‌తో...

# విద్యుత్ ఒప్పందం

హైదరాబాద్,మార్చి,29,తెలంగాణ పత్రిక: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భద్రత పెంపునకు కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సఖుతో సిమ్లాలో సమావేశమైన ఆయన, విద్యుత్ ఒప్పందంపై చర్చించారు.
ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోన్న నేపథ్యంలో 'తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీపాలసీ–2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం గొప్ప ముందడుగని అన్నారు. హిమాచల్ ప్రదేశ్ భాగస్వామ్యంతో ఆర్థికంగా లాభదాయకమైన, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.
థర్మల్ విద్యుత్‌తో పోలిస్తే జల విద్యుత్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుందని, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతుండగా, జల విద్యుత్ ఉత్పత్తి వ్యయం క్రమంగా తగ్గుతోందని ఆయన తెలిపారు.
హిమాచల్ ప్రదేశ్‌లో జీవనదులు అధికంగా ఉండటం వల్ల ఏడాదిలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతరాయంగా జలవిద్యుత్ ఉత్పత్తికి అవకాశంఉంటుందని ఆయన అన్నారు.
ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు,పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు వీలు కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




**హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌తో భట్టి విక్రమార్క సమావేశం**
**హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడి**
**తెలంగాణలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోందన్న భట్టివిక్రమార్క**
**తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు విద్యుత్ అందించే అవకాశముంటుందని వెల్లడి**

## తెలంగాణలో రోడ్డు ప్రమాదం..


# ముంబై పోర్ట్ జోన్ డీసీపీ సుధాకర్ మృతి

### నాగర్ కర్నూలు జిల్లాలోని ఆమ్రబాద్ మండలంలో ప్రమాదం
### అధికారి ప్రయాణిస్తున్న కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు
### ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించిన పోలీసులు



**నాగర్‌కర్నూలు,మార్చి,29,తెలంగాణ పత్రిక :** నాగర్‌కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముంబై పోలీసు పోర్ట్ జోన్ డీసీపీ సుధాకర్ పఠానేతో పాటు మరో వ్యక్తి మృతి చెందారు. నాగర్ కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో ఎదురుగా వస్తున్న ఇన్నోవా కారును ఆర్టీసీబస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇన్నోవా కారు నుజ్జునుజ్జయింది. కారులోని ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని పరిశీలించారు.
మృతి చెందిన వారిలో ఒకరిని మహారాష్ట్రకు చెందిన పోలీసు అధికారిగా గుర్తించారు. మరో వ్యక్తిని భగవత్‌గా గుర్తించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు అభినందనలు తెలియజేసిన సిపిఐ బృందం



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో,మార్చి 29, (తెలంగాణ పత్రిక): రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నేతృత్వంలో హుస్నాబాద్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ ధీమా వ్యక్తం చేశారు. హుస్నాబాద్ ప్రాంతానికి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయించినందుకు శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంద పవన్ సిపిఐ బృందం ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ గతంలో కంటే ఇప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ కి అనేక అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయిస్తున్నారని, మంత్రి హయాంలో హుస్నాబాద్ నియోజకవర్గంను రాష్ట్ర స్థాయిలో అభివృద్ధిలో నంబర్ వన్‌స్థానంలో ఉంచుతారని నమ్మకం ఉందన్నారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పలు సమస్యలపైన వినతి పత్రం అందజేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించాలని మంద పవన్ కోరారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ జిల్లాలో మరిన్ని విద్యాసంస్థలు తేవడానికి కృషి చేస్తానని, అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని, భవిష్యత్తులో హుస్నాబాద్ ప్రాంతం అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయిస్తానని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో సీపీఐ నాయకులు యెడల వనేశ్, కొమ్ముల భాస్కర్, జేరిపోతుల జనార్ధన్, ముంజ గోపి, సుదర్శన చారి, మంద శ్రీనివాస్, హరిఫ్, పిల్లిరజిని, బోనగిరి శంకర్, ఎల్లయ్య, విజయ్, ఎంకన్న తదితరులు ఉన్నారు.



## ఒవైసీ లాంటి వాళ్లు 100 మంది వచ్చినా...

# ఆ బిల్లు ఆగదు: బండి సంజయ్

### త్వరలో వక్ఫ్ బోర్డు సవరమ బిల్లు ఆమోదం పొందుతుందన్న బండి సంజయ్
### ముస్లిం సమాజం, మేధావులు ఈ బిల్లుకు మద్దతు తెలుపుతున్నారని వెల్లడి
### ఈ బిల్లును మతం కోణంలో చూడవద్దని విజ్ఞప్తి



హైదరాబాద్,మార్చి,29,తెలంగాణ పత్రిక: ఒవైసీ వంటి వారు వంద మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆపలేరని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఒవైసీ తాత వచ్చినా ఈ బిల్లు ఆగదని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని ముస్లిం సమాజం, మేధావులు వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఒక్క ఒవైసీ వస్తే బిల్లు ఆగుతుందా అని ఆయన ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తీసుకువస్తామని చెప్పినప్పుడు తనకు కరీంనగర్‌లోని పేదవాడు గుర్తుకు వచ్చాడని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లా కోర్టు కాంప్లెక్సులోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం కేంద్రసహాయ మంత్రి రూ. 15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఆయనను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ, వక్ఫ్ బోర్డు బిల్లుపై మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## సమస్యలపై స్పష్టత కరువైన విపక్షాలు..

పార్లమెంట్ సమావేశాలలో ప్రజలకు సంబంధించిన అంశాలపై చర్చ సాగడం లేదు. ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఘోరంగా విఫలం అవుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చకు తేవడంలో ఆ పార్టీ గత కొంతకాలంగా పార్లమెంటులో విఫలం అవుతోంది. ఎంతసేపు కేవలం బీజేపీని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేస్తుందే తప్ప సమస్యలను ఆధారంగా చేసుకుని బీజేపీని విమర్శలు చేయడం లేదు. పార్లమెంట్ ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ మధ్య వ్యక్తిగత ఏజెండాగా మారింది. మిగతా విపక్షాలు కూడా అలాగే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో గతంలో చక్కటి చర్చ జరిగేది. ప్రభుత్వం కూడా చర్చలకు అవకాశం ఇచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. సాదాసీదాగా పార్లమెంటు సమావేశాలు సాగుతున్నాయి. ఏ పార్టీ ఎజెండా దానికి ఉంది, దాని ప్రకారమే సాగుతున్నాయి. డీఎంకే హిందీ వ్యతిరేకత, డీలిమిటేషన్ పై పోరాడుతోంది. ఆ అంశాలను ప్రస్తావించి హడావిడి చేసింది. విలువలతో కూడిన రాజకీయాలు నేరిపే బీజేపీకి ఇప్పుడు అసత్యాలు మాట్లాడడమే అలవాటుగా చేసుకుంది. ఈ పార్టీలో అన్ని అవలక్షణాలు చోటు చేసుకున్నాయి. కేవలం ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు, కార్పొరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతూ ఉండడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ పోతున్నారు. అన్ని ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదు మాత్రలాగే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం గరిష్టానికి చేరింది. సమస్యలపై గొంతు చించుకొని అరిచినా వినిపించుకునే స్థాయిని మోదీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోదీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బీజేపీ అగ్గి మీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికి తోడు ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా గట్టిగా నిలదీసే నేతలు బీజేపీలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యనైనా చర్చించే ధైర్యం కూడా మోదీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడం తప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకువచ్చింది చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగ బెట్టింది ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదే పదే ప్రయత్నాలు చేయడం తప్ప మరేమీ లేదు. మోదీ తీసుకుంటున్న నిర్ణయాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పలు చెప్పే ప్రధాని మోడీ గ్రామాల్లో చాయ్ అమ్మే వాళ్లకు కూడా కష్టకాలం తీసుకొని వచ్చారు. ఎంతోమంది ఆర్థికవేత్తలు, ఆర్థిక నిపుణులు జిఎస్టి వల్ల కలిగిన విష పరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోలేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు, వస్తు ఉత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాలా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. పండించిన పంటలు అమ్ముకునే పరిస్థితి లేదు. బలమైన మార్కెటింగ్ వ్యవస్థ లేకుండా పోయింది. అందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పత్తి, మిర్చి, పసుపు, వరి పండించిన రైతులే నిదర్శనం. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి ఉంటే నిరుద్యోగాన్ని తగ్గించుకునే అవకాశం ఉంది. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టడం తప్ప క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగి ఉంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికి తోడు రూపాయి విలువ పడిపోతూ ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. పాలనలో కొత్త వరవడి తీసుకువచ్చి, ప్రజలకు ఆసరాగా, అండగా దేశానికి మంచి చేసేలా చేస్తారని మోదీని నమ్మిన ప్రజలు ఇప్పుడు చేష్టలు ఉడిగి చూస్తున్నారు. దీనిపై బీజేపీ పెద్దలు ఆత్మ విమర్శ చేసుకుంటే పార్టీకి, దేశానికి మంచిది. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలు చూస్తే తెలుస్తుంది దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8 శాతం గ్రామీణ ప్రాంతాల్లో 5.3 శాతం చొప్పున నిరుద్యోగత ఉందని సగటున ఆరు శాతంపైనేనని గణాంకాలు చెబుతున్నాయి. తీవ్రమైన ఉపాధి లేమి కారణంగా మొన్నటి ఎన్నికల్లో విజయావకాశాలను దెబ్బతీసిందని చాలామంది అంచనాలు వేశారు. అయితే మోదీ మేనేజ్మెంట్ తో ఎన్నికల్లో గెలవడంతో ఇక తనకు తిరుగు లేదన్న ధోరణిలో ఉన్నారు. స్వతంత్ర సంస్థల నోరు కట్టేసి, ప్రభుత్వ సంస్థల నివేదికలను దాచేసి, ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారు అనుకోవడం అవివేకం. అధికారంలోకి వచ్చే ముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. నిజంగానే ఇదే సాకారం కావాలంటే స్వయం ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి. పంటల కొనుగోలుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పడాలి. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. చైనా ఇదే రకమైన విజయాలతోనే ఆర్థికంగా విజయం సాధించిందని మనకు నేరుగా ఎవరూ చెప్పనక్కరలేదు.

## శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవ సేవ..

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 29 :యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా శనివారం రోజు ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. లోక కళ్యాణం కోసం ఆలయ అర్చకులు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. స్వర్ణిరీశున్ని దివ్యక్షేత్రంలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది.అనంతరం అర్చకులు కర్పూర మంగళహారతులను సమర్పించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి దివ్య అనుభూతిని



పొందుతారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. భారత దేశంలో స్వర్ణగిరి క్షేత్రంలో తప్ప మరెక్కడా లేని జల నారాయణ స్వామి వారికి శనివారం సందర్భంగా నక్షత్ర హారతిని భక్తుల గోవింద నామ స్మరణల మధ్య ఆలయ అర్చకులు సమర్పించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ఎర్రంబెల్లి లో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 29 ప్రతి నెలా చివరి రోజున జరిగే పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా శనివారం భువనగిరి మండలంలోని ఎర్రంబెల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ మాట్లాడుతూ పౌరహక్కుల దినోత్సవంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారుల హాజరై, ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలున్నా, అధికారుల హాజరు శాతం మాత్రం ఆశించినంతగా ఉండడం లేదని ఆయన అన్నారు.గ్రామాల్లోని ప్రజల మధ్య అనైక్యత , కుల వివక్షతలు, అంటరానితనం,కుల బహిష్కరణలు, పరువు హత్యలు, చేతబడి లాంటి సామాజిక రుగ్మతలతో పాటు,భూ సమస్యలు, తాగు నీటి సమస్య, స్మశాన వాటికలోని సౌకర్యాలు, పాఠశాల లోని సమస్యలు పరిష్కరించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల్లోని పిల్లల ఆరోగ్యం, రక్షణ కోసం తల్లిదండ్రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా వేసవిలో పిల్లలు ఒంటరిగా ఉండడం వల్ల ఇబ్బందులు కలుగకుండా చూడాలని, బాల్య వివాహాలు చేయరాదని



ఆయన కోరారు. పౌరహక్కుల దినోత్సవ సమావేశంలో%ఎ%భువనగిరి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం,ఏపిఎం దినకర్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ బుక్యా గుండు రావు,ఎఎస్ఐ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి హేమలత, అమ్మా ఆదర్శ కమిటీ చైర్మన్ కలకొండ సరిత, ఆరోగ్యశాఖ కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి,ఆశావర్కర్ జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్అనిత,గ్రామ కారోబార్ సత్తయ్య ,గ్రామస్తులు మొలుగు మహేష్, నర్సింహ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## విశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ చేసిన కలెక్టర్

### జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 29 యాదాద్రి భువనగిరి జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర శర్మ ప్రధాన కార్యదర్శి చందోజు శివకుమారాచార్యులు ఆధ్వర్యంలో శనివారం సురేంద్రపురి వాసవి నిత్యాన్నదాన సత్రంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ శనివారం జరిగినది.ఈ కార్యక్రమానికి ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హరికీర్తి అమరేశ్వర శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరేశ్వర శర్మ మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాడిపంటలు అభివృద్ధి చెంది అన్ని విధాలుగా ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నారు.జిల్లా అధ్యక్షులు రాజేశ్వరశర్మ మాట్లాడుతూ విశ్వా వసు నామ సంవత్సరం అనగా విశ్వ వసు అనగా ప్రజలు ప్రేమ మైత్రితో కలిసిమెలిసి ఉంటారని ఈ సంవత్సరం ప్రజలలో ప్రేమాభిమానాలు పెరిగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని చెప్పారు అదేవిధంగా ఈ సంవత్సరం ధూప దీప నైవేద్య అర్చకులు అందరికీ కూడా ప్రేమ అభిమానాలు పెరిగి పరస్పరం అన్యోన్యంగా కొనసాగాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అర్చకుల పట్ల కూడా ప్రేమాభిమానం చూపిస్తూ అర్చకుల అభివృద్ధికి పాల్పడాలని కోరుకున్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి చందోజు శివకుమారాచార్యులు మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు అభివృద్ధి చెంది అన్ని విధాలుగా సుఖ సంతోషాలతో ఉండాలని ఈ విధముగా ప్రజలందరికీ ఆ పరమేశ్వర అనుగ్రహంతో మంచి జరగాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం ప్రతినిధులు



మహిళ కన్వీనర్ శ్రీమతి విశాలాక్షి జిల్లా కోశాధికారి నిమ్మల అమలేశ్వర్ సహాయ కార్యదర్శి తిరుమల కిషోర్ వివిధ మండలాల అధ్యక్షులు నారాయణమ్ మణికంఠ శర్మ ప్రతాపురం వేణుగోపాలచార్యులు రామడుగు మణికంఠ శర్మ పోగులకొండ ఆదిత్య శర్మ అర్చకులు వేదాటి విక్రమ్ శర్మ లక్కవజ్జుల పాండురంగ శాస్త్రి వేదాటి సత్యనారాయణ శర్మ జూలపల్లి వీరభద్రయ్య స్వామి ఆకుల కోటేశ్వర్ పార్నంది రామ్మూర్తి శర్మ మంగవెల్లి చైతన్య చార్యులు గట్టు పాండు ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బెజుగం సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు చే పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజా ప్రగతి సంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం

### పుట్ట రజినీకాంత్ తెలుగుదేశం పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్





ధర్మసాగర్ మార్చి29 (తెలంగాణ పత్రిక) : శనివారం తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట రజనీకాంత్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పజాసంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం అనిపేదవారి ఆకలి తీర్చేందుకు స్వర్గీయ అన్న ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం మజ్జిగ పంపిణీ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఘన్పూర్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ పుట్ట రజనీకాంత్ మాట్లాడుతూ ప్రగతి ప్రజాసంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం అనిపేదవారి ఆకలి తీర్చేందుకు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు 2 రూపాయలకే కిలో బియ్యం అందించారనీ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నినదించారని వెనుకబడిన బడుగు బలహీనవర్గాలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఆదుకొని అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశం అని తెలుగు ప్రజలు ఉన్నంత కాలం తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి ధర్మారెడ్డి మేకల రమేష్ ఎల్లయ్య ఆరూరి రాజు కలకోట రమేష్ కొట్టే దామోదర్ అశోక్ రెడ్డి కే వెంకటేష్ సిద్ధి రాములు అనిల్ నాగవల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నీ శుభాలు కలగాలి

### తెలుగు ప్రజలకు ప్రియదర్శిని మేడి ఉగాది శుభాకాంక్షలు



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 29: తెలుగు ప్రజలకు, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉగాది పండగను వైభవంగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని ప్రియదర్శిని మేడి కోరుకున్నారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని ఆక్షాంక్షించారు. రాష్ట్రం సర్వతో ముఖి సుబిక్షంగా ఉండాలని, పల్లెలు, పట్టణాలు కళకళలాడాలని, తెలుగు సంస్కృతీ సంప్రదాయలు కలకాలం వర్ధిలాలన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా ఉగాది పండగను జరుపుకోవాలని ఆమె అన్నారు

## విశ్వవిద్యాలయ అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 29: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికి సర్వం సిద్ధమని ఆకస్మిక పర్యటనలో పునరుద్ఘాటించారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల ను బడ్జెట్ గా మార్పునకు,కొత్త కోర్సుల ప్రవేశ పెట్టే ప్రణాళికలను అందించాలని సూచించారు. ఉత్తమ పరిశోధనలు జరగాలని, విశ్వవిద్యాలయ అభివృద్ధి కి మరిన్ని ప్రణాళికలతో ముందుకు రావాలని సూచించారు. నాణ్యమైన విద్యనందిస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్ట పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐక్యూ ఏసి డైరెక్టర్ డా మిర్యాల రమేష్, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్సాగర్, సుధారాణి, డా. మారం వెంకటరమణారెడ్డి, డా నీలకంఠం శేఖర్, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఎస్పీ ఉగాది శుభాకాంక్షలు




తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 29: నల్లగొండ జిల్లా ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ శ్రీ విశ్వావసునామ తెలుగు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ నాడు పులుపు, తీపి, చేదు, వగరు, కారం, ఉప్పు షడ్రుచుల సమ్మేళనమే ఉగాది అని, జీవితంలో వచ్చే కష్ట సుఖాలను షడ్రుచులు పచ్చడి తీసుకొని అందరూ మధురానుభూతిని అనుభవించాలన్నారు. ఆత్మీయ అనుబంధం గుర్తు చేసే పండుగ ఉగాది అన్నారు. రాబోతున్న కొత్త సంవత్సరంలో మధురమైన క్షణాలను అందించాలని మనసారా కోరుకుంటూ జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## రిటైర్మెంట్ ఉద్యోగుల సేవలను గుర్తించాలి

### సి.ఎచ్ మురళీ కృష్ణడిపో మేనేజర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 29 ఆర్టీసీ లో సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించి, రిటైర్మెంట్ అవుతున్న ఉద్యోగులను గౌరవించుకోవడం మన భాద్యత అని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి.ఎచ్.మురళీ కృష్ణ అన్నారు.శనివారం యాదగిరిగుట్ట డిపో లో రిటైర్మెంట్ అవుతున్న డ్రైవర్లు టి. మల్లయ్య, ఎస్ బాల్ రెడ్డి, కండక్టర్లు డి రామస్వామి, ఎం. ముత్యాలు దంపతులను శాలువా , మెమెంటో లతో డిపో మేనేజర్ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, కండక్టర్లు,డ్రైవర్లు పాల్గొన్నారు.



# సీతారాముల కళ్యాణం నేపథ్యంలో ముస్తాబవుతున్న ఆలయం





వేములవాడ,మార్చి,29, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయం సీతారాముల కల్యాణానికి ముస్తాబవుతుంది. ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆరో తేదీ వరకు సీతారాముల కల్యాణ మహోత్సవాలు ఉంటాయని ఈవో వినోద్ తెలిపిన విషయం మనందరికీ తెలిసిందే. ఇప్పటికే ఏర్పాట్లని పూర్తి చేసినట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం సీతారాముల కళ్యాణం శ్రీరామనవమి నేపథ్యంలో చేస్తున్నట్లు శనివారం ఆలయ అధికారులు తెలిపారు.

# పాస్టర్ ప్రవీణ్ ది హత్యే, ప్రమాదం కాదు

**- ప్రభుత్వం విచారణ వేగవంతం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్**
**- కొడిమ్యాల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ, కొవ్వుతుల ప్రదర్శన**




జగిత్యాల జిల్లా, మార్చి 28,(తెలంగాణ పత్రిక) :క్రైస్తవ సువార్తికుడు పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతి నేపథ్యంలో శుక్రవారం కొడిమ్యాల మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, అనాథ పిల్లలను చేరదీసి విద్యానందిస్తున్న ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగి మూడు రోజులవుతున్న ఇప్పటికి ఎటువంటి ఆధారాలు సేకరించక పోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. పక్కాగా హత్య చేసి యాక్సిడెంట్ గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, ఒక పూజరిని చెంప దెబ్బ కొడితేనే రాజకీయ నాయకులు మానవ హక్కుల సంఘాలు గోలచేస్తే, ఒక క్రైస్తవున్ని అతి దారుణంగా హత్య చేస్తే ఏ ఒక్క నాయకుడు స్పందించలేదని మండిపడ్డారు. శాంతియుతంగా ఉన్న క్రైస్తవులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఒకేసారి క్రైస్తవులందరు రోడ్డుపైకి వస్తే పరిస్థితి దారుణంగా ఉంటుందన్నారు. క్రైస్తవులు నిద్రపోతున్న సింహాలని వారి జోలికి రావద్దన్నారు. ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ ప్రపంచానికి తీరని లోటని అన్నారు.ఏపీ పోలీసులు కేసును పక్కదారి పట్టిస్తున్నారని ఇప్పటికైనా ప్రవీన్ పగడాల ను హత్య చేసిన దోషులును పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్ ఇండియా, క్రైస్తవ హక్కుల రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలీషా, క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిమోతి జయరాజు, క్రీస్తు సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు చిర్ర డేవిడ్ రాజ్, ప్రధాన కార్యదర్శి బల్ల అబ్రాహం, స్త్రీల నాయకురాలు విజయ జీవన్, పాస్టర్స్ శ్యామ్, ఎలిశా, రెవరెండ్ ప్రశాంత్, క్రిస్టియన్ యూత్ నాయకులు నరేష్, ఆదిత్య, పవన్, ప్రవీణ్, సురేష్, ప్రవీణ్, చింటూ, వివిధ సంఘాల నాయకులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



వేములవాడ,మార్చి,29, తెలంగాణ పత్రిక.తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవ వేడుకను వేములవాడ నియోజకవర్గంలోని కొనయిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతలకోటి రామస్వామి గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు, వేములవాడ అధ్యక్షత వహించారు. గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు. కార్యక్రమంలో పార్టీ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ నిర్వహించబడింది. తెలుగుదేశం పార్టీ పునరుద్దరణ, అభివృద్ధి లక్ష్యాలు గురించి మాట్లాడారు. చింతలకోటి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ (తె.దే.పా) 1982, మార్చి 29న నందమూరి తారక రామారావు గారు స్థాపించారని, ఈ పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పరిరక్షించడం, హక్కులను కాపాడడం, రాష్ట్రాభివృద్ధిని కలుగజేయడం వంటి మహత్తర లక్ష్యాలతో ముందుకు సాగిందని అన్నారు. ఆ సమయంలో ఏకపక్ష పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ఒక బలమైన ప్రాంతీయ పార్టీ అవసరమని భావించి, తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ పార్టీ ద్వారా తెలుగు ప్రజల గౌరవాన్ని మరింత పెంచడానికి, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మార్గం ఏర్పాటుకు, ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టడానికి మార్గం సిద్ధమైందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుండి రైతు సంక్షేమం, విద్యా రంగం అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, ఉపాధి అవకాశాల పెంపు, పరిశ్రమల అభివృద్ధి, మహిళల భద్రత, ప్రజా సంక్షేమం వంటి అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని, ప్రజలకు మంచి పాలన అందించేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు పార్టీని విజయపథంలో నడిపిస్తూ, అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ప్రజల హక్కులను రక్షించే దిశగా పనిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పునరుద్దరించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, తెలుగు ప్రజల భవిష్యత్తు, అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొని, తమ మద్దతు తెలిపారు.

# గత మున్సిపల్ పాలకవర్గంపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరపాలి

**- జిల్లా కలెక్టర్ ను కోరిన సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, నేతలు**




సిరిసిల్ల టౌన్ మార్చి 29 (తెలంగాణ పత్రిక)పదవీకాలం ముగిసిన సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గ హయాంలో అనేక అవకతవకలు జరిగాయని వీటిపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయాలని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ కోరారు. సిరిసిల్లలో శనివారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అధ్యక్షులు ప్రకాష్, కాంగ్రెస్ నేతలు కత్తెర దేవదాస్, చెన్నమనేని కమలాకర్ రావు, కల్లూరి చందన, వెలుముల తిరుపతిరెడ్డి, నేరెళ్ల శ్రీకాంత్, కుడిక్యాల రవి, కాముని నళినికాంత్ నీలి రవీందర్ లతో కలిసి మాట్లాడారు. మున్సిపల్ లో గత పాలకవర్గం టెండర్లు వేయకుండా పనులు చేపట్టిందని అలాగే చేసిన పనులను రెండుసార్లు బిల్లులు చేయించిన ఘటనలు ఉన్నాయని ఆరోపించారు. ట్రాక్టర్ల కొనుగోలు వ్యవహారంలో కూడా అభియోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. గతంలోనే ఈ మేరకు ఆరోపణలు వచ్చాయి .అని అన్నారు వీటన్నింటిపై జిల్లా కలెక్టర్ కు సమగ్ర దర్యాప్తు కోరుతూ వినతిపత్రం ఇస్తున్నామన్నారు. టీ స్టాల్ వ్యవహారంలో కూడా కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తూ దానితో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని వివరించారు. మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగిశాక తాము శోధించగా కొన్ని అవినీతి అక్రమాలు బయటపడ్డాయని కాంగ్రెస్ నేత సిహెచ్ కమలాకర్ రావు అన్నారు. వీటిపై సమగ్రంగా దర్యాప్తు జరిపి విజిలెన్స్ ఎంక్వయిరీ చేయించాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నట్టు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఒక టీ స్టాల్ విషయాన్ని భూతద్దంలో చూపెట్టడాన్ని ఖండించారు. గత పదేళ్ల హయాంలో నియోజకవర్గంలో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. దీనికి ఉదాహరణగా నేరెళ్ల కు చెందిన ఏడుగురు బాధితులు ప్రత్యక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. వీరు గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. రోడ్డున పడ్డ వారందరినీ ఆదుకుంటామని హామీ ఇస్తే వారందరి లిస్టు తయారుచేసి ఇస్తామని వివరించారు.


# జగిత్యాల ఎంఎల్ఏను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపీడీవో



మార్చి 29( తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం జగిత్యాల అర్బన్ మండల ఎంపీడీవో గా నూతనంగా భాద్యతలను స్వీకరించిన విజయ లక్ష్మి ఎంఎల్ఏ ను క్యాంప్ కార్యాలయంలో ఈరోజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కు మొక్కను అందజేశారు.ప్రజా సంక్షేమం కోసం సమర్థవంతమైన పాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తాను అని ఎంఎల్ఏ హామీ ఇచ్చారు.

# మాదిగ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

**- ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ డిమాండ్.**



మార్చి 29 (తెలంగాణ పత్రిక) ధర్మపురి పట్టణంతెలంగాణలో మాదిగ సామాజిక వర్గానికి రెండు మంత్రి పదవులు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్ మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో మా జనాభా ప్రకారం మాదిగలకు రెండు మంత్రి పదవులు ఉండేవన్నారు.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన కుల గణన ఆధారంగా మా జనాభా దామాషా ప్రకారం రెండు మంత్రి పదవులు కేటాయించాలని శాసనసభ్యులలో పార్టీకి అత్యంత విశ్వాసపాత్రుడు ధర్మపురి ఎమ్మెల్యే మాదిగ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# జగిత్యాల మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సమీక్ష



మార్చి 29 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం శ్రీరామనవమి,ఉగాది,రంజాన్ పండుగల నేపథ్యం లో పట్టణం లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అన్నారు ఎమ్మెల్యే. జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మున్సిపల్ కమిషనర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వేసవికాలం నేపథ్యంలో జగిత్యాల పట్టణం లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఎమ్మెల్యే సంజయ్. వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి ఆరా తీశారు. ఎక్కడెక్కడ సమస్య ఉంది వార్డు లో నీటి సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని ఆరా తీశారు.క్షేత్రస్థాయిలో వార్డులలో పరిశీలన చేయటం ద్వారా సమస్యలు దృష్టికి వస్తాయని అన్నారు.డబల్ బెడ్ రూం ఇండ్ల లో నివసిస్తున్న ప్రజలకు వేసవి లో నీటి ఇబ్బంది రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన టిపిఒ శ్రీనివాస్ టిపిఎస్ ప్రవీణ్ పాల్గోన్నారు.

# ఉగాది పండుగ పురస్కరించుకుని పేదలకు దోవతులు, చీరల పంపిణీ

**- పేదలకు అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ.**



వేములవాడ,మార్చి,29, తెలంగాణ పత్రిక. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1436 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేద మహిళలకు చీరలు, పురుషులకు దోవతులు శల్లాల పంపిణీ అనంతరం పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా అమావాస్య సందర్భంగా పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో పాత రాదాకిషన్ పావని దంపతులు, అమెరికా నుండి గుప్తదాత, రుద్రంగి రాఘవేంద్ర శర్మ సుచిత్ర దంపతులు, చర్లపల్లి అశోక్ శర్మ శ్రీలత దంపతులు, పబ్బ కిరణ్ కుమార్ , మామిండ్ల బాలరాజు వనజ దంపతులు, పెళ్లిరోజు సందర్భంగా అల్లె గణేష్ పద్మాలత దంపతులు, శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, వొద్యాల వేణు, నాగుల చంద్రశేఖర్,నక్క వేణు, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గంగాధర మార్చి 29 (తెలంగాణ పత్రిక) : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం గంగాధర మండల కేంద్రం లో అధ్యక్షులు మల్కాపురం రాజేశం గౌడ్ జెండాను ఎగరవేశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాపురం రాజేశం గౌడ్ మాట్లాడుతూ ఏసంగి పంట కొతకు వస్తున్న సమయం కాబట్టి ప్రభుత్వం సకాలంలో ఐకెపిలను ఏర్పాటు చేయాలి అని అన్నారు. అదేవిధంగా రుణమాఫీ పూర్తిగా కానీ రైతులకు వెంటనే 200000 రుణమాఫీ చేయాలి అని రైతు బంధు ఎకరం ఉన్న వారికి వెయ్యలేదు కానీ మూడు ఎకరాలు ఉన్నవారికి వేశారు అని అన్నారు. సమస్య పరిశీలించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో టిడిపి , జిల్లా నాయకులు వైద భూపతి, జారతి నరసయ్య,బొల్ల బత్తిని పరశురాములు, మధు, డి.రాయుడు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి,సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**- ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**



మల్లాపూర్ మార్చి 29 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలోనీమండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన 8,74,000/- ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల రూపాయల విలువగల 43 సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు 700,812/-ఏడు లక్షల ఎనిమిది వందల పన్నెండు రూపాయల విలువగల ఏడు కల్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. మీరు వెంట మండల పరిషత్ అధికారి. సిబ్బంది మరియు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు

# ముందస్తు ఉగాది సంబరాలు జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో

మెట్టుపల్లి, మార్చి , 29, ( తెలంగాణ పత్రిక మెట్టుపల్లి. జ్ఞానోదయ డిగ్రీ , పీజీ కళాశాల వారి ఆధ్వర్యంలో ఈరోజు ముందస్తు ఉగాది పండగ సంబరాలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథి గా మున్సిపల్ కమిషనర్ టి .మోహన్, కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ పంపిణీ చేశారు .విద్యార్థిని విద్యార్థులతో సనాతన సంప్రదాయ దుస్తులతో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మాట్లాడుతూ జ్ఞానోదయ డిగ్రీ , పీజీ కళాశాల నిర్వాహకులు ముందస్తు ఉగాది పండుగ పూజా కార్యక్రమం ఉగాది పచ్చడి పంపిణీ చాలా మంచి సంప్రదాయమని సనాతన సంప్రదాయాలు విద్యార్థి విద్యార్థులకు తెలియజేయడం వారికి మన పండగల పట్ల అవగాహన ఏర్పడుతుందని ఇటువంటి సాంప్రదాయ కార్యక్రమాలు చేపడుతున్న కాలేజీ వారిని అభినందిస్తున్నానని అన్నారు . కరెస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మన పండుగల సాంప్రదాయాన్ని తెలిపేందుకు ఇటువంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం కాలేజీలో నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో





మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు ,మున్సిపల్ ఆర్ ఐ అక్షయ్ కుమార్, సానిటేషన్ ఇన్స్పెక్టర్ గుర్రాల రత్నాకర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు మార్గదర్శకం





**- ముందసూ ఉగాది శుభాకాంక్షలు. నీలం సంపత్**

వెల్గటూర్ మార్చి 29(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ మండలం పాశిగామలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముందస్తు ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్ మాట్లాడుతూ జీవితం కూడా ఉగాది పచ్చడి లాగా అనేక రకాల కష్ట సుఖాల సమ్మిళతం అని పేర్కొట్టు , భవిష్యత్ లో మంచి స్థాయిలకు చేరుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉగాది పచ్చడి, బూరెలు,స్వీట్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్, శ్రీనివాస్, రజిత,గ్రామ పెద్దలు బొప్పు తిరుపతి, బార్పటి జనార్ధన్, గోపతీ నరేష్, నలిమెల సురేష్,శ్రీధర్, విద్యార్థుల తల్లిదండ్రులు,మధ్యాహ భోజన నిర్వాహకురాలు రామాక్క తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో అత్యంత అరుదుగా దొరికే రక్తాన్ని (ఏబి నెగటివ్) దానం చేసిన యువకుడు



భీమారం తెలంగాణ పత్రిక మార్చి 29 మెట్పల్లి పట్టణంలోని శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సుస్మిత అను మహిళకి అత్యవసరంగా ఏబి నెగిటివ్ రక్తాన్ని ఎక్కించాలని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా పెగ్గర్ల గ్రామానికి చెందిన ఆక్టివ్ డోనర్ చెన్నవేని భానుచందర్కి సమాచారం తెలుపగ భానుచందర్ వెంటనే స్పందించి మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.అత్యంత అరుదుగా దొరికే రక్తం కాబట్టి అత్యవసర సమయంలో స్పందించి రక్త దానం చేసిన భానుచందర్ ని శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రవి , బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, తెలంగాణ ప్రాణదాతల సమూహం - బాబుజన్, సామాజిక సేవకులు ఉదయ్ కుమార్, గోవర్ధన్ , ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆగ సురేష్ , కాంగ్రెస్ పార్టీ మెట్పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాం ప్రసాద్ గారు, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబద్దీన్ , ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ - సుర్గి శ్రీనివాస్ , జనహితం స్వచ్ఛంద సంస్థ - జెడి సుమన్ , అఖిల్ , కుర్మా తిరుపతి ఫౌండేషన్ - తిరుపతి, రంజిత్, మహేష్ తదితరులు అభినందించారు.

# రామడుగు లో బాపు, జై భీమ్, జై సంవిధాన్" సమావేశం

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 29: చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రామడుగు మండలం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ (మాజీ ఎంపీపీ)ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణకై నిర్వహించే "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" యాత్ర మండల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా సహా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై నిరసనగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతీ గడపగడపకి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి దేశాన్ని ముక్కలు చేయాలన్న బిజెపి నాయకుల ఆలోచన విధానాన్ని, వారు దేశ భద్రతపై చేస్తున్న అంతర్గత దాడిని వివరించాలన్నారు. మండల కాంగ్రెస్ నేతలు,ప్రజాప్రతినిధులు పాదయాత్రలో పాల్గొని రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారుఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బీసీ సెల్అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్ జిల్లా మహిళా



అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి మాజీ సర్పంచ్ కోల రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పర్శంగౌడ్ శ్యామ్ సుందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు తోట రవి కర్ణ శీను లచ్చయ్య కనకయ్య స్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వేములవాడలో దారుణం వృద్ధురాలని రోడ్డుపై వదిలేసిన కుటుంబ సభ్యులు...

వేములవాడ,మార్చి,29, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో 80 సంవత్సరాల వృద్ధురాలని రోడ్డుపై వదిలేసిన కుటుంబ సభ్యులు. దిక్కులేని వారికి రాజన్నే దిక్కు అంటూ వృద్ధురాలికి భోజనం, స్నానం చేస్తున్న కాలనీవాసులు. అచేతనంగా పడి ఉన్న వృద్ధురాలుని కుటుంబ సభ్యులు తీసుకెళ్లాలని కోరుతున్న కాలనీ వాసులు.



# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

మెట్టుపల్లి., మార్చి , 29, ( తెలంగాణ పత్రిక )మెట్పల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీతో ప్రత్యేక సమావేశమైన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ ఈ సందర్భంగా అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి నూతన భవనం గురించి అసెంబ్లీలో చర్చించానని,త్వరగా పనులు పూర్తీ చేసి మా మెట్ పల్లి ప్రాంత ప్రజలకు అందుబాటులో తేవాలని కోరడంజరిగిందన్నారు.ఆస్పత్రిలో మందుల కొరత ఉండటంతో వెంటనే టి ఎస్ ఎం ఐ డి సి అధికారులతో మాట్లాడి వెంటనే మందుల కొరత లేకుండ చూడాలని కోరారు అలాగే ఆస్పత్రిలో నార్మల్ డెలివరీల సంఖ్య పెరిగేలా, గర్భిణులకు తగిన సూచనలు ఇచ్చి నార్మల్ డెలివరీల సంఖ్య పెరిగేలా చూడాలని డి ఎం హెచ్ ఓ ని కోరారుజిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపెర్డెంట్ తో మాట్లాడి మెట్పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి మరింత మంది వైద్యులని కేటాయించాలని అన్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో అసెంబ్లీలో మరియు ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసి ఆస్పత్రి నిర్మాణం పూర్తీ చేయాలనీ కోరారని. నూతన ఆస్పత్రి పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభం అయితుందని ఆశాభావం వ్యక్తం చేసారు..పేద ప్రజలందరూ ఆస్పత్రిని సద్వినియోగం





చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, మొరపు తేజ, ఆకుల ప్రవీణ్, ఓజ్జెల శ్రీనివాస్, కిషోర్, శ్రీనివాస్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గ్రీన్ వుడ్ హైస్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలు





రాయికల్ మార్చి 29(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తుగా ఉగాది సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు .క్లాసులన్నీ నిత్య నూతనాలతో మామిడాకులతో అలంకరించుకుని వివిధ రకాల పుష్పాలతో పాఠశాల ముందు ముగ్గులు వేసుకున్నారు. ఉగాది పచ్చడి చేసుకొని ఆత్మీయతను పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహేష్ రెడ్డి ఉగాది ప్రాముఖ్యతను గురించి పిల్లలకు, ఉపాధ్యాయులకు తెలియజేశారు.ఉగస్య ఆది అనేదే ఉగాది. "ఉగ" అనగా నక్షత్ర గమనం - జన్మ - ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయనదే సంవత్సరాది. ఉగాది - వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయం కాలాది త్రికాలములకు ఉషాదేవతయే మాతృస్వరూపం. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణైతికంగా చెప్పబడింది. ఆరు రుచులతో కలయికతో ఏర్పడిన పచ్చడి ప్రాముఖ్యతను కూడా వివరించారు. అనంతరం ఉగాది పచ్చడి మరియు ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కాకరా శ్రీనివాసరెడ్డి, యజ్ఞశ్రీ, అనిత, ప్రధానోపాధ్యాయులు రాజేష్,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు పిల్లలు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి ఆలయానికి వాటర్ ప్యూరిఫైడ్ వితరణ

రాయికల్ మార్చి 29(తెలంగాణ ప్రతిక): రాయికల్ పట్టణంలోని నాగారం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మంచినీటి వాటర్ ప్యూరిఫైడ్ ను దాత మాచర్ల హరిదాస్, కుమారుడు రాజశేఖర్ భక్తుల కోసం అందించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఈవో విక్రమ్ కుమార్ గౌడ్ ,హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్ ధర్మకర్తలు రాయిల్ల ప్రభాకర్ ,సందెల గణేష్, ఓజ్జెల రాజరెడ్డి, కల్లెడ రాజు, సిర్పా మణిదీప్ ,నోముల జ్యోతి రాజేందర్ ,ఆలయ అర్చకులు భరత్ శర్మ, ఆలయ సిబ్బంది హేమాద్రి మరియు భక్తులు పాల్గొన్నారు.



# 'వాగ్దేవి' లో ముందస్తు విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు



చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక,మార్చి 29: చందుర్తి మండల కేంద్రం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు విశ్వావసు నామ సంవత్సర ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల యాజమాన్యం ఉగాది అంటే అందరికీ గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ తెలుగు సంవత్సరం ఈరోజు నుంచి ప్రారంభమవుతుంది కాబట్టి ఇది తెలుగువారి పండుగగా గుర్తింపు తెచ్చుకుంది చైత్ర శుద్ధ భాగ్యమినాడు వచ్చే ఈ పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది అని పిల్లలకి వివరించారు. అలాగే ఉగాది రోజు ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి షడ్రుచుల సమ్మేళనం గా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి అనుభవానికి ప్రతీక. బెల్లం తీపి ఆనందానికి ప్రతీక, ఉప్పు జీవితంలో ఉత్సాహం రుచికి సంకేతం, వేప పువ్వు చేదు బాధ కలిగించే అనుభవాలు, చింతపండు పులుపు నేర్పుగా



వివహరించాల్సిన పరిస్థితులు, పచ్చి మామిడి ముక్కలు వగరు కొత్త సవాళ్లు, కారం సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు అని పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పారు. అదేవిధంగా షడ్రుచులతో పచ్చడిని తయారు చేసి పిల్లలందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పిల్లలతో అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు. కరస్పాండెంట్ సద్గుణ చారి మాట్లాడుతూ... విశ్వావసు నామ సంవత్సరం పిల్లల అందరికీ ఆయురారోగ్యాలు, విద్య అభివృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒవైసీసహా ఎవరు అడ్డుపడ్డా...

- వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు
- అతి త్వరలోనే పార్లమెంట్ ఆమోదించడం తథ్యం
- మజ్లిస్ దేశద్రోహ పార్టీ
- మతం కోణంలో అడ్డుకుంటే ప్రజలే తిరగబడతారు
- దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోం
- దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది
- కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....
- కరీంనగర్ లో బండి సంజయ్ ను సన్మానించిన న్యాయవాదులు

న్యాయవాదుల కాన్ఫరెన్స్ హాలు కోసం రూ.50 లక్షలిస్తానని హామీ



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 29:భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. ఒవైసీసహా కుహనా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్ లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు. నివారం కరీంనగర్ లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు తదితరులు హాజరై ప్రసంగించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి కేసులు ఎదుర్కొన్న. 109 కేసులు నాపై ఉన్నాయి. పలుమార్లు జైలుకు పోయిన. ప్రతిసారి నన్ను కాపాడుతోంది న్యాయవాదులే. వారి సంక్షేమం కోసం అన్ని విధాలా సహకరిస్తా. న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో రూ.50 లక్షల సాయం చేసేందుకు నావంతు క్రుషి చేస్తా..వక్ఫ్ బోర్డు బిల్లు పై మజ్లిస్ నేత ఒవైసీ అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. దేశమంతా వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు పలుకుతున్నరు. ఒవైసీలాంటి ఎంత మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు. పార్లమెంట్ లో ఆమోదించి తీరుతాం. ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. దేశమంతా తిరిగి అభిప్రాయాలను సేకరించాం. పార్లమెంట్ సంఘం సమావేశమై నివేదిక కూడా సమర్పించింది. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యం. మతం కోణంలో ఆలోచించి దీనిని అడ్డుకోవడం సరికాదు. అలాంటి వారిపై ప్రజలు తిరగబడే ప్రమాదం ఉంది. వక్ఫ్ బోర్డు పేరు తీరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసు. ఈ కరీంనగర్ లోనే ఓ పేద వ్యక్తి తరతరాల నుండి ఇంటిని నిర్మించుకున్నరు. వాళ్ల తాత, ముత్తాతలు ఆ ఇంట్లోనే ఉంటున్నారు. కానీ వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అనుమతులన్నీ రద్దు చేసి ఇబ్బంది పాల్జేశారు. ఇలాంటివి దేశవ్యాప్తంగా ఉన్నాయి. అందుకే దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సవరణ బిల్లు రూపొందించాం. దీనిని మతం కోణంలో చూపి రెచ్చగొట్టాలని కుహనా లౌకిక వాదులు చూస్తున్నారని అన్నారు.

## సిసాస ఆధ్వర్యంలో విశ్వావసు ఉగాది కవి సమ్మేళనం



సిరిసిల్ల టౌన్ మార్చి 29(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి అధ్యక్షులు డాక్టర్ జనపాల శంకరయ్య అధ్యక్షతన సిరిసిల్ల గాంధీ నగర్ హనుమాన్ మందిర్ లో ఉగాది విశ్వావసు కవి సమ్మేళనం శనివారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శంకరయ్య మాట్లాడుతూ సనాతన సంప్రదాయంలో సైన్స్ ఉందని ఉగాది పర్వదినాన్ని సంప్రదాయ బద్ధంగా ముంగిళ్లలో మురిపించే ముగ్గులతో అలరింపజేయాలని నేటి తరానికి పిలుపు ఇచ్చారు. పరాయి సంస్కృతిని నెత్తిన పెట్టుకుంటూ మన సంస్కృతిని కాలగర్భంలో కలపరాదని పేర్కొన్నారు. గౌరవాధ్యక్షులు పోరండ్ల మురళీధర్ మాట్లాడుతూ వైద్యం ఆరోగ్యం పుస్తక ముద్రణకు చింతోజు సోదరులు డా. శంకర్, డా. రాజారాం సహాయపడ్డారని వెల్లడిస్తూ ఆ పుస్తకాన్ని ఆవిష్కరించారన్నారు. మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చింతోజు భాస్కర్ మాట్లాడుతూ పండుగ ప్రాశస్త్యాన్ని , సిసాస వైభవాన్ని కొనియాడారు. ముఖ్య సలహాదారులు కరుణాల భద్రాచలం మాట్లాడుతూ జిల్లా సాహితీ సమితి చేస్తున్న కార్యక్రమాలు, సమాజ హితం కోసం పడుతున్న తపన కనిపిస్తుందన్నారు. సహాధ్యక్షులు కోడం నారాయణ, నేరోజు రమేష్ సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య లు మాట్లాడారు. ఇందులో సీనియర్ సిటిజన్లకు సేవలు అందిస్తున్న శ్రీ గాద మైసయ్య, దొంత దేవదాసు, ఆంకారపు జ్ఞానోబా, ఆధ్యాత్మిక సేవలందిస్తున్న మోతిలాల్ నాయక్, వేముల బక్కయ్య,అంకారపు కృష్ణహరి, పోశెట్టి లను సన్మానించారు. కవులు గూడూరి బాలరాజు, సింగిరెడ్డి రాజిరెడ్డి, గోశికొండ మురారి పంతులు, గోష్కొండ దామోదరం పంతులు, గడ్డం పరశు రామశాస్త్రి, జల్ల శ్రీనివాస్ పంతులు, బూర దేవానందం, మాదిరెడ్డి అంజనాదేవి, గడ్డం కౌసల్య కనపర్తి హనుమాన్లు, ముదారి సాయి మహేష్, గుండెల్లి వంశీకృష్ణ, గజ్జెల్లి కుమారస్వామి, వడ్డేపల్లి రామస్వామి, సంగీతం సత్యనారాయణ తమ కవితలను వినిపించారు

## ఇంటింటికి కాషాయ ధ్వజం పంపిణీ...



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 29కరీంనగర్ పట్టణం 31 డివిజన్ పరిధిలోని లక్మినగర్ నివాసి దేవసాని సరస్వతిసత్యనారాయణ ఆధ్వర్యంలో స్వస్తిశ్రీ విశ్వవసు తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా ప్రతి ఇంటికి కాషాయ ధ్వజం పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో కరుణాకర్, రాజేష్, శకర్,రామారావు,పాపన్న, పవన్ ,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్, ఓబీసీ రాష్ట కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు,ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్, సెంట్రల్ జోన్ కన్వీనర్ తణుకు సాయికృష్ణ, మాసం గణేష్, పసుపులేటి శివానందం, గర్దాస్ సతీష్, వంగ సంపత్ పటేల్, వంశీ. శశికాంత్ రాకేష్ సంతోష్ తిరుపతి, తదితరులుపాల్గొన్నారు.

## షడ్రుచుల సమ్మేళనం ఉగాది పర్వదినం



సిరిసిల్ల టౌన్ మార్చి 29(తెలంగాణ పత్రిక)ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు మన జీవితంలోని కష్ట నష్టాలు, సుఖశాంతులను, అన్ని రకాల భావోద్వేగాలను తెలియచెప్పుతుందని పెద్దూరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చక్రవర్తుల రమాదేవి అన్నారు. ఎంపీహెచ్ఎస్ పెద్దూరు పాఠశాల ఆవరణలో శనివారం విశ్వా వసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకన్నారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పంచుకున్నారు. నూతన తెలుగువత్సరం ఉగాదితోనే ప్రారంభం అవుతుందన్నారు వసంత ఋతువు లాగా విద్యార్థులందరి జీవితాలు చిగురించాలని ఆకాంక్షించారు. హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి, లకావత్ ఉమా, బైరి వాణిశ్రీ, కడార్ల కల్పన, నాగుల వీణ, నందాల శంకర్, రాజమల్లు, రవికుమార్ లు విద్యార్థినీ విద్యార్థులను ఆశీర్వదించారు.

## సిరిసిల్ల వాసవి నగర్‌లో ఉగాది వేడుకలు



సిరిసిల్ల టౌన్ మార్చి 29 (తెలంగాణ పత్రిక)సిరిసిల్ల వాసవి నగర్ లోని భారతి విద్యా నిలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో త్రెడ్స్ ఆఫ్ ట్రెడిషన్ ఫెస్టివల్ ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వెలుముల రాజిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ బద్ది కృష్ణారెడ్డి, ఈ బాలకృష్ణ లు విద్యార్థిని విద్యార్థులకు ఉగాది శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో అలరించారు

## ఉగాది కవి సమ్మేళనం...



కోరుట్ల తెలంగాణ పత్రిక మార్చి 29. స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనము సి. ప్రభాకర్ స్మారక గ్రంథాలయం కోరుట్ల ఆవరణంలో 28.03.2025 శుక్రవారం రోజున సాయంత్రం 6 గంటలకు కవి సమ్మేళన ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు రాస భూమయ్య, ప్రధాన కార్యదర్శి రుద్ర నాగరాజు, విశ్వనాథ%శీ%, కటకం కవిత, వోటరి కారి చిన్న రాజన్న, వోటరికారి శ్రీనివాస్, రాచకొండ పెద్ద దేవయ్య, పాలెపు రాజేశ్వర శర్మ, రాస బత్తుల రాజశేఖర్, రాస గౌతమ్, కే మనోహర చారి, రావి కంటి పవన్ కుమార్,నేరెళ్ల రామకృష్ణ శాస్త్రి, ఆర్మూరు శ్యాంసుందర్, గోలి దిలీప్,పులి గోవర్ధన్, బాసెట్టి నరేందర్, విద్యాసాగర్, కళ్యాణ చారి పరమేశ్వర్, దువ్వా చంద్రశేఖర్, పెండం శివానందం, పేట భాస్కర్, చిలుక రాజలింగం,నూనె లింబాద్రి,చాద శంకరయ్య, మరియు కవులు కళాకారులు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు



రాయికల్ మార్చి 29(తెలంగాణ ప్రతిక ):రాయికల్ పట్టణం లోని స్థానిక విశ్వశాంతి పాఠశాల లో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల యాజమాన్యం వారు ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థినీ విద్యార్థులందరికీ అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ పచ్చడిలో ఉన్న ఆరు రుచులు మనిషిలోని ఆరు అనుభూతులను తెలియజేస్తుందిఉగాదిలో 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయంబీ లేదా 'జంట' అని అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది.చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్మకం. అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్ ,రంజిత్ ,షారు, రజిత సంజన , ఇందూజ, శృతి, శ్రీజ మనీషా, మమత, అపర్ణ, స్రవంతి, ప్రత్యూష, రాజ్యలక్ష్మి, మమత, సహస్ర తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మాన మహోత్సవం..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 29.కరీంనగర్ పట్టణంలో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం పదవి విరమణ సన్మాన సభలో, పాల్గొన్న పదవ తరగతి కరా□న గడ్డ1993-1994 బ్యాచ్ తరపున హార్థిక శుభాకాంక్షలు.అదేవిధంగా విద్యా శాఖలో 33 సంవత్సరాలు బాధ్యతగా నిర్వహించి ఎంతోమంది విద్యార్థులను భావిత భారత పౌరులుగా,తీర్చిదిద్దిన జ్యోతిలక్ష్మి మేడం కు అభినందనలతో పూర్వ విద్యార్థులు పాల్గొని ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా, ఆనంద్ రాజ్ ,సతీష్, రాజకుమార్, నాగరాజు,నదీముద్దీన్, నవీన్ రాజ్, శంకర్, సురేష్, రమేష్, మాధవి ,సరిత, సునీత, శ్రీ చరణ, స్నేహాలత, ఉదయచంద్రిక ,తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు ప్రారంభోత్సవం



బోయినపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 29) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం బీజేపీ నాయకులు ప్రారంభించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్, సహాయంతో ఎం జి ఎన్ అర్ ఈ జి ఎస్ నిధుల కింద రూ. 5 లక్షలు మంజూరు చేయగా సీసీ రోడ్డు పనులు చేస్తున్నట్టు తెలిపారు. గ్రామానికి నిధులు కేటాయించడం పట్ల బీజేపీ నాయకులకు , గ్రామస్థులు కేంద్రమంత్రికి, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణరెడ్డి,కి ధన్యవాదాలు తెలిపారు.

## రికార్డ్ స్థాయిలో బొగ్గు రవాణా...



### - జీడికె -1 సి.యస్.పి ఉద్యోగులను అభినందించిన ఆర్జీ. 1 జిఎం. డి. లలిత్ కుమార్.



గోదావరిఖని:మార్చి 29( తెలంగాణ పత్రిక ప్రతినిధి) లక్ష్య సాధనలో కార్మికులకు జీఎం. లలిత్ కుమార్ ఎప్పటికప్పుడు బొగ్గు ఉత్పత్తి లో వెన్నంటే ఉండి ప్రేరణ (మోటివేషన్)కల్పిస్తూ జీడికె -1 సి.యస్.పి నందు నిన్న 6 రేకులు బొగ్గు రవాణా చేసి సుమారు 24,068 టన్నుల బొగ్గు రవాణా చేయటం జరిగింది. మార్చి నెల రవాణా లక్ష్యం 4,74,300 టన్నులకు గాను తేది: 28.03.2025 నాటికి 4,81,850 టన్నుల రవాణా చేసినందుకు ఆర్జీ. 1 జిఎం.డి. లలిత్ కుమార్ అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు మరియు ఇతర కార్మికులకు అభినందనలు తెలియజేసినారు.ఇదే స్ఫూర్తితో మును ముందు కుడా సమిష్టి కృషితో అంకిత భావంతో కలిసి కట్టుగా పని చేసి జీడికె-1 సి.యస్.పి కి నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను సాదించాలని తెలిపారు.




## ముందస్తు ఉగాది, రంజాన్ సంబురాలు...



### - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో ఘనంగా ఏర్పాట్లు.

హుజురాబాద్ మార్చి 29 (తెలంగాణ పత్రిక)కుల, మతాలకు అతీతంగా మానవులందరు కలిసిమెలిసి సోదర భావంతో జీవించినప్పుడే శాంతియుత సమాజము రూపొందుతుందని ఈ లక్షణాలను విద్యార్థి దశ నుండే ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జెరినా అంజూమ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ సంవత్సరం ఉగాది, రంజాన్ కలిసి రావడం హిందూ ముస్లింల ఐక్యతకు సూచిక అని శ్రీ విశ్వావసు సం%శ్రీశ్రీ% ర, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపుతు ఉపాధ్యాయులు సందేశమిచ్చినారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలను, మామిడి తోరణాలతో అలంకరించగా ఉపాధ్యాయులు పిండివంటలైన బక్ష్యాలు, ఉగాది పచ్చడి,సేమియాలు తయారు చేశారు. ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి, ఇది తీపి, పులుపు, కారం, ఉప్పు, చేదు, వగరు అనే ఆరు రకాల రుచులతో తయారు చేస్తారని. షడ్రుచుల సమ్మేళనమే జీవితమని,బెల్లం- తీపి- ఆనందానికి ప్రతీకని, ఉప్పు- జీవితంలో ఉత్సాహాన్ని నింపుతుందని, అది రుచికి సంకేతమని.వేప పువ్వు- చేదు- బాధకలిగించే అనుభవాలని,చింతపండు- పులుపు- నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులని,పచ్చి మామిడి ముక్కలు- వగరు - కొత్త సవాళ్లని,కారం- సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులని తెలుగు ఉపాధ్యాయులు శ్రీ మర్రి అవినాష్ వివరించగ రంజాన్ ప్రత్యేకతను రమేష్ వివరించారు. ఈ కార్యాక్రమములో ఉపాధ్యాయులు రాజేందర్, ఐలయ్య,స్వామి, సంతోష్, స్రవంతి,రేణుక, మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.నమూనా పంచాంగ శ్రవణాన్ని విని విద్యార్థునీ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## వానరులకు ఆహారం తాగునీరు అందజేసిన వన సంరక్షణ సమితి మాజీ అధ్యక్షులు కొలముల బాల్ రెడ్డి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 29 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పెద్దమ్మ అడవి ప్రాంతంలో వానరులకు ఆహారం మంచినీరును గోరంటాల గ్రామానికి చెందిన వన సంరక్షణ సమితి మాజీ అధ్యక్షులు కోలముల బాల్ రెడ్డి శనివారం రోజున అందించారు మండే ఎండలో చుక్క నీరు ఆహారం దొరకక వానరులను చూసి చలించిన బాల్ రెడ్డి వాటి సేద తీర్చడానికి బాల్ రెడ్డి ముందుకొచ్చి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు అతని యొక్క సేవ దృక్పథాన్ని చూసి గ్రామస్తులతో పాటు మండలవాసులు అతనిని అభినందిస్తున్నారు

## తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన శుభాకాంక్షలు..



### - పోతిరెడ్డిపల్లి సీనియర్ బిజెపి నాయకులు ఉడుత కుమార్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 29.వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు, మండల ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, ఉద్యోగులకు, కార్మికులకు,కర్షకులకు, వ్యవసాయదారులకు, వ్యాపారస్తులకు ,శ్రేయోభిలాషులకు తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలుపుతూ.. బిజెపి సీనియర్ నాయకులు ఉడుత కుమార్ మాట్లాడుతూ.. కొత్త సంవత్సరం పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు ఆయురోగ్యాలతో, అష్ట ఐశ్వర్యలతో ఉండాలని ఆ భగవంతున్ని దీవెనలు ప్రజలపై చూపాలన్నారు.

# రాజ్యాంగాన్ని గౌరవించని వారికి దేశాన్ని పాలించే అర్హత లేదు..

### - మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 29:మహనీయులను, రాజ్యాంగాన్ని గౌరవించని పార్టీలకు దేశాన్ని పాలించే అర్హత లేదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మహనీయులను అవమానపర్చేలా వ్యాఖ్యలు చేస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట చేపట్టిన దేశవ్యాప్త ప్రచారోద్యమంలో భాగంగా శనివారం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన నియోజవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలు క్షమించరన్నారు. మహనీయుల చరిత్రను మరుగునపర్చాలనే కుట్రలో భాగంగానే వారిపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. పార్లమెంట్ వేదికగా అమిత్ షా మహాత్మాగాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలు దేనికి సూచిక అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అమిత్ షా వ్యాఖ్యలను తప్పుపట్టకుండా ప్రధాని నరేంద్ర మోడీ సహా ఆ పార్టీ ఎంపీలంతా మౌనం దాల్చడంతో షా వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ సమర్థించినట్టుగా తేటతెల్లమైందని ఆయన పేర్కొన్నారు.



మహనీయులను అవమానించే వారికి, రాజ్యాంగాన్ని కించపర్చే వారికి దేశాన్ని పాల్పించే అర్హత లేదన్నారు. మహనీయులపై సాగిస్తున్న కుట్రపూరిత వైఖరిని ప్రజల్లో ఎండగట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని,పార్టీశ్రేణులంతా భాగస్వాములైన బీజేపీ తీరును గండగడుతూ ప్రజలను జాగృతపర్చాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. అదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. పథకాల అమలు విషయంలో ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, ఈ నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలను వివరిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ప్రజలకు అందుబాటు వారి సమస్య



పరిష్కారానికి పాటుపడినప్పుడు వారి మన్ననలు పొందగలుగుతామని, మనం అందుబాటు లేకుంటే ప్రజలను మనల్ని మర్చిపోతారన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూనే పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి, గోపగోని బసవయ్య గౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, సిరాజ్ హుస్సేన్, మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్యలో ముందస్తు ఉగాది సంబరాలు

### - షడ్రుచులు ఉగాది పచ్చడిలో అంతరార్థం కరస్పాండెంట్ బిడారి సతీష్

వెల్గటూర్ మార్చి 29(తెలంగాణ పత్రిక ) వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో ముందస్తుగా ఉగాది పచ్చడి విద్యార్థులకు అందించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఉగాది చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మదేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు, అంటే కాలగణాన్ని గ్రహ ,నక్షత్ర, రుతు, మాస వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆరోజు వర్తింప చేస్తాడని నమ్మకం, అంతేకాకుండా వసంత రుతువు కూడా ఉగాది రోజు నుంచి ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారని తెలిపారు. షడ్రుచులు ఉగాది పచ్చడి లో భాగంగా తీపి కారం చేదు పులుపు వగరు ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనమే ఈ ఉగాది పచ్చడి అని తెలిపారు. ఇందులో తీపి కోసం బెల్లం, వగరు కోసం అప్పుడే వస్తున్న లేత మామిడి పిందెలు, పులుపు కోసం చింతపండు, రుచి కోసం ఉప్పు, చేదు కోసం లేత వేప పువ్వులు,



కారం కోసం కారంపొడి వేసి ఈ ఉగాది పచ్చడి తయారు చేస్తారు. ఇలా పచ్చడి చేసుకోవడం వెనకాల గల అంతరార్థం ఏమిటంటే ఈ సంవత్సరం అంతా మన జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరించగల స్థితప్రజ్ఞతను సాధించడమే అని తర్వాత ఉపాధ్యాయులు ఈ ఉగాది పచ్చడి దేవుని వద్ద పూజ చేసి నైవేద్యం సమర్పించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ,తల్లిదండ్రులకు



అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి శహిదొద్దిన్, వైస్ ప్రిన్సిపల్ ఏ జ్యోతి, రాజేష్ శ్రావణి, సమత, మమత,శిరీష, సువర్ణ, కార్తిక, శిరీష, సాహితి, నవ్య, అంజలి, అనూష, అండాలు, మంజు భార్గవి, మల్లీశ్వరి, శ్రీలేఖ, వనజ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

గొల్లపల్లి మార్చి 29(తెలంగాణ పత్రిక) తెలుగుదేశం పార్టీ పుట్టి 43 సంవత్సరాలు అవుతున్న సందర్భంగాఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రతెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఓరగంటి భార్గవ్ రామ్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నడిబొడ్డున తాకట్టు పెట్టిన ఆనాటి పాలకుల వైఖరిని చూడలేక అన్న ఎన్టీఆర్ తెలుగువారి కోసం ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలను రాజకీయంగా ఎదిగనీయకుండా అభివృద్ధి పదములోకి తీసుకురాకుండా బానిసలుగా చూస్తున్నా అప్పటి ప్రభుత్వాల న్యూ తెలుగు నేల నుండి తరిమికొట్టాలని ఒక పవిత్రమైన ఆశయంతో తెలుగుదేశం పార్టీని స్థాపించినారు ఆనాటి పరిస్థితులలో ఎన్టీఆర్ చిత్ర పరిశ్రమలో రారాజుగా వెలుగొందుతున్న సమయంలో బడుగు బలహీన దళిత వెనుకబడిన వర్గాలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఒక దృఢమైన సంకల్పంతో రాజకీయంగా అణచివేతలకు గురి అవుతున్న ప్రజలకు ఒక ఒక మంచి మార్గాన్ని చూపించాలనే ఉద్దేశంతో పేద ప్రజలకు కూడు గూడు నీడ కల్పించాలని ఆలోచనతో పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే అత్యధిక మెజార్టీతో తెలుగు నేలపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహా వ్యక్తి పేదల పాలిట పెన్నిధి పేదల దైవం అన్న ఎన్టీఆర్ గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి పేదవారికి కల్పించవలసిన వసతులను కల్పించి వారి హృదయాలలో నేటికీ సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏకైక నాయకుడు అన్న ఎన్టీఆర్ రాజకీయంగా బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు మహిళలకు రిజర్వేషన్లు కల్పించి లక్షలాదిమంది లో రాజకీయ చైతన్యము కల్పించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపించిన దైవ సమానుడు అన్న ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రతి గ్రామంలో ఎస్సీ కాలనీలు ఏర్పాటు చేయడం బీసీ కాలనీలు ఏర్పాటు చేసిన ఎన్టీరామారావు కృషి చేసినారు గ్రామీణ ప్రాంతాలలో తారు రోడ్లు వేయించడం పంటలకు సరియైన సమయంలో విద్యుత్తు ఇవ్వడం కాలువ ద్వారా నీళ్లు ఇవ్వడం పంటలకు సరియైన రేటు కల్పించడం పేదవాడికి జనతా వస్త్రాలు సగం ధరకే ఇవ్వడం తెలుగు నెలలు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి రెండు రూపాయల కిలో బియ్యం అనే అద్భుతమైన పథకాన్ని పెట్టి పేద ప్రజలు అన్నం తినే పరిస్థితులను కల్పించిన మహానుభావుడు ఎన్టీ రామారావు ఈనాడు తెలుగువారు రాజకీయాలలో సేక్రం తిప్పే పరిస్థితిలో ఉన్నారంటే అది అన్నగారి ఆశీర్వాదమే ఈనాడు తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీ అంటేనే అది బీసీల పార్టీ అనే ముద్ర నేటికీ కనిపిస్తుంది బీసీలను రాజకీయంగా బలమైన పార్టీ టిడిపి అని చెప్పక తప్పదు 2028 సంవత్సరంలో తెలంగాణలో శ్రీ నారా చంద్రబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతోంది తెలుగుదేశం తోనే అభివృద్ధి సాధ్యం అనేది ఈ 11 సంవత్సరాల లో తెలంగాణ ప్రజలకు అర్థమయి ఉంటుంది తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత ఏర్పడిన ప్రభుత్వాలు కుంభకోణాలకు పాల్పడడం అవినీతికి పాల్పడడం ప్రజలను పట్టించుకోకుండా నాయకులు వారి ఆస్తిపాస్తులు పెంచుకోవడం పేదవారి భూములను లాక్కోవడం తెలంగాణ ప్రజలను చాలా ఇబ్బందులు గురి చేసిన సందర్భాలలో ప్రజలు మళ్లీ తెలుగుదేశం పార్టీ తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఒక ఆలోచనలో ఉన్నారు . ఈనాడు తెలంగాణలో ఉన్న మహిళలు బీసీలు , ఎస్సీలు ఎస్టీలు మైనారిటీలు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారు ముఖ్యంగా యువతి యువకులు తెలుగుదేశం పార్టీ తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ఉద్యోగాలు వస్తాయని ఉద్దేశంతో అన్ని వర్గాల ప్రజలు 2028



సంవత్సరానికి వేచి చూస్తున్నారు తెలుగుదేశం రావాలి మా బ్రతుకులు బాగుపడాలని తెలంగాణ ప్రజలు నిరీక్షిస్తున్నారు వారి నిరీక్షణ తెలుగుదేశం పార్టీకి శ్రీరామ రక్షగా మేము భావిస్తున్నాం ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఇబ్బందులు ఎదురైనా సిద్ధాంతపరమైన ఆశయంతో తెలుగుదేశం పార్టీని ప్రజల వద్దకు తీసుకపోయి తెలుగుదేశం విజయం సాధించే వరకు గ్రామాలలో ఉన్న ప్రతి కార్యకర్త ప్రతి సానుభూతిపరుడు ప్రతి మహిళ అన్నగారి ఆశయ సాధనలో నిమగ్నమై పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని చేస్తామని పవిత్రమైన ఆశయంతో ప్రతి కార్యకర్త రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో మన పార్టీని గెలిపించుకోవడానికి సర్వదా సకల సిద్ధంగా ఉండాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో ఓరగంటి భార్గవ రామ్ ,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కందుకూరు తిరుపతి ,సాన స్వామి, ముదాము లక్ష్మీరాజ్యం, కొప్పుల స్వామి, సాంబారీ సంతోష్, గర్వందుల రవిగౌడ్ ,సందేవెని చిన్న రాజయ్య,కొప్పుల స్వామి,నల్ల మాణిక్యం టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# పిఎన్ఆర్ గార్డెన్ మేడిపల్లలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమం

భీమారం తెలంగాణ పత్రిక మార్చి 29.మేడిపల్లి మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్ లో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ శిక్షణ కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో అంబెద్కర్ రాసిన రాజ్యాగం అవమానపరుస్తున్న బిజెపి అవలంబిస్తున్న వైఖరిని గ్రామగ్రామాన పాదయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకరవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకి తెలియజెప్పాలని, రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక కార్పొరేషన్ చైర్మన్ డా.వెన్నెల,



సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఎండి ఆవేజ్, ఉమ్మడి మండలాల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు



రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ శాఖల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ లను అవమానపరిచి మాట్లాడిన బిఆర్ఎస్ నాయకులు క్షమాపణ చెప్పాలి



**- సీఎం మంత్రి ఎమ్మెల్యే ఫోటోలకు పాలాభిషేకం**

**- ఇకనైనా తప్పుడు మాటలు మానుకోవాలి లేదంటే బిఆర్ఎస్ నాయకుల ఇండ్లను ముట్టడిస్తాం.**

గోదావరిఖని:మార్చి 29( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ట్రాన్స్ జెండర్లను అసెంబ్లీలో బిఆర్ఎస్ నాయకులు కించపరిచారని వారు వెంటనే క్షమాపణ చెప్పాలని ట్రాన్స్ జెండర్లు డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఫోటోలకు ట్రాన్స్ జెండర్లు పాలాభిషేకం చేసి మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు ట్రాన్స్ జెండర్ ల సంక్షేమం కోసం మాట్లాడుతుండగా మాజీ మంత్రి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి ట్రాన్స్ జెండర్ లను అవమానించారని వారు ఆరోపించారు. ఇకపై ఎవరైనా ట్రాన్స్ జెండర్ లను అవమానిస్తే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. బిఆర్ఎస్ నేతల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కవితమ్మ ,అధ్యక్షులు ఇజ్గిరి కామేశ్వరి, నిషా, పింకీ ,రజిని ,నర్సమ్మ ,వెన్నెల తదితరులున్నారు.

## మహిళా ఎక్జిక్యూటివ్ మెంబర్ గా విజయం సాదించిన ఎన్ టి.లావణ్య



నిర్మల్ జిల్లా ( ఆర్సి ) తెలంగాణ పత్రిక – మార్చి 29తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికలలో పోటి చేసి మహిళా ఎక్జిక్యూటివ్ మెంబర్ గా విజయం సాదించిన మండలంలోని చామన్ పెల్లి గ్రామానికి చెందిన కూమారిహావిన్. టి.లావణ్య కు మండల ప్రజలు అందరు తరపున తాజా మాజి జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ అభినందనలు తెలిపారు. మండలం నుండి ఇంతటి ఘన విజయం సాధించడం మొదటి సారి అని,భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి మండలనికి మరింత వన్నె తేవాలి అని ఆకాంక్షించారు.

## మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో



మందమర్రి టౌన్ మార్చి 29 (తెలంగాణ పత్రిక) మందమర్రి మున్సిపల్ ఎన్నికలను వెంటనే నిర్వహించలని. మందమర్రి పాత బస్టాండ్ ఏరియాలోని మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేయడం జరిగింది. అలాగే మందమర్రి లో పాలకవర్గం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, అలాగే పాలకవర్గం లేక ఇక్కడ అభివృద్ధి కుంటుపడుతుందని జేఏసీ నాయకులు తెలియ చేయడం జరిగింది, మున్సిపల్ ఎన్నికలు జరిగేంత వరకు దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో మందమర్రి మున్సిపల్ ఎన్నికలు సాధన కమిటీ సభ్యులు ఒక్క రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు

## సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఓలంపిక్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్:–29 నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ లో శనివారం జిల్లా నూతన పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్యను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఓలంపిక్ అసోసియేషన్ నిజామాబాదు జిల్లా మాజీ అధ్యక్షులు గడీల రాములు.

# టిడిపి జాతీయ భావాలు కలిగిన ప్రాంతీయ పార్టీ

**- ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డు ఇవ్వాలి.రైతు, ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**







తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక,మార్చి29.సినిమా రంగంపై తనదైన ముద్ర వేసి, క్షణం తీరికలేని పరిస్థితుల్లో ఉన్నప్పటికీ నాటి కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే లక్ష్యంతో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని రైతు ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. ఎన్టీఆర్ సినిమా రంగంలోనే కాకుండా రాజకీయాలలో కూడా ఎనలేని కీర్తి సాధించారని తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చెప్పి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకి దక్కిందని, ఇది దేశ రాజకీయ చరిత్రలోనే లిఖించదగిన పరిణామం అని రామారావు తెలిపారుతెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ బైపాస్ రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహానికి పోలాడి రామారావు నాయకుల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ అధినేతగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిధిగా నిలిచారని కొనియాడారు. మహిళలకు ఆస్తిలో వాటా, రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మండలాల ఏర్పాటు, ట్యాంకు బండ్‌పై విగ్రహాలు, హుస్సేన్‌సాగర్‌లో అతిపెద్ద బుద్ధ విగ్రహం ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు.తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు నేతృత్వంలో తెలుగు దేశం పార్టీ ఆవిర్భవించి 9 నెలల్లోనే అధికారం లోకి వచ్చి సమాజమే దేవాలయం అనే సిద్ధాంతంతో ప్రజలే దేవుళ్లుగా భావించి రైతుల,బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి,రాష్ట్రాభివృద్ధికి, ఎంతో కృషి చేశారన్నారు.బీసీలలో రాజకీయ చైతన్యం తెచ్చిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా తెలుగు దేశం స్థాయిలోప్రజలను ప్రభావితం చేయలేదని,జాతీయ భావాలు కలిగిన ప్రాంతీయ పార్టీ ఏదైనా ఉంటే అది తెలుగు దేశం పార్టీ మాత్రమేనని అన్నారు.భూస్వామ్య, బూర్జువా పెత్తందారి వ్యవస్థకు చరమ గీతం పాడే విధంగా పటేల్ పట్వారీ వ్యవస్థ రైతులకు భూశిస్తు రద్దు లాంటి సాహసోపేతమైన నిర్ణయాలెన్నో ఆయన తీసుకున్నారని రామారావు తెలిపారు.పంచాయతి సమితి వ్యవస్థలను రద్దు చేసి, ప్రజలకుపాలనఅందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో మాండలిక వ్యవస్థను ఏర్పాటు చేశారని రామారావు చెప్పారు.ఎన్టీఆర్ పరిపాలనను చూసి ఓర్వలేక ఆనాటి కేంద్ర ప్రభుత్వ పెద్దలు 1984 లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్నిఅప్రజాస్వామికంగా రద్దు చేయగా, ఉవ్వెత్తున ఎగిసిన ప్రజా పోరాటంతో నెల రోజులకే మళ్లీ ప్రభుత్వాన్ని పునరుద్ధరించిన విషయాన్ని గుర్తు చేశారు. 1984 లో అప్పటి ప్రధాని ఇందిరగాంధీ హత్య అనంతరం జరిగిన లోకసభ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ 30 లోక్ సభ సీట్లు సాధించి లోక్ సభ లో ప్రధాన ప్రతిపక్షంగా సమర్థవంతమైన పాత్రను పోషించిందని అన్నారు.ఆ తరువాత రాజకీయ పరిణామాల పార్టీ భవిష్యత్ కోసం నాయకులు, పార్టీ కార్యకర్తల ఆకాంక్ష మేరకు 1995 లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గా, తెలుగు దేశం పార్టీ అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో తెలుగు ప్రజల సర్వతోముఖాభివృద్ధికి జాతీయ భావాలతో విశేష కృషి చేశారని రామారావు కొనియాడారు.తెలుగు దేశం పార్టీ తరపున ఎం ఎల్ ఏ లు గా మొదటిసారి గెలిచిన కేసీఆర్ ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు సార్లు .ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తెలుగుదేశం పార్టీ తరపున మొదటిసారి ఎం ఎల్ ఏ గా గెలుపొందిన వారేనని రామారావు అన్నారు . ఒక రకంగానవతరం రాజకీయ నాయకులను తీర్చి దిద్దే ఫ్యాక్టరీ గా తెలుగు దేశం పార్టీ కి పేరుందని, ఎందరో బడుగు బలహీనవర్గాలకు చెందిన సామాన్య యువకులకు, గ్రాడ్యుయేట్లకు, అడ్వకేట్ అవకాశం కల్పించి ప్రజా ప్రతినిధులు గా తెలుగు దేశం పార్టీ గెలిపించిందన్నారు. కార్యకర్తల బలం తెలుగు దేశం పార్టీ కి పెట్టని కోట అని కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 5 లక్షల జీవిత భీమా కల్పించడం మంచి పరిణామమని కొనియాడారు.యావత్ తెలుగు ప్రజల అభ్యున్నతి, తెలుగు జాతి శ్రేయస్సే తెలుగు దేశం పార్టీ లక్ష్యంగా పనిచేస్తుండటం మమ్ములను ఎంతో ఆకర్షించిందని పోలాడి రామారావు ఆనందం వ్యక్తం చేశారు.బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ఇవ్వాలని పోలాడి రామారావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఉగాది పండుగ ప్రజలందరికీ సుఖసంతోషాలు పంచాలి..

**- అన్ని రంగాల్లో శుభం కలగాలి ..**

**- శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో తెలంగాణ మరింత గొప్పగా అభివృద్ధి చెందాలి..**

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**


**- ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు..**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 29:తెలుగు నూతన సంవత్సరం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ ప్రజలందరికీ సుఖ సంతోషాలు పంచాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆకాంక్షించారు. ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలందరికీ రాజేందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు.శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఉగాది ప్రజలంతా సంతోషంగా, ఆనందం గా జరుపుకునే పండుగని, కొత్త సంవత్సరం మన ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని పేర్కొన్నారు. శ్రీ విశ్వావసునామ సంవత్సరం ఉగాది పండుగ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల్లో శాంతి, శ్రేయస్సు, సామరస్యం, సంతోషాలను పంచుతుందని తెలిపారు. తెలుగు సంవత్సరం ప్రారంభమయ్యే ఈ ఉగాది మనందరికీ ఎంతో ప్రత్యేకమైనదని, ఈ వేడుకను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకో వాలని సూచించారు. కొత్త చిగురులు వేసే వసంత రుతువు మొదలయ్యేదీ ఈ పర్వదినం నుంచేనని తెలిపారు.వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది.. రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చనున్నదని రాజేందర్ రావు చెప్పారు. సాగునీరు, తాగునీరు, పచ్చని పంటలతో తెలంగాణ లో నిత్య వసంతం నెలకొన్న దని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా దాని అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచింద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రం మరింత గొప్పగా అభివృద్ధి సాధిస్తుందని రాజేందర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మరోసారి ప్రజలందరికీ రాజేందర్ రావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# పర్మిషన్లు లేని గ్రానైట్ త్రవ్వకాలను సీజ్ చెయ్యాలి..

**- గనులు మరియు భూగర్భ శాఖ అధికారి కిఫిర్యాదుచేసినసామాజిక కార్యకర్త గట్టు సాయిరాం**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 29:గ్రానైట్ తవ్వకాల కోసం అనుమతులు తీసుకున్న దానికంటే అనుమతి లేకుండా ఇనామ్ భూములు, అసైడ్ భూములు, లావని పట్ట, దేవాదాయ భూములని తేడ లేకుండా ఎక్కడిక్కడ యదేచ్చగా గ్రానైట్ కోసం తవ్వకాలు జరుపుతున్నారని ఈ విషయంలో తగిన విచారణ చేపట్టాలని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం శనివారం రోజున కరీంనగర్ మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లాలోని మానకొండూర్, చెంజర్ల,మొలంగూర్, కొతగట్టు, చింతలపల్లి, భేతిగల్, రంగాపూర్, లాంటి ప్రాంతాలలో అనేక ఎత్తైనకొండలలో కొంత వరకు పరిమిషన్ తీసుకోని ఇష్టం వచ్చినట్టు , యదేచ్చగా తవ్వకాలు జరిపి గ్రానైట్ ను ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ తవ్వకాల వల్ల అనేక వాన్య జీవులు తమ స్థావరాలను వదిలి గ్రామాలలోకి వచ్చి సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయన్నారు. . సహజ వనరులను ఇష్టం వచ్చినట్టు వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్న దానిపై సమగ్ర విచారణ చేపట్టి , 2018 సంవత్సరం నుండి 2025 వరకు ఎంత గ్రానైట్ ఎగుమతి చేసారో తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.. గ్రానైట్ కోసం కొండలను తవ్వడానికి గోరంత అనుమతులు తీసుకోని, ఆ కొండలే మొత్తం లేకుండా చేస్తున్నారని, అక్రమంగా తరలించే గ్రానైట్ కి ప్రభుత్వనికి ఎంత సినరేజ్ చెల్లిస్తున్నారో బహిరంగంగా రికార్డులతో చెప్పాలని, కొన్ని గ్రానైట్ క్వారీలు సినరెజ్ ఎగొట్టి ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని గండికొడుతున్నారని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. గ్రానైట్ క్వారిలపై విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించి పర్మిషన్లు ఎంత వరకు ఉన్నాయో అంత ఎరకే తవ్వకాలు జరిపారా అనే విషయంపై తగిన విచారణ జరపాలని, సినరేజి చెల్లించని క్వారీలను , దీనికి సహకరించిన గ్రామ స్థాయి అధికారుల నుండి రాష్ట్ర స్థాయి అధికారులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోనీ, క్వారిలను సీజ్ చేయాలనీ డిమాండ్ చేశారు. . లేని ఎడల ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# బత్తుల చంద్రం మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 29రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో దళితుడైన బత్తుల చంద్రం తన సొంత స్థలంలో 2016 సంవత్సరంలో హనుమాన్ గుడిని నిర్మించాడు గుడికి పూజారిని పెట్టి కూడా తానే ఆలయ నిర్మాణం చేసిండు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మెన్ గా కొనసాగుతున్నాడు నేటి వరకు వారోత్సవాలు బాగానే జరుగుతున్న క్రమంలో హౌసింగ్ బోర్డు కాలనీలో స్థిర నివాసమైన కొంతమంది రెడ్డి నాయకులు అగ్రకుల నాయకులు కుట్రపన్ని ఒక దళితుడు కట్టినటువంటి హనుమాన్ దేవాలయం లోనికి ఆయనను రాకుండా అడ్డుకొని దాడి చేయడం జరిగింది గుడి చైర్మన్ గా ఉన్నటువంటి బోర్డులు కూడా తొలగించి గుడిని వాళ్ళ అదినంలోనికి తీసుకోవడం జరిగింది గత నెల14 తారీకు నాడు హౌసింగ్ బోర్డ్ కాలనీలో బత్తుల చంద్రం పై దాడి చేయడం జరిగింది అదే రోజు తేదీ 14.2.2025. నాడు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిద్దిపేటలో ఫిర్యాదు చేయడం జరిగింది పోలీసులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు గా పట్టించుకోవడం లేదు ఇక్కడ అన్యాయం జరగక 28 .2 .2025 రాష్ట్ర ఎస్సీ కమిషన్ కు జాతీయ కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది అయినా కూడా న్యాయం జరగకపోవడంతో 21 3 2025 మళ్లీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఫిర్యాదు చేయడం జరిగింది 24 రోజులు కావస్తున్నా నేటి వరకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సొంత జిల్లా సిద్దిపేట జిల్లా కేంద్రంలో సంఘటన జరిగి 24 రోజులు సొంత జిల్లా వాసుడై ఉండి కూడా ఇంతవరకు న్యాయం చేయకపోవడం చాలా సిగ్గు చేటు వెంటనే బక్కి వెంకటయ్య స్పందించి బత్తుల చంద్రం మీద దాడి చేసిన దుండగులను గుర్తించి బేషరతుగా చంద్రం మీద దాడి చేసినటువంటి సంపత్ రెడ్డి తన అనుచర వర్గాన్ని మొత్తం అరెస్టు చేయాలని జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, అవగాహన తప్పనిసరి

### - సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి.

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి- మార్చి 29:- బోథ్, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. ఆధ్వర్యంలో వారం రోజుల వ్యవధిలో 15 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ. ఎక్కువగా జరుగుతున్న ఫేక్ స్టాక్ మార్కెటింగ్, ఫేక్ జాబ్ ఆఫర్స్ మోసాలు జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, డిజిటల్ ఆరెస్ట్, ఏపీకే ఫైల్స్, స్టాక్ మార్కెటింగ్ లలో సైబర్ క్రైమ్ఆధునిక సమాజంలో అమాయక ప్రజలను ఎలాగైనా మోసం చేసి డబ్బులు దోచేయాలని దురుద్దేశంతో వివిధ రకాలైన సైబర్ క్రైమ్ జరుగుతుందని దానిని అప్రమత్తత, అవగాహన ద్వారా అడ్డుకోవడం సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, లేదా (సైబరక్రైమ్ .గవర్నమెంట్ .ఇన్) అనే వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు. ఎలాంటి నష్టాన్ని అయినా సైబర్ క్రైమ్ నందు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందులో మొబైల్ హ్యాకింగ్, జాబ్ ఫ్రాడ్, స్టాక్ మార్కెటింగ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, కస్టమర్ కేర్ ఫ్లాగ్, క్రెడిట్ కార్డ్ డెబిట్ కార్డ్ లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ట్రాడ్, యూపీఐ ఫ్రాడ్, సోషల్ మీడియా అకౌంట్ హ్యాకింగ్ ఫ్రాడ్ లాంటివి ప్రస్తుత సమాజంలో నిర్వహించబడుతున్నదని వాటిని అప్రమత్తత తోటే నివారించవచ్చని తెలిపారు. సైబర్ జరిగిన వెంటనే మొదటి గంటలోపే (గోల్డెన్ హవర్) ఫిర్యాదు చేసిన ద్వారా స్కామర్ యొక్క అకౌంట్ ను ఫ్రీజ్ చేసి డబ్బును రికవరీ చేయడం సులభతరం అవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. పట్టణంలోని ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఏడు ఫిర్యాదులు రాగా, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో 1, రూరల్ లో రెండు, నేరడిగొండా, బేల, ఇంద్రవెల్లి, సిరికొండ, నార్నూర్, బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్లో ఒక్కొక్క ఫిర్యాదు వచ్చిందని తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ వారం లో జరిగిన కొన్ని సైబర్ నేరాల వివరాలు. 1) ఆదిలాబాద్ పట్టణంలో ఒక వ్యక్తి టెలిగ్రామ్ ద్వారా మోసపూరిత వ్యక్తులు డబ్బులను ఇన్వెస్ట్మెంట్ చేయాలని మొదట్లో పదివేలకు 20,000 చొప్పున రెండు రోజులు ఇచ్చి, తర్వాత బోనస్ అంటూ 35000 కు ఐదు లక్షలు, అంచలంచలుగా 17 లక్షల రూపాయలను ఇచ్చి మోసపోవడం జరిగింది. బాధితుని ఫిర్యాదు మేరకు కొంత డబ్బును అకౌంట్ నందు ఫ్రీజ్ చేయడం జరిగింది. 2) అదిలాబాద్ పట్టణంలోని ఇద్దరు యువకులకు టెలిగ్రామ్ నందు ఉద్యోగ అవకాశాలు ఆన్లైన్ నందు కల్పిస్తామంటే వారి మాయ మాటలకు లోబడి తొలుత డబ్బులు కట్టాలంటూ వారి వద్ద నుండి దాదాపు 2 లక్షల రూపాయల వరకు



నేరగాళ్లకు విడతలవారీగా అందజేయడం జరిగింది. ఇందులో బాధితుల ఫిర్యాదు మేరకు కొంత డబ్బును అకౌంట్లో నిలిపివేయడం జరిగింది. 3) ఒక బాధితునికి బ్యాంకు క్రెడిట్ కార్డు డ్యూ ఉందంటూ ఫోన్ చేసి, కట్టని యెడల బ్యాంక్ అకౌంట్ ఫ్రీజ్ అవుతుందని తెలుపగా, వెంటనే ఒక వీడియో కాల్ లో మోసపూరితమైన పోలీసు అధికారి వచ్చి మీ అకౌంటు క్రెడిట్ కార్డును ముంబైలో వాడుతున్నారని అది మనీలాండరింగ్ స్కామ్ లో ఉందంటూ బెదిరించగా, బాధితుడు వెంటనే అప్రమత్తమై సైబర్ క్రైమ్ 1930 కి ఫిర్యాదు చేయడం జరిగింది.

## పట్టుబడితే జరినామాతో పాటు జైలు శిక్ష



మందమర్రి టౌన్ మార్చి 29 (తెలంగాణ పత్రిక ) మందమర్రి, దేవాపూర్, రామకృష్ణాపూర్, కాసిపేట్ పరిసర ప్రాంతాలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, గొడవలు పెట్టుకున్న, రౌడీ యాక్టీవ్ల చేసినట్లు కనిపించిన చట్టపరమైన చర్యలు తప్పవు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మిగతా పోలీస్ బృందం పాల్గొనడం జరిగింది.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ




రెబ్బెన తెలంగాణ పత్రిక మార్చ్ 29: రెబ్బెన మండల కేంద్రం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ కృషి వలన ముఖ్య మంత్రి సహాయ నిది నుండి మంజురు అయిన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని రెబ్బెన మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం రోజున రెబ్బెన మండల కేంద్రానికి చెందిన మ్నొహమ్మద్ జమీర్ కు 60,000/-,ఆయెశా తబస్సుమ్ కు 10500/-మంజూరు అయిన చెక్కులను అందించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోడెమ్ సుదర్శన్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇమ్రోజ్ అలీ, మజీద్ కామీటీ అధ్యక్షులు జహీర్ బాబా, మైనార్టీ నాయకులు నాసిర్ ఉష్మని, ఆరిఫ్ భాయ్,అర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం..!!

### - మే 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం...!!

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి- మార్చ్ 29:-కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికులందరికీ కనీస వేతనం ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను నిలిపివేయాలని కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 తేదీన చేపడుతున్న అఖిలభారత సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సీఐటీయూ జిల్లా స్థాయి సమ్మె వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారుకేంద్రంలో బిజెపి 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే భారతదేశ కార్మిక వర్గం అనేక పోరాటాలు త్యాగాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా సవరణలు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చి కార్పొరేట్ స్వామి భక్తిని ప్రదర్శించింది.దేశ కార్మిక వర్గం సాధించుకున్న హక్కులు చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక ద్రోహానికి పాల్పడింది. మరోవైపు ఏ ఒక్క ప్రభుత్వ రంగ సంస్థను ప్రారంభించకపోగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిలో వాటాలను విక్రయిస్తూ కార్పొరేటీకరణ ప్రైవేటీకరణ చేస్తున్నది. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో ప్రైవేటీకరణను మరింత వేగవంతం చేసింది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మిక ఉద్యోగులకు ఉద్యోగ



భద్రతను దూరం చేసింది .ఆశ అంగన్వాడి గ్రామపంచాయతీ మున్సిపాలిటీ మెడికల్ అండ్ హెల్త్ మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు ఐకెపి వివో ఏలు ఇతర రంగాల కార్మికులు దేశ వ్యాప్తంగా కనీస వేతనాల కోసం ఉద్యోగ భద్రత పెన్షన్ ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యాల కోసం పోరాటాల నిర్వహిస్తుంటే మరోవైపు కేంద్ర ప్రభుత్వం సంగం పెట్టుకునే హక్కును సమ్మె చేసే హక్కును దూరం చేసి 12 గంటల పని దినాన్ని చట్టబద్ధం చేసి కార్మికులను దోచుకునేందుకు చట్టాలలో మార్పులు చేసింది.కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను రాజీలేని ఉధృత పోరాటాల ద్వారా తిప్పికొట్టడానికి కేంద్ర కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా మే 20 న సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు.కార్మికవర్గం ఈ సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బీజేపీ విధానాలపై తిరగబడాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొజ్జ ఆశన్న,అన్నమొల్ల కిరణ్,ఉపాధ్యక్షులు డి మల్లేష్,లింగాల చిన్నన్న,అగ్గిమల్ల స్వామి, సహాయ కార్యదర్శులు ఎస్ నవీన్ కుమార్,డి వెంకటమ్మ నక్క లక్ష్మణ్, నాయకులు ఆర్,సురేందర్ పండుగ పొచ్చన్న,దర్శనాల నగేష్,ఎ సంతోష్,కాంత అశోక్,సంగీత తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ డిగ్రీ విద్యార్థులు సేకరించిన తనికాయల ను అటవీ క్షేత్ర అధికారికి అందజేత

తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్సి-మార్చి 29:- బోథ్, ఇచ్చోడ మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, వృశ శాస్త్ర అధ్యాపకులు. డాక్టర్ వి. మధు ఆధ్వర్యంలో సిరిచాల్మా అటవీ క్షేత్ర అధికారి నాగావత్ స్వామిని,టి.పుండలిక్ అటవీ క్షేత్ర అధికారి మండలం లో కలుసుకొని విద్యార్థులు తాము సేకరించిన తానికాయల ను అందజేశారు. ఇవి అడవిలో లభించే అరుదైన అటవీ జాతి తానిచెట్ల నుండి లభిస్తాయి. ఇవి నరికివేయడంతో అంతరించిపోతున్న వన్యజా తి మొక్కలలో చేరిపోయాయి . విలువైన ఔషధ గుణాలు కలిగిన దీనిని. సంరక్షించుకోవాలనే ఉద్దేశ్యంతో ఇచ్చోడ డిగ్రీ కళాశాల పిల్లలు అధ్యాపకుల పర్యవేక్షణలో సేకరించి అందజేశారు. ఈ తానికాయ లు త్రిఫల చూర్ణ తయారీలో వాడతారు. త్రిఫల చూర్ణం ఇది ఎన్నో ఔషధగుణాలు కలిగి ఉంటుంది . దీని తయారీ లో కరక్కాయ, ఉసిరికాయ, తానికాయలను వినియోగిస్తారు. మన అదిలాబాద్ పశ్చిమ కనుమల అడవులలో తానికాయ అరుదుగా లభిస్తుంది. దీని కాయలను ఏరి అటవీ, నర్సరీ వారికి ఇవ్వాలనీ, అరుదుగా పెరిగే, దీనిని కాపాడుకోవాలనే చిరు ప్రయత్నం లో భాగంగా తానికాయల



సేకరించి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వైస్ ప్రిన్సిపాల్ దా. సరస్వతి, దా. మురళి , డా. అనితా , టి. నర్సయ్య , సరిత రాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏరి తేవడం అభినందనీయం అని ఫారెస్ట్ రెంజ్ అధికారి టి. పుండలిక్ గారు కొనియాడారు.

## బోథ్ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేను కలిసిన వీడిసి సభ్యులు...

బోథ్, మార్చ్ 29,తెలంగాణ పత్రిక నూతనం గా ఎన్నికైన వీడీసీ సభ్యులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతుబోథ్ మండలంలో ఉన్న పలు సమస్యలపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి వివరించడం జరిగిందని, ముఖ్యంగా బోథ్ యువకుల కోసం క్లబ్లో లైబ్రరీ ఏర్పాటు చేయాలని విడిసి అధ్యక్షుడు అల్లాకొండ పోతన్న, వారి బృందం కోరిన వెంటనే తప్పకుండా అతి తొందరలో లైబ్రరీ భవనం నిర్మిస్తారని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.అలాగే పాత క్లబ్బు స్థలంలో ఇండోర్ స్టేడియం నిర్మిస్తారని తెలిపారు. పాత విడీసీ భవనం పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షుడు అల్లాకొండ పోతన్న ప్రధాన కార్యదర్శి సాయినాథ్ గౌడ్, కోశాధికారి రాయపల్లి



రమాకాంత్ ఉపాధ్యక్షులు సయ్యద్ యాసిన్ మీరు మెడిచేల్మ ప్రవీణ్ శ్రీధర్ రెడ్డి ప్రశాంత్ బొడ్డు శ్రీనివాస్ మల్లెపూల సుభాష్ పాల్గొన్నారు.

## టీబీ కేస్ బెస్ట్ వర్కర్ అవార్డు అందుకున్న వెంకటమ్మ...

తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్సి- మార్చి 29:- బోథ్,తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో గల ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న వెంకటమ్మకి టీవీ కేస్ ఉత్తమ వర్కర్ అవార్డు రావడం జరిగింది ఆ అవార్డు పత్రాన్ని శుక్రవారం రోజు జిల్లా పాలనధికారి రాజార్షి షా చేతుల మీదుగా అవార్డును వెంకటమ్మ తీసుకోవడం జరిగింది. కలెక్టర్ తో పాటు డిఎంహెచ్వో నరేందర్ రాథోడ్ రిమ్స్ డైరెక్టర్ తదితరులు ఉన్నారు. ఈ అవార్డు రావడం పై వెంకటమ్మ ఆనందం వ్యక్తం చేస్తూ మరింత సేవలందిస్తానని తెలిపారు.



## ఇచ్చోడ లో మరోసారి అక్రమంగా తరలిస్తున్న పేదల బియ్యం లారీ పట్టివేత



తెలంగాణ పత్రిక

www.telanganapatrika.in

25 Mar 2025 - Page 24

అక్రమంగా తరులుతున్న రేషన్ బియ్యం-గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్రం నుండి దాటవేస్తున్న దళారులు

- పేదవాళ్ల బియ్యం తరలిపోతోందని సమాచారం ఉన్న పట్టించుకోని అధికారులు



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మార్చ్ 29 :- ఇచ్చోడ మండల కేంద్రం గుండా వెళ్తున్న లారీ రేషన్ బియ్యం లారీని ముందస్తు సమాచారం నిజామాబాద్ జిల్లా బోధన్ నుండి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంనికి తరలిస్తున్న 292 క్వింటాళ్ల బియ్యాన్ని ఇచ్చోడ మండల జాతీయ రహదారి పై వెళ్తున్న లారీని పోలీస్ సిబ్బంది పట్టుకోవడం జరిగింది. ఈ సంఘట మరువకముందే వారం రోజుల వ్యవధిలో మరోసారి 290 క్వింటాళ్ల బియ్యం పట్టివేత వారం రోజుల వ్యవధిలోనే బియ్యం లోడ్ తో వెళ్తున్న రెండు లారీలు పట్టుకోవడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఓ లారీని పట్టుకొని వారం రోజులు కాక నా ముందే మరో సంఘటన ఎదురయింది.అక్రమ రేషన్ మాఫియా బియ్యాన్ని తరలించడంలో ఏమాత్రం తగ్గకపోవడంతో అక్రమ రేషన్ ఏ స్థాయిలో మాఫియాకు కాసులు కురిపిస్తుందో అర్థం చేసుకోవచ్చు. రేషన్ మాఫియా కు పై స్థాయి అధికారుల అండదండలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## హెల్త్ కార్డు దరఖాస్తు గడువు పొడిగింపు...

రెబ్బెన తెలంగాణ పత్రిక మార్చి 29: పదవి విరమణ పొంది ఇప్పటి వరకు (%జ్రూ=మీా%)హెల్త్ కార్డు లేని విశ్రాంత ఉద్యోగులకు దరఖాస్తు చేసుకొనేందుకు యాజమాన్యం అవకాశం కల్పించిందని అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గతంలో మార్చి నెల 31 వ తేదీ వరకు దరఖాస్తు గడువు ఇచ్చారన్నారు. కాగా ప్రస్తుతం ఏప్రిల్ 15 వ తేది వరకు పొడిగించినట్లు చెప్పారు. కావున విశ్రాంత ఉద్యోగులు సంబందిత గనులు, విభాగాల్లో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

# ఘనంగా ముగిసిన 4వ కియో నేషనల్ కరెక్టే ఛాంపియన్షిప్




శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక మార్చి 29,గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ ముగింపు పోటీలు.. పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,శేరిలింగంపల్లి లోని గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్" పోటీల ముగింపు కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ పలువురు ప్రముఖులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కరాటేలో గెలుపొందిన వారికీ మెడల్స్, అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్ తెలంగాణ కరాటే అసోసియేషన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవగాహన సదస్సు...

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక మార్చి 29,దేశాభివృద్ధికి వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎంతో అవసరం...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈరోజు వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ బాల్దా అశోక్ సమక్షంలో పట్టాభిరాం ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరినగర్, వీడియో కాలనీ, జె.పి నగర్ , దోవా కాలనీల సంక్షేమ సంఘ అధ్యక్షులు , సభ్యులతో నిర్వహించిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ కోసం బీజేపీ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని, 1984 లోనే కోరిందని మెజారిటీ లేకపోవడం వలన కాలేదని, జమిలి ఎన్నికల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఎన్నికల ఖర్చు తగ్గింపు,ప్రభుత్వ పాలసీల అమలుకు అంతరాయం ఉండదని, ఎన్నో పెట్టుబడులను తెచ్చుకోవచ్చని అన్నారు, స్వీడన్,దక్షిణాఫ్రికా, యు ఎస్ ఏ మిగతా దేశాలలో కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారని గుర్తు చేసారు, 2024 లోక్సభ ఎన్నికల అంచనా వ్యయం : ₹1.35 లక్ష కోట్లని, జమిలి ఎన్నికల వల్ల ₹4.5 లక్ష కోట్లు మిగులుతాయి,( జి డి పి లో 1.5%) శాతం అని పేర్కొన్నారు, మొదటి దశలో లోక్సభ, రాష్ట్ర



అసెంబ్లీ ఎన్నికలు కలిపి నిర్వహించి తర్వాత 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్నారు, దీనికోసం ఆర్టికల్ 82%ూ%, 83, 172, 327 రాజ్యాంగ సవరణలు అవసరమన్నారు, దీని వలన విభిన్న పార్టీల ప్రాధాన్యత తగ్గిపోతుందనే విమర్శలు ఉన్నాయి కానీ స్థానిక పార్టీల ప్రాముఖ్యత ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు, అన్ని అనుకులంగా జరిగితే 2029 నాటికి అమలు చేస్తే, 2034 నాటికి పూర్తి స్థాయిలో అమలు అవ్వడానికి అవకాశం ఉందన్నారు, ప్రపంచపటంలో మన దేశాన్ని అత్యంత క్రియాశీలక, శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దటమే మోదీ



ధ్యేయమని ,ఇప్పటికే దేశం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని , ఇక ముందు కూడా ఏంచేసినా దేశాభివృద్ధి కోసమేనన్నారు,ప్రతి కాలనీ,బస్తీ లలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్ , మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు మనోహర్ , మాణిక్ రావు, వెంకటస్వామి రెడ్డి, గణేష్, కిరణ్ కుమార్ రెడ్డి, , ప్రభాకర్ రావు, విజయేందర్, పాపయ్య, మహేష్,వివిధ కాలనీల సంక్షేమ సంఘ సభ్యులు బాబు, వేంకటేశ్వర రావు, అజయ్ కుమార్, పుల్లారావు, సంజయ్ కుమార్,అంకమ్మ చౌదరి, మొదలగువారు పాల్గొన్నారు,

# సుంకినిలో హనుమాన్ స్వాముల మండల బిక్ష



పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 29.మండలంలోని సుంకిని గ్రామంలో రామనామం మార్మోగింది. సుంకిని హనుమాన్ మాల దారులు శనివారం మండల బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల హనుమాన్ దీక్ష పరులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోనీ ప్రధాన వీధుల గుండా రామయ్య చిత్రపటంతో పల్లకి ఊరేగించారుడీజే చప్పులతో రామనామంతో గ్రామం మారుమోగింది. చత్రపతి శివాజీ విగ్రహానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం...

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక మార్చి 29,తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలోస్వర్గీయ.నందమూరి.తారకరామారావు ఫోటో కు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. జెపి నగర్ లోని ఎన్.టి.ఆర్ విగ్రహానికి మరియు సిద్ధిక్ నగర్ పార్టీ కార్యాలయంలోని ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అలాగే మియాపూర్ 108 డివిజన్లోని ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ వద్ద టిడిపి పార్టీ జెండా వందనం నిర్వహించి మియాపూర్ 108 డివిజన్ తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు నల్లమల.రాకేష్ చౌదరి మరియు కర్రీ నానిల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 43 కేజీల కేకును కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు శ్రీ సామా. భూపాల్ రెడ్డి విచ్చేసినారు. అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ శ్రీ కట్టా. వెంకటేష్ గౌడ్ ఈ సభకు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ సామా.భూపాలరెడ్డి మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ప్రజల ఆదరాభిమానాలను పొందుతూవస్తోంది అంటే అందుకు కారణం ఈ సమాజమే దేవాలయం, ఈ ప్రజలే దేవుళ్ళు అని భావించి బడుగు బలహీన వర్గాల ప్రజలకు, నిరుపేద ప్రజలను ఆర్థిక,రాజకీయ,సామాజిక రంగాలలో అభివృద్ధి పదంవైపు నడిపించాలని, ముఖ్యంగా స్త్రీలకు పురుషువతో సమానంగా హక్కులను కల్పిస్తూ తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ఒక గొప్ప ఆశయంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అదికొద్ది నెలల్లోనే గెలిచి అధికారంలోకి వచ్చి ప్రజల ఆదరాభిమామాలను పొందిన యుగ పురుషుడని అలాంటి ఎన్.టి.ఆర్ ఆశయాలను తూచా తప్పక పాటిస్తూ తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పదం వైపు ఒక విజన్ తో పనిచేసి అభివృద్ధిని చేసి చూపిస్తున్న వ్యక్తి శ్రీ నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. కన్నతల్లి లాంటి మన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. శ్రీ కట్టా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కృషి ఉంటే సాధించలేనిది లేదు అని స్వర్గీయ నందమూరి తారక రామారావు మరియు శ్రీ నారా చంద్రబాబునాయుడు చెప్పడమే కాక చేసి చూపించారు అని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజల మన్ననలను పొందుతూ ఈ రోజున 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండగ వాతావరణంగా జరుపుకోవడం మనందరి అదృష్టమని ఇందుకు మియాపూర్ 108



డివిజన్ తెలుగు యువత నిర్వహించిన ఈ 43 కేజీల కేక్ కటింగ్ అనేది మామూలు విషయం కాదు అని ఇది తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులకు గొప్ప స్పూర్తిని కలగజేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీహరి యాదవ్ ,విజయ్ కృష్ణ, కోటేశ్వరరావు ,పోలిన సుబ్బారావు, అట్లూరి చిట్టిబాబు, ఆనంద్, ఈశ్వర్ గౌతమ్, శ్రవణ్ నల్లమల రమేష్ మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు విశేషంగా పాల్గొని దిగ్విజయం చేయడం జరిగినది.

# మల్ రెడ్డి రంగారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన అనాజ్ పూర్ యాదవ సంఘం కుటుంబసభ్యులు

అబ్దుల్లాపూర్ మెట్ మార్చ్ 29 (తెలంగాణ పత్రిక):-అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామం యాదవ సంఘం కుటుంబసభ్యులు శనివారం ఉదయం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని తొర్రూరు క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా అనాజ్ పూర్ గ్రామంలోని ఇందిరాసాగర్ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ మల్లన్న గుడి ముందు ఇబ్బంది గా ఉన్న కరెంట్ స్తంభాలను పక్కకు తొలగించాలని,అదేవిధంగా నిర్మాణంలో ఉన్న యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ కి నిధులు ఇవ్వాలని యాదవ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తేవడం జరిగింది.మల్ రెడ్డి రంగారెడ్డి వెంటనే స్పందిస్తూ సంబంధిత విద్యుత్ డీఈ నరేష్ తో ఫోన్ లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని చెప్పారు.అలాగే కమ్యూనిటీ హాల్ కి 5 లక్షలు నిధులు వెంటనే మంజూరు చేయాలని డీఈ అబ్బాస్ కి



చెప్పడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,అనాజ్ పూర్ యాదవ సంఘం ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# జన్నాపల్లి రైల్వే గేట్ వద్ద 2100 గ్రాముల ఎండు గంజాయి పట్టివేత...

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) మార్చ్ 29:నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్ గ్రామంలోని జన్నాపల్లి రైల్వే గేట్ వద్ద నిజామాబాద్ డిపీఈఓ ఆదేశాల మేరకు డిస్టిక్ ట్రాస్క్ ఫోర్స్ సిహెచ్. విలాస్ మరియు ఎస్ఐ.సింధు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు.రైల్వే గేట్ వద్ద ద్విచక్ర వాహనం పై బ్యాగ్ పట్టుకొగా 2100 గ్రాముల ఎండు గంజాయి పట్టుబడింది.మాలపల్లి ప్రాంతానికి చెందిన సోహెబ్ ఖాన్ ను పట్టుకొని ద్విచక్ర వాహనాన్ని,సెల్ ఫోన్ ను సీజ్ చేశారు.తదుపరి చర్యల నిమిత్తం నేరస్తుడిని అరెస్ట్ చేసి నిజామాబాద్ ఎస్.హెచ్.ఓ కు అప్పగించారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిఐ విలాస్ కుమార్,ఎస్ఐ సింధు,సిబ్బంది కిరణ్ కుమార్,గోపి,నర్సయ్య,చారి, నిలీరాజు,సాగర్ రావు,సుధీర్ పాల్గొన్నారు.



# బహుజన కాలనీలో సమస్యలను పరిష్కరించాలి: సిపిఎం

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి మార్చ్ 29నిజామాబాద్ నగరంలోనిబహుజన కాలనీలో తాగునీరు,మురికాలువలు,సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరించాలని సీపీఎంనగర కార్యదర్శి బి సుజాత డిమాండ్ చేశారు.సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో కాలనీవాసులుమున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ.. నాగారం 80 క్వార్టర్స్ లో దాదాపు15 సంవత్సరాలుగా అధికారులతో మొరపెట్టుకుంటున్నా శ్మశాన వాటికకు నిదులు కేటాయించలేదని,ఇప్పటికైనా పనులను ప్రారంభించాలని కోరారు. అలాగే దొడ్డి కొమురయ్య నగర్ కు సంబంధించి తాగునీటి,మురికి కాలువల సమస్యలను పరిష్కరించి ఇంటి నిర్మాణ పనులుచేపట్టాలన్నారు.కాలనీల్లో స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ కు




వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ.రమేశ్ బాబు,నగర కార్యవర్గ సభ్యులు కటారి రాములు,నగరకమిటీ సభ్యులు అనిత, అనసూయ స్థానికులురజియా,రేష్మ,జై శ్రీ సంగీత, జ్యోతి,సునీత,లలిత,లబాయి,సంపత,రేఖ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో బయటపడిన కాంగ్రెస్ సర్కార్ నిజస్వరూపం



**- ఎమ్మెల్యే దన్పాల్**

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక )జిల్లా ప్రతినిధి మార్చ్ 29బడ్జెట్ లో కాంగ్రెస్ సర్కారు నిజస్వరూపం బయటపడిందని, ఇచ్చిన హామీలకు బడ్జెట్ కేటాయింపులకు పొంతనలేదని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటపై నిలబడే తత్వం కాంగ్రెస్ డీఎన్ఏ లోనే లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ చెత్తబుట్టలో వేశారని ఆరోపించారు. 'రాజీవ్ యువ వికాస్' పథకం పెద్ద మోసమని, గారడీ అంకెలతో మళ్లీ మోసం చేసిందన్నారు. రూ. 3లక్షల60 వేల కోట్ల బడ్జెట్లో రూ.60వేల కోట్లు కమిషన్ల రూపంలో వహాయం వుతున్నాయని ఆరోపించారు. రైతులు ఎదురుచూస్తున్నారు..17 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని, బడ్జెట్ లో ఇందుకు సంబంధించిన ప్రస్తావన లేదన్నారు. 10లక్షల మంది పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల విద్యావ్యవస్థ కుంటుపడిందని, ఆరోగ్యశాఖకు 8 శాతానికి బదులు 4 శాతం కేటాయించడంతో పేదలు వైద్యానికి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు.




శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది " సందర్బంగా "శుభాకాంక్షలు

**- పోలీస్ కమీషనర్ వెల్లడి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-29 శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది " సందర్బంగా ప్రజలందరు ఎలాంటి అభద్రతాభావంతో లేకుండా సుఖశాంతులతో ఉండాలని నిజామాబాద్ కమీషనరేటు పరిధిలోని ప్రజలందరకి పోలీస్ శాఖ తరపున "శుభాకాంక్షలు " తెలియజేయుచున్నాను.



# సిద్దాపూర్ క్వారీ వద్ద రైతుల ఆందోళన...



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి మార్చ్ 29తమ పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటూ బోధన్ మండల శివారులోని సిద్దాపూర్ క్వారీ వద్ద శనివారం రైతులు ఆందోళన చేశారు.ఇటీవలే ఇసుక క్వారీ తెరవడంతో నిత్యం ట్రాక్టర్ల రాకపోకలు జోరుగా సాగుతున్నాయి. దీంతో రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు దారి దొరకట్లేదు. అలాగే వేబిల్లు లు లేకుండా పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లు తిరుగుతున్నాయని రైతులు ఆరోపించారు. శనివారం పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లను రోడ్డుపైనే నిలిపి వేశారు. దీంతో రైతులు నిరసన తెలిపారు.ఈ విషయమై తహశీల్దార్ విఠల్ ను వివరణ కోరగా.. సిబ్బంది కొరత కారణంగా వేబిల్లులు ఇవ్వడం ఆలస్యమైందని, అనుమతులిచ్చి ట్రాక్టర్ల ను పంపించేస్తామని పేర్కొన్నారు. అయితే రైతులు మాత్రం ఈ క్వారీని తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో పరీక్షల ఫీజులను తగ్గించాలి:పిడిఎస్యు ఆధ్వర్యంలో ధర్నా




నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి మార్చ్ 29నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ మరియు బ్యాక్ లాగ్ పరీక్షల ఫీజులను తగ్గించాలని పి డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఛాంబర్ ముందు పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదివే గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లో పరీక్షల ఫీజులు ఇష్టారీతిన పెంచడం సరైంది కాదని ,ఎక్కువగా ఫీజులు నిర్ణయించడం వలన విద్యార్థులు కొందరు అప్పులు చేసి కడుతున్నారని మరికొందరు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని,ఒక్కొక్క బ్యాక్ లాగ్ సబ్జెక్టుకు 700 రూపాయలు తీసుకుంటున్నారని ,రెగ్యులర్ పరీక్షల సెమిస్టర్ ఫీజులు 1400 నుంచి 1600 వరకు వసూలు చేస్తున్నారని , ఫీజుల విషయంలో కాకతీయ యూనిర్సిటీకి మన యూనివర్సిటీకి వ్యత్యాసం చాలా ఉందని,ఫీజుల నిర్ణయించే అధికారం గిరిరాజ్ కళాశాలకు ఉందని,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధిక మొత్తంలో ఫీజుల వసూలు చేయడం సరైనది కాదని,బ్యాక్ లాగ్ మరియు రెగ్యులర్ ఫీజులను వెంటనే తగ్గించాలని,పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఫీజుల విషయంలో తగిన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎగ్జామ్ ఫీజు డేట్ పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్,విజయ్,సురేష్,జీవన్,వివేక్, డానియల్, కాశిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ







నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-29నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య శుక్రవారం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం కృషి చేయాలి అని అన్నారు. గల్ఫ్ కు పంపుతాము అనే ఏజెంట్ ల పైన పటిష్టమైన నిఘా ఏర్పాట్లు చేయాలని, వారి ద్వారా నిరుద్యోగ యువత మోసపోకుండా చూడాలని అన్నారు. వీడీసీ ల పట్ల కఠినంగా ఉండాలని, ఎవరు కూడా చట్టాన్ని వారి చేతులోకి తీసుకోకుండా చూడాలని 1 శాంతభద్రతలకు విఘాతం కలిగించేవారిని ని ఉపేక్షించ రాదని హెచ్చరించారు. రిసిప్షన్ సెంటర్ పనితీరును, కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసీపీ జె. వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎస్ఎచ్ ఎస్ఐలు మహేష్ పాల్గొన్నారు. పి.సత్యనారాయణ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి లు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహావిష్కరణలను జయప్రదం చేయాలి

**- ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు భాగయ్య**



ఎల్లారెడ్డి, మార్చ్29(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండల కేంద్రంలో ఏప్రిల్ 3వ తేదీన ఏర్పాటు చేసే మహనీయుల విగ్రహాల ఆవిష్కరణల కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని ఎస్సి సెల్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భాగయ్య పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీన మౌర్య అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం,ప్రముకవక్త ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం రావడం జరుగుతుంది.మండల కేంద్రంలో ఏర్పాటు చేసే కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు.

# తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి మార్చ్ 29తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిజామాబాద్ లో ఘనంగా జరిగాయి.నిజామాబాద్ నగరంలోని దుబ్బ చౌరస్తా,నాందేవాడ,అమలు వాడీ,వెంగళరావు కాలనీ,గోల్ హనుమాన్,ఎల్లమ్మ గుట్ట,పార్టీ కార్యాలయా స్థలం ఎస్ఎఫ్ఎ స్కూల్ వద్ద,జెండా ఆవిష్కరణలు చేసారు .ఎన్టీఆర్ చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ దేగాం యాదగౌడ్ గారు మాట్లాడుతూ... ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి ప్రజలను చైతన్య పరుస్తూ ప్రపంచ స్థాయిలో తెలుగువారికి ఒక గుర్తింపు తెచ్చారని అన్నారు..తెలంగాణలో నేడు మనం చూస్తున్న అభివృద్ధి కేవలం తెలుగుదేశం పార్టీ హయాంలోనే అయిందని అన్నారు.నేటికీ ప్రతి పేదవాడికి అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్,జ్యోతి నారాయణ,అంబిక సత్యనారాయణ,దంతల ఆనంద్,కోయడినరసింహులు,ఎల్లంకి పురుషోత్తం,ఎస్ ఆర్ రమేష్,పాసులు రాజు,ఇప్పలపల్లీ విష్ణు,వేముల నాగేశ్వరరావు,మల్లారెడ్డి,లవంగ రాజు, స్వామి,గంగోనే రాజేశ్వర్,రవికుమార్ పాటిల్,శేఖర్, రషీదా,బిందు,లక్ష్మీ యాదవ్,విజయలక్ష్మి,మల్లీశ్వరి, కమలా బాయ్,అజీజ్, రాజేశ్వర్ గుప్తా,మల్లేష్ యాదవ్,జాఫర్,సర్ఫరాజ్ తదితరులుపాల్గొన్నారు.

# నాగారం డంపింగ్ యార్డ్‌లో మంటలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-29నిజామాబాద్ నగరశివారులోని నాగారం డంపింగ్ యార్డ్ లో అగ్ని ప్రమాదం సంభవించింది. శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి డంపింగ్ యార్డ్ లో మంటలు విస్తరించాయి. సమాచారం తెలిసిన మున్సిపల్ అధికారులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను ఆర్పి వేశాయి. శనివారం ఉదయం కూడా మంటలు అర్పించేందుకు ప్రయత్నాలు జరిగాయి.

# జై బాపు జై భీమ్ జై సవిధాన్ మండల ఇన్చార్జ్‌కి ఘన సన్మానం

**- మాజీ ఎంపీటీసీ సలీం ఆధ్వర్యంలో..**



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 29. కోటగిరి మండల కేంద్రంలోని సామిల్ లో జై బాపు జై భీమ్ జై సవిదాన్ కోటగిరి మండల ఇంచార్జ్ మహమ్మద్ జావేద్ అక్రమ్ కు కోటగిరి మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సలీం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వహీద్ మండల ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆనంద్, అయూబ్, హాజర్ హుస్సేన్ వాజిద్ అయూబ్ సోయల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు: కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:29 జిల్లా ప్రజలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని అభిలషించారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. ప్రస్తుత శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవనాలు వెళ్లదీయాలని ఆకాంక్షించారు.

# పదో తరగతిపరీక్షలో 59 మంది గైర్హాజరు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్:29 పదో తరగతి పరీక్షలో భాగంగాశనివారం జీవశాస్త్రం పరీక్ష నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా 22,904 మంది విద్యార్థులకు గాను 22,845 హాజరయ్యారు.59 మంది గైర్హాజరయ్యారు. డీఈవో అశోక్ 3 పరీక్షా కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 27 కేంద్రాలను తనిఖీ చేశారు.

# పడకంటి రాముకు అమెరికా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్







నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి మార్చ్ 29నిజామాబాద్ కుచెందిన ప్రముఖ యువ వ్యాపారవేత్త,సమాజ సేవకుడు అయిన పడకంటి రాము గత 15సంవత్సరాల నుంచి దేశవ్యాప్తంగా చేస్తున్న ఎన్నో రకాల నిస్వార్థ సేవాకార్యక్రమాల్ని గుర్తించిన అమెరికా కు సంబంధించిన ప్రముఖ యూనివర్సిటీ లలో ఒకటైన జార్జియా యూనివర్సిటీ శుక్రవారం ఆగ్రా లోని రాడిస్సాన్ హెూటల్ లో జరిగిన కాన్వొకేషన్ ప్రోగ్రాం లో గౌరవ డాక్టరేట్ ను అందించారు.ఈ కార్యక్రమానికి రాము తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరు అయి గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు.ఈ సందర్భంగా రాము మీడియా తో మాట్లాడుతూ...తను చేసిన సమాజ సేవల్ని గుర్తించి అత్యున్నత డాక్టరేట్ పట్టాను అందించిన యూనివర్సిటీ కి, తన సేవల్ని ప్రోత్సహిస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న అభిమానులు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన -అర్బన్ ఎమ్మెల్యే





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్-29 నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 130 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ధన్ పాల్ మాట్లాడుతు తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 130 మందికి, రూ.32,36,500/- రూపాయల చెక్కులు వచ్చాయన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుంచి, ముఖ్య మంత్రి సహాయ నిధి సాయం అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. లబ్దిదారులకు భారం కాకుండా చెక్కుల జారీ విషయంలో జాప్యం జరగకుండా అప్లై చేసుసుకున్న నెలలోపు వచ్చేల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అలాగే అప్లై చేసుకున్న మొత్తంలో 50% విడుదల చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల గురించి మాట్లాడిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు రుణపడి ఉంటాం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్- 29: సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లకు రుణపడి ఉంటామని నిరుద్యోగ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టి బాబు, ప్రధాన కార్యదర్శి కర్క రమేష్, కోశాధికారి గణేష్ లు అన్నారు. శనివారం నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ ఆంజనేయులు స్టూడియోలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలిలో కళాకారుల వాళ్ల గురించి గళం మెత్తడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కళకారుల పాత్ర ఎనలేనిదని, కళాకారులు లేని తెలంగాణ ఉద్యమం ఊహించలేమని, కళాకారుల ద్వారానే తెలంగాణ వచ్చిందని వారికి కళాశాధితులు ఉద్యోగాలు కల్పించాలని మాట్లాడడం గొప్ప విషయం అన్నారు. అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని మాట్లాడటం పట్ల నిజామాబాద్ జిల్లా నిరుద్యోగ కళాకారుల తరుపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తెలంగాణ ఏర్పడి12 ఏండ్లు గడి చిన గత ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరు ద్యోగ కళాకారులను మభ్యపెడుతూ ఏండ్లు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నిరుద్యోగుల పట్ల ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులపై దయ చూపాలని కోరారు. తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మాడబోయి ఆంజనేయులు, సంజీవ్, మహేందర్, గోపాల్, శ్రీధర్, సద్గురు, స్రవంతి, అహ్మద్, అశోక్, రవి, సంతోష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ డే వేడుకలు

## అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు







నర్సంపేట మార్చి 29 (తెలంగాణ పత్రిక) నర్సంపేట: నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య హాజరయ్యారు. జెడ్పిఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల నివేదికను సీనియర్ ఉపాధ్యాయులు జీ.కిరణ్ సమర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తెలంగాణ జాగృతి కళాకారులు నెల్లుట్ల సుమన్ టీం కల్చరల్, ఫోక్, సినిమా సాంగ్స్ తో కార్యక్రమాన్ని రసవత్తరంగా కొనసాగించారు. మిమిక్రీ ఆర్టిస్ట్ బొమ్మ శ్రీనివాస్ మిమిక్రీతో ఆకట్టుకున్నారు. మార్షల్ ఆర్ట్స్ లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇటుకాలపల్లి జెడ్పిఎస్ఎస్ పాఠశాల పీ.ఎం శ్రీ పథకంలో ఎన్నిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారి సారయ్య సంతోషం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన చేస్తున్నట్లు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. జెడ్పిఎస్ఎస్ ఇటుకాలపల్లి పాఠశాల మొదటి బ్యాచ్ టాపర్ నాంపల్లి మురళీధర్ పాఠశాలతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. ఇరవై ఏండ్ల కిందట ప్రభుత్వ పాఠశాల వసతులతో పోల్చితే ప్రస్తుతం చాలా మెరుగైనట్లు తెలిపారు. అప్పట్లో సిబ్బంది కొరతతో ఒక టీచర్ రెండు సబ్జెక్ట్స్ చెప్పే పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం నిష్ణాతులైన బోధన సిబ్బంది ఉన్నట్లు గుర్తు చేశారు. మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల వంటి పలు పథకాలతో పాఠశాల స్వరూపం మారిపోయిందన్నారు.

తరగతి గదుల్లో నూతన బెంచీలు, కంప్యూటర్ ల్యాబ్, తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ సహా పలు మౌళిక వసతులు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ మహేశ్వరి, కొన్కటి. గణేష్ (స్థల దాత), మేర్లు, శ్రీనివాస్, సున్నపు.కొమ్మాలు, కట్ల, సుధాకర్, భూక్య, వీరన్న, జమాండ్ల, చంద్రమౌళి, తాళ్ళ పెల్లి, అశోక్, బోరగాని కృష్ణ, బొడిగే వినయ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మంగ్య, శ్రీనివాస్, డీ. రవీందర్, హార్ష్య, కిరణ్, ఏ. రవీందర్, కల్పనాదేవి, నాజ్ ఫాతిమీ, డానియల్ పాల్, సుధాకర్, ప్రతాప్, రఘుపతి, ప్రభాకర్, వెంకటయ్య, ఆండాళు, అరుణ, చందన, శ్రీలత, శ్రీనివాస్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# నాచగిరి క్షేత్రంలో నయనానందకరం శ్రీ స్వామివారి విమాన రథోత్సవం

- హరిద్రా నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తజనం
- వేలాదిగా తరలివచ్చిన భక్తులతో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత



వర్గల్, మార్చి 29,(తెలంగాణ పత్రిక): ప్రసిద్ధ నాచగిరి శ్రీలక్ష్మీనృసింహ క్షేత్ర నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి విమాన రథోత్సవం అత్యంత వైభవంగా,నయనానందకరంగా జరిగింది.ఆలయ కార్యనిర్వాహణాధికారి విశ్వనాథ శర్మ నేతృత్వంలో శుక్రవారం అర్ధరాత్రి దాటాక వేద పండితుల మంత్రోశ్చరణలు,భక్తజనుల జయ జయ ద్వానాల మధ్య రథప్రతిష్ట నిర్వహించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన విమాన రథంపై సతీసమేతులైన శ్రీ లక్ష్మీ నృసింహ స్వామివారిని అధిష్టింపజేశారు. శనివారం తెల్లవారు జాము వరకు భక్తులు శ్రీ స్వామివారిని దర్శించి మొక్కులు చెల్లించు కోవడంతోపాటు హరిద్రానదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం అశేష భక్త జనసందోహం మధ్య స్వామి వారి విమాన రథాన్ని నాచగిరి పురవీదుల్లో ఊరేగించగా,విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది తీర్థప్రసాదాలు అందజేశారు.కాగా స్వామి వారి విమాన రథోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన భజన, ఆధ్యాత్మిక,మహిళల కోలాటాలు,కళాకారుల నృత్యాలు భక్తులను కనువిందు చేశాయి.ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి,అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, నాచగిరి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మి నర్సింలు గౌడ్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని గౌరారం ఎస్సై కర్ణాకర్ రెడ్డి నేతృత్వంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

- కుల, మతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి
- మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ దే
- గంగా, జమున నదులవలే అందరు కలిసి మెలిసి ఉండాలి
- ఇఫ్తార్ విందులో విరుపాక శ్రీనివాస్ రెడ్డి



కుకునూరుపల్లి, మార్చి 29,(తెలంగాణ పత్రిక): మైనారిటీల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీ లకు రిజర్వేషన్ లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు. అన్ని వర్గాల పండుగలను ప్రజలందరూ స్నేహ పూర్వక వాతావరణం లోజరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# సంకల్ప బలమే శ్వేత ఆయుధం..!

- తండ్రి కలను నెరవేర్చిన తనయ
- డాక్టర్ పట్టా అందుకున్న శ్వేత
- పేదింట్లో చదువుల తల్లి ప్రస్థానం



**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 29, (తెలంగాణ పత్రిక):**

**ఆమె సంకల్పబలం ముందు పేదరికం ఓడిపోయింది. సంకల్ప బలమే ఆయుధంగా మలుచుకొని తండ్రి కలను నెరవేర్చిన తనయగా పేరు తెచ్చుకుంది. డాక్టర్ పట్టా అందుకని విద్యార్థుల ప్రశంసలు, గ్రామస్తుల అభినందనలు అందుకుంది. తండ్రి అకాల మరణాన్ని జీర్ణించుకొని, తన కోసం తల్లి కూలీ పనులు చేస్తూ చదివిస్తున్న తీరును స్ఫూర్తిగా తీసుకొని అనుకున్నది సాధించింది ఓ మారుమూల గ్రామంలోని నిరుపేద విద్యార్థిని.**

తండ్రి తమ పిల్లల గురుంచి ఎన్నో కలలు కంటారు. వాటి సాకారం కోసం సర్వస్వం దారపోస్తుంటారు. తన బిడ్డ డాక్టర్ కావాలని ఓ తండ్రి ఎన్నో కలలు కన్నాడు. బిడ్డను చదివించడం కోసం ఎంతో శ్రమించాడు. తండ్రి శ్రమకు తగ్గట్టుగా కుమార్తె కూడా అహర్నిశలు శ్రమించింది. తండ్రి ఆకస్మాత్తుగా కుటుంబానికి దూరమైనా తండ్రి కన్న కలల సాకారం కోసం తనయ కృషి చేసింది. తండ్రి లేని లోటును తల్లి అన్ని తానై నెరవేర్చింది. శనివారం ఆ కుమార్తె డాక్టర్ పూర్తి చేసి పట్టా అందుకుంది.



తన డాక్టర్ పట్టాను తండ్రికి అంకితమిచ్చింది. సిద్దిపేట జిల్లా, దుబ్బాక నియోజకవర్గం లోని తొగుట మండలం వెంకట్రావుపేటకు చెందిన పోతరాజు యాదగిరి దంపతులది పేద కుటుంబం. తనకున్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తూ కూలీ పనులతో కుటుంబాన్ని పోషించే వారు. తన కూతురు డాక్టర్ కావాలన్న లక్ష్యంతో ఉన్నత చదువులు చదివించారు. గత నాలుగు ఏళ్ల క్రితం తండ్రి యాదగిరి ఆకాల మరణం చెందారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయినా శ్వేత చదువు మాత్రం మానలేదు. కూతురు చదువు తల్లిపై పడగా తల్లి మనో ధైర్యంతో కూతురు శ్వేతను ఎంబిబిఎస్ చదివించింది.

యాదగిరి మృతి చెందినప్పటి నుంచి శ్వేత తల్లి భాగ్యతో కలిసి హైదరాబాదులో ఉంటున్నారు. భాగ్య అక్కడ కూలీ పనులు చేస్తూ కూతురును బాగా చదివించింది. నాలుగేళ్ల ఎంబిబిఎస్ పూర్తి కావడం వల్ల శనివారం "మమత అకాడమి ఆఫ్ మెడికల్ సైన్స్" వారు డాక్టర్ పట్టాను శ్వేతకు అందించారు. డాక్టర్ పట్టా అందుకోవడం వల్ల ఆ కుటుంబం సంతోషంలో మునిగితేలింది.

**ఇలాంటి స్ఫూర్తి అందరూ తీసుకోవాలి..: డాక్టర్ శ్వేత..**

సంకల్ప బలంతో అనుకున్నది సాధించేందుకు ప్రాణాళికా బద్ధంగా ముందుకు సాగాను. పేదరికం సాకుగా పెట్టుకొని వెనక్కి తగ్గడం అంటే అది మన బలహీనతే. ఆర్థిక సమానత్వం రావాలి అంటే, కష్టపడి ముందుకు సాగాల్సిందే. చదువుతోనే పేదరికాన్ని జయించవచ్చని నమ్మాను. చదువును మించిన భవిష్యత్ లేనేలేదను కున్నాను. పేదలకు తనవంతు వైద్య సేవల అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతాను.

# బాల్య స్నేహితుని అంత్యక్రియలకు 25 వేల ఆర్థికసహాయం



పరకాల మార్చి 29 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా, గీసుకొండ మండల కేంద్రానికి చెందిన వీరగొని కుమారస్వామి అనే సీనియర్ సిటిజన్ అనారోగ్యంతో శనివారం ఉదయం మరణించారు. కాగా అతని అంత్యక్రియల సహాయార్థం,తన బాల్య స్నేహితుడు, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ, స్నేహబంధంతో రూ. 25,000 నగదుసాయం పంపగా, అట్టి నగదును గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, కత్తి వెంకటేశ్వర్లు, మహ్మద్ సోనీ, నర్సెట్టి శ్రీనివాస్ స్థానిక పెద్దలు వీరగొని నాగేష్, పొగాకు బిక్షపతి, వీరగొని పరశురాములు, దొనికెల రాములు,బండారు వెంకటేశ్వర్లు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలందరికీ నూతన ఉగాది పండగ శుభాకాంక్షలు

- మట్టి పాత్రలు వాడండి ఆరోగ్యాన్ని రక్షించుకోండి..
- కుల వృత్తులు కాపాడండి.. - మంత్రి పొన్నం ప్రభాకర్..





ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 29, (తెలంగాణ పత్రిక): శ్రీవిశ్వావసు నామ ఉగాది పండగ సందర్భంగా శాలివాహన కుమ్మరి సంఘం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులకు, ఇతర ముఖ్య నేతలకు ఉగాది పండగకు ఉపయోగించే మట్టి కుండలు, మట్టి పాత్రలను బీసీ సంక్షేమ శాఖ పంపిణీ చేసింది. ఇందులో మట్టి కుండ,మట్టి వాటర్ బాటిల్, జగ్, కప్స్, మట్టి పాత్రలు ఉన్నాయి. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఉగాదినుండి మట్టి పాత్రలను వాడండని, ఆరోగ్యాన్ని కాపాడుకోండని, కుల వృత్తులను ప్రోత్సహించండని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత



కొండపాక, మార్చి 29,(తెలంగాణ పత్రిక): ఇటీవలె కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామానికి చెందిన సుంచు బాలమల్లు అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ శనివారం చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు వారికుటుంబానికి ఆర్థిక సహాయంగా 16,600 / వందల రూపాయలను అందజేశారు. అనారోగ్యంతో మృతి చెందిన బాలమల్లు కుటుంబానికి మరికొందరు దాతలు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందించాలని యూత్ సభ్యులు కోరారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# ఆత్మీయ అనురాగాల సమాహారం రంజాన్..

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ హనుమంత రావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 29 జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడి లా షడ్రుచులు నిండి ఉండాలని,ప్రజలందరూ.తమ కుటుంబ సభ్యులతో పండుగ ను ఆనందం గా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## యాదగిరిగుట్ట సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 29 యాదగిరిగుట్ట సమీపంలో ట్రాఫిక్ సీఐ వైస్ కృష్ణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. శనివారం సాయంత్రం ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలను నడుపుతున్న డ్రైవర్లను ప్రత్యేక మిషన్ తో పరీక్షలు నిర్వహించి మద్యం సేవించిన పలువురి పై కేసులను నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని తప్పకుండా ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆరోగ్యంగా,ఆర్థికంగా, ప్రాణహాని కలుగుతుందని సిఐ చెప్పారు.సిఐ వెంట శ్రీనివాసరెడ్డి ఇతర పోలీసు బృందం పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఇస్తారు విందు:తెలంగాణ గెజిటెడ్ అధికార సంఘం



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 29:తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు. టీజీవోస్ అధ్యక్షులు శ్రీ ముజీబుద్దిన్ టీజీవోస్ అసోసియేట్ అధ్యక్షులు అమరేందర్ కోశాధికారి సందీప్ ఉపాధ్యక్షులు గూడ వెంకటేశ్వర్లు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీ నాగిళ్ళ మురళి కార్యదర్శి శేఖర్ రెడ్డి ,జిల్లా అధికారులు,నాయకులకు, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అందరూ ఐకమత్యంగా ఉండి అన్ని పండుగలను జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజీవో నాయకులు, టీఎన్జీవో నాయకులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు:ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు



తెలంగాణ పత్రిక,వేములపల్లి మార్చి29: మండల ప్రజలకు వేములపల్లి ఎస్సై డి.వెంకటేశ్వర్లు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.మధురం, పులుపు, లవణము, కారం, చేదు, వగరు ఈ షడ్రుచులు కలిసిందే జీవితమని తెలిపారు.ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో ఆనందాలు చిగురించాలని, ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తెలిపారు.కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు.

## ప్రజలకు ఎమ్మెల్యే ఉగాది శుభాకాంక్షలు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 29:శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ ను పురస్కరించుకొని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నియంతత్వ పాలన నుంచి సంక్షేమ పాలనలో నడుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి అడుగు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేస్తూ, సంక్షేమ రాజ్యాన్ని స్థాపించే దిశగా సాగుతుందన్నారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ఆస్వాదిస్తూ ప్రజలంతా ఉగాది పండుగకు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,ప్రజలందరూ సకల సంపదలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## ఈద్ ముబారక్.. రేపు రంజాన్..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి / నెల్లికుదురు మార్చి 29:రంజాన్ అంటే మనలోని చెడు ను రూపుమాపేదని భావం. సంవత్సరంలో పదకొండు నెలలు మా కోసం ఈ ఒక్క మాసం అల్లాహ్ కోసం జీవిస్తామని ముస్లింలు సగర్వంగా చెప్పుకునే దే రంజాన్ మాసం. మానవాళికి ఇస్లాం ఒక నూతన మార్గాన్ని జీవన విధానాన్ని పరిచయం చేసింది 'ఖురాన్' గ్రంథం. ఆ మహా గ్రంథం ఆవిర్భవించిన మాసమే.. రంజాన్. మహమ్మద్ ప్రవక్త ద్వారా అల్లాహ్ ఖురాన్ గ్రంథాన్ని మానవాళికి అందజేశారనేది ముస్లింల ప్రగాఢ విశ్వాసం.

రంజాన్ సందడి..

అత్యంత పవిత్రంగా,నిష్టతో నెల రోజులపాటు ఉపవాసాలు ఆచరించిన తర్వాత అందరి దృష్టి మళ్ళి నెలవంక వైపు వెళుతుంది. రోజా ప్రారంభానికి ముందే ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఆకాశంలో నెలపొడుపు కోసం వేయి కళ్ళతో ఎదురు చూడటం అనాదిగా వస్తున్నదే. ఈద్ కు ముందు రోజు కూడా అదే తహతహ ఆత్రుత. ఇక నెలవంక కనిపిస్తే ప్రతి ఇంట్లో సందడే సందడి. ఆనందాలకు అవధులే ఉండవు.

తెల్లవారుజాము నుంచే.. ఉపవాస దీక్షలో ఉన్నప్పటికీ, ఏదైనా కారణంతో రోజా పాటించకపోయినా, ప్రతి ముస్లిం ఈద్ ప్రార్థన చేయాల్సిందే. తెల్లవారుజామున లేచి ఉదయం ప్రార్థనలు పూర్తి చేసుకోవాలి. ఆ తర్వాత ఇంట్లో పిల్లలు పెద్దలు అంతా కొత్త దుస్తులు ధరిస్తారు. తమ ఆర్థిక పరిస్థితిని బట్టి ఉన్నంతలో తీపి పదార్థాన్ని తయారు చేసుకుని వాటిని భుజించిన తర్వాత ఈద్గాకు వెళ్లి సామూహిక ప్రార్థనల్లో పాల్గొంటారు. అయితే ఇక్కడ ఓ విషయాన్ని గుర్తించాలి.ప్రతి ముస్లిం నమాజ్ కు ముందే ఫిత్రా (తన స్థాయిని బట్టి రెండు పూటలా భోజనానికి సమానమైన ధనాన్ని నిరుపేదలకు దానమివ్వాలి) చేయాలి. ప్రతి ముస్లిం ఈ విషయాన్ని తప్పక పాటించడం జరుగుతుంది.

ఈద్ ముబారక్..

మతసామరస్యం ఉట్టిపడే లా పండుగ సంతోషాన్ని అందరికీ పంచాలి. ఇతర మతాలకు చెందిన ముస్లిమేతరుల ను సైతం ఇంటికి సాదరంగా ఆహ్వానించి వారికి తీపి పదార్థాలను అందిస్తారు. ఎంతటి శత్రుత్వం ఉన్నా.. ఈ రోజున పగలు,ప్రతీకారాలు మరిచి కలిసిమెలిసి ఉంటారు.పరస్పరం పెద్ద మనసుతో ఒకరినొకరు క్షమాపణ చెప్పుకుంటారు. జీవితంలో మరెప్పుడూ అపార్థాలకు,అనుమానాలకు,వివాదాలకు తావు



లేకుండా ఉంటామని ఆ లింగనం చేసుకుంటారు.

పిల్లల హడావుడి అంతా ఇంతా కాదు..

పండుగకు రెండు రోజుల ముందు నుంచే చిన్నారులు హడావుడి చేస్తుంటారు.గోరింటాకు పెట్టుకుని,కొత్త దుస్తులు ధరించి,పెద్దవారి నుంచి దీవెనలు పొందుతారు. ఈ సందర్భంగా పెద్దలు పిల్లలకు ఈదీ( నగదు రూపంలో బహుమానం) తప్పకుండా ఇస్తూ ఉండడం సాంప్రదాయం.







రంజాన్ కార్డులను ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా ఈద్ సంతోషాన్ని ఒకరికొకరు పంచుకుంటారు. అయితే ఇప్పుడు వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్,ఎస్ఎంఎస్లు,ఈమెయిల్, ద్వారా దేశ విదేశాల్లో ఉండే కుటుంబాలకు ఆప్తులకు బంధువులకు పండుగ సందేశాలను పంపుకుంటున్నారు. రంజాన్ ఆత్మీయతకు ప్రతీక.. తాజుద్దీన్ ఖాన్. దివ్య ఖురాన్ అవతరించిన మాసం రంజాన్. ఒక విధంగా చెప్పాలంటే ఇది ఆత్మీయుల పండుగ. ఆత్మీయతకు ప్రతీక.నెలవంక దర్శనంతో ప్రారంభమై మళ్లీ నెలవంక దర్శనంతోనే దీక్షలు విరమించి పండుగ చేసుకుంటారు.ఈ పవిత్ర మాసాన్ని అల్లాహ్ ప్రజలకు అందించి అందరినీ సన్మార్గంలో నడుపుతారు. ఉపవాసాలు ఆచరించిన వారు దైవానుగ్రహానికి చేరువవుతారని మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన ముస్లిం నేత షేక్ తాజుద్దీన్ ఖాన్ చెప్పారు.

రంజాన్ తర్వాత ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి..

మహమ్మద్ బిక్కం సాబ్..

నెల రోజులు పాటు చిత్తశుద్ధితో, పరలోక ప్రతిఫల ఆపేక్షతో పచ్చి రోజా లో మంచినీరు కూడా త్రాగరు.మనో వాంఛలకు దూరంగా కఠిన ఉపవాస దీక్ష నిర్వహించిన తర్వాత వ్యక్తి మనసు శరీరం పూర్తిగా పరిశుద్ధమవుతాయి. రంజాన్ తర్వాత సైతం ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తే ప్రాపంచిక మాయలో పడిపోయే ప్రమాదం ఉండదని నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లికి చెందిన ముస్లిం నాయకులు మహమ్మద్ బికం సాహెబ్ వివరించారు.(జర్నలిస్టు పంజాల వాసుదేవ)

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదానం....



పాలకుర్తి మార్చి 29(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రం లోని అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు,మంతెన విద్యాసాగర్, పూస్కూరి రాము, రాపాక ఉపేందర్ ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది.అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించ వచ్చని,అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి.అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని వారన్నారు ప్రతి అమావాస్య రోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,జిల్లా నాయకులు దొడ్డ వెంకటేశ్వర్లు,మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు బిజ్జల సోమన్న, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రాపాక ఉదయ్,ఆవిరినేని పోతన రావు,అల్లాడి వాసవి తదితరులు పాల్గొన్నారు..

## మండల అధ్యక్షుడు ల్యాబ్ వెంకన్న ఆధ్వర్యంలో టి.డీ.పి 43వ ఆవిర్భావం దినోత్సవం...

పాలకుర్తి,మార్చి29(తెలంగాణ పత్రిక): తెలుగుదేశం పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు ల్యాబ్ వెంకన్న ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందిలి ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆఫీసు లో మండల అధ్యక్షులు ల్యాబ్ వెంకన్న జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం వెంకన్న మాట్లాడుతూ... 1982 వ సంవత్సరం లో స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీనవర్గాల అభివృద్ధే ధ్యేయంగా పార్టీని ఏర్పాటు చేయడం జరిగింది. అనాడు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి ప్రజల్లో రాజకీయ చైతన్యం నింపిన మహనీయుడు ఎన్టీఆర్. రాబోవు రోజుల్లో తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ ని అధికారంలో తేవడానికి కృషిచేస్తామని పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చినటువంటి నాయకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు గారిని రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పేదల ప్రజల కడుపునింపి మహిళలకు ఆస్తిలో సమన హక్కు వాటా ఉండాలని వృద్ధులకు పింఛన్లు అందజేసిన గొప్ప మహనీయుడు ఎన్టీ రామారావుని కొనియాడారు తెలుగుదేశం పార్టీ ఆంధ్ర పార్టీ కాదు హైదరాబాదు నడిబొడ్డున పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని బడుగు బలహీన వర్గాల్లో చైతన్యం తీసుకువచ్చిన పార్టీ అని ఈ పార్టీని తెలంగాణలో మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని



బడుగు బలహీన వర్గాల ప్రజలు మళ్ళీ ఏకమై తెలంగాణలో తెలుగుదేశం పార్టీని అధికారంలో కి తేవడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలనీ ల్యాబ్ వెంకన్న అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య వరంగల్ పార్లమెంట్ హడాక్ కమిటీ మెంబర్ పసులాది ఉపేందర్ గజ్జల్లి విమల తెలుగుదేశంపార్టీ మహిళ మండల పార్టీ అధ్యక్షురాలు గుగులోతు రమేష్ తెలుగుదేశంపార్టీ మండల ఉపాధ్యక్షుడు పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## గైర్హాజరు సిబ్బంది పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సీరియస్!

### -వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు - పాలకుర్తి హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ



పాలకుర్తి,మార్చి29(తెలంగాణ పత్రిక): పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను శనివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. దవాఖానలో కలియ తిరిగి దవాఖాన నిర్వహణ, సిబ్బంది గైర్హాజర్, మందుల లభ్యత వంటి అంశాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకొని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది వైద్యులు, సిబ్బంది విధుల్లో హాజరుకాని పరిస్థితిని చూసి. ప్రజలకు సేవ చేయాల్సిన వారే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించటం పట్ల ఆమె సీరియస్ అయ్యారు. అక్కడి నుండే నేరుగా జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి, డ్యూటీలో లేని వారిపై చర్యలు తీసుకోమని ఆదేశించారు. అలాగే మందుల సరఫరా, శానిటేషన్ లను మెరుగుపరచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మీడియాతో మాట్లాడుతూ%¾%. ప్రజల ప్రాణాలను రక్షించే వైద్య సిబ్బందే బాధ్యతారాహిత్యంగా వుండటం బాధాకరమని, వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. అమ్మా! పానం ఎట్లుంది?%¾%. వైద్యం అందుతుందా?%¾% డాక్టర్లు వస్తున్నారా?%¾%. అంటూ%¾% అక్కడి పేషెంట్లతో మాట్లాడి, అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలను వెంటనే తీర్చడానికి అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. ఈ ఆకస్మిక తనిఖీలో ఎమ్మెల్యే వెంట బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 29: రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, రేపు ప్రారంభించనున్నారు.రేపు సాయంత్రం 5 గంటలకు బేగంపేట విమానాశ్ర యం నుంచిసీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు హెలికాప్టర్ లో బయలుదేరి సాయంత్రం 5.45 గంటలకు హుజూర్ నగర్‌లోని రామస్వామి గట్టు వద్ద హెలీప్యాడ్‌లో దిగుతారు. అనంతరం ఆ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న 2,160 మోడల్ కాలనీ ఇళ్లను సీఎం పరిశీలిస్తారు. అక్కడినుంచి రోడ్డు మార్గంలో పట్టణంలోని ఫణిగిరి గట్టుకు వెళ్లే దారిలోని రాజీవ్ ప్రాంగణానికి 6.15 గంటలకు చేరుకుంటారు. ఉగాది పర్వదినం సందర్భంగా బహిరంగ సభలోనే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. 6.15 గంటల నుంచి 7.30 గంటల వరకు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. 7.30 గంటలకు హుజూర్‌నగర్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 9.45 గంటలకు హైదరాబాద్‌కు వెళతారు. ఈ సభలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ములుగు జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి. లక్ష్మీ నరసింహ రావు.



ఏటూరునాగారం(ములుగు) మార్చి29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఈరోజు ఏటూరునాగారం మండల కేంద్రంలోని 2,వార్డుకు చెందిన పెద్దబోయిన ముత్తయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న ములుగు జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహారావు వారి ఇంటికి వెళ్లి ముత్తయ్య పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి సానుభూతి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి గారు, తాడూరి రఘు, కాకులమర్రి ప్రదీప్ రావు , బాస పుల్లయ్య, భాస్కర్ బాబు, గండేపెల్లి నర్సయ్య, పెద్ద బోయిన శ్రీను, వావిలాల ముత్తయ్య, దడిగల లక్ష్మణ్, వావిలాల కిషోర్, యశ్వంత్ రాఖి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బియ్యం అందజేత

పాలకుర్తి,మార్చి 29(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రం లోని బొమ్మెర గ్రామానికి చెందిన బెల్లంకొండ సోమయ్య కరెంట్ షాక్ తో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి దాత కాటబత్తిని లలిత జన్మదినం సందర్భంగా 25 కేజీల బియ్యం నిత్యావసరాలు కూరగాయలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ జీడి హరీష్, కోశాధికారి ఒర్రె కుమారస్వామి, సభ్యులు తాళ్లపల్లి రత్నాకర్, పెండ్లి భాస్కర్. మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### - రామగుండాలపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,29 (తెలంగాణ పత్రిక): సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం రోజున భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం రామగుండాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ%ొ% ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా రూ.5 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరూ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల నుంచి నిరుపేదలకు గత ప్రభుత్వం ఇళ్లు ఇవ్వకుండా



మోసం చేసిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు మండల అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా ప్రభుత్వం మహిళల

# ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుంది

### - భూపాలపల్లిలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎస్సార్..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,29 (తెలంగాణ పత్రిక): సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 57,800 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో దాదాపు 40 శాతం మంది వరకు మహిళలు ఉన్నారని తెలిపారు. త్వరలోనే 14,800 అంగన్వాడీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మహిళలకు పారిశ్రామిక పార్కు, బ్రిక్స్, రైస్, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు ఏర్పాటులో రిజర్వేషన్ కల్పిస్తామని తెలిపారు. మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే సంకల్పంతో ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. రాణిరుద్రమ, సమ్మక్క - సారలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని,వారి అభివృద్ధికి ప్రభుత్వం చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రజల మన్ననలు పొందుతున్నారని అభినందించారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నామని, నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలో రోల్ మోడల్ నిలుపనున్నట్లు తెలిపారు. తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పనిచేస్తున్నానని, నిజాయితీ పరులైన అధికారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని అన్నారు.

# కురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తక్షణమే ఏర్పాటు చేయాలి

### - కురవి మండల తాసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేత.- ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు %-% విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచి చర్యలు తీసుకోవాలి!- లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్,...- జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ నాయక్

డోర్నకల్ మార్చి 29(తెలంగాణ పత్రిక) కురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నేతలు మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్ పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, మాట్లాడుతూ, "కురవి మండల పరిధిలో వేలాది గిరిజన విద్యార్థులు ఉన్నా, ఇంటర్మీడియట్ విద్య కోసం ఇప్పటికీ వారు మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నదని" ఆవేదన వ్యక్తం చేశారు.''మండలంలోని ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని వాణిజ్య ప్రయోజనాలకు కాకుండా విద్యా అవసరాల కోసం ఉపయోగించాలి. అదే ప్రదేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తే వేలాది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది" అని పేర్కొన్నారు. "గత ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుత ప్రభుత్వం అయినా విద్యార్థుల ఆకాంక్షలను గౌరవించి తక్షణమే కురవి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి నిధులు కేటాయించాలి" అని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ



జూనియర్ కళాశాల నిర్మాణం ఎంతో అవసరమని, అలా చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. "ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం మేము నిద్రాహారాలు మానుకుని ఉద్యమిస్తాం. ఇది మా హక్కు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తట్టుకోలేం!" అంటూ విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వెంకటేష్, రమేష్, ప్రకాష్, విజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. "విద్యను వ్యాపారంగా కాక, హక్కుగా చూడాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

# వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని

మహబూబాబాద్, మార్చి29(తెలంగాణ పత్రిక):వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని పేదలకు నిస్వార్థమైన సేవలందించినప్పుడే వైద్యులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు.. శనివారం మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా సేవలందించి పదవీ విరమణ చేస్తున్న సన్మానోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మహబూబాబాద్ జిల్లాలోని ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి డాక్టర్ మురళీధర్ అంచలంచలుగా ఎదిగి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా సేవలు అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు.మరొక ఆత్మీయ అతిథి రాష్ట్ర ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ , పదవి విరమణ మహోత్సవానికి వచ్చి ఘనంగా సన్మానించి మాట్లాడుతూ, మానవసేవయే మాధవ సేవ అని పేర్కొంటూ మురళీధర్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారుపూర్వము ఈ జిల్లాలో వైద్యాధికారులుగా పని చేసిన డాక్టర్ హరీష్ రాజ్, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ అంబరీష్, డాక్టర్ కళావతి భాయ్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర రావు డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ సుధీర్ రెడ్డి , మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, డిప్యూటీ డెమో ప్రసాద్, కేవి రాజు, పురుషోత్తం, శారద, గీతా హెల్త్ ఎడ్యుకేటర్లు, శ్రీనివాస్ సబ్ యూనిట్ ఆఫీసర్, రామకృష్ణ సబ్ యూనిట్ ఆఫీసర్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మాజీజర్నలిస్ట్ యాకూబ్ జాని కుటుంబానికి అండగా నిలుస్తాం...

### - నివాళులు అర్పించిన టీయుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జర్నలిస్ట్ లు... - అంతిమ సంస్కారాల కోసం సహాయంగా రూ.6వేలు అందజేసిన టీయుడబ్ల్యూజే(ఐజేయు) గార్ల మండలశాఖ..

డోర్నకల్ మార్చి 29(తెలంగాణ పత్రిక) అనేక సంవత్సరాలపాటు జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగి, ఇటీవల వివిధ కారణాలతో వృత్తికి దూరంగా ఉంటున్న జర్నలిస్ట్ యాకూబ్ జాని కుటుంబానికి అండగా ఉంటామని టీయుడబ్ల్యూజే (ఐజెయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో గతంలో ఓ..ప్రముఖ పత్రికలో జర్నలిస్ట్ గా పనిచేసిన యాకూబ్ జాని మృతిచెందగా శనివారం గార్లకు వెళ్లి ఆయన మృతదేహం వద్ద టీయుడబ్ల్యూజే(ఐజేయు) బాధ్యులు, స్థానిక జర్నలిస్ట్ లతో కలిసి శ్రీనివాస్ నివాళులు అర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. జర్నలిస్ట్ గా అనేక సంవత్సరాలు పనిచేసినప్పటికీ లిపేదరికంతో ఇబ్బంది పడుతున్న యాకూబ్ జాని కుటుంబానికి అంత్యక్రియల కోసం అత్యవసరసహాయంగా టీయుడబ్ల్యూజే(ఐజేయు) గార్ల మండలశాఖ పక్షాన రూ.6వేల రూపాయలను జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ద్వారా అందజేసారు. ఈ..సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ. జర్నలిస్ట్ యాకూబ్ జాని కుటుంబ పరిస్థితిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకవెల్తామని, ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయం అందేలా చూస్తామన్నారు.స్వంత ఇల్లు కూడా లేని పరిస్థితిలో యాకూబ్ జాని కుటుంబం ఉండడం బాధాకరమని పక్కాగృహం, పెన్షన్ సౌకర్యం అందేలా



ఎమ్మెల్యే కోరం కనకన్న ను కలిసి కోరుతామని జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ప్రకటించారు. ఈ..కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే(ఐజేయు) గార్ల మండల అధ్యక్షులు నేలం శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి రూపన్ శంకర్, కోశాధికారి శ్రీకాంత్, యూనియన్ జిల్లా నాయకులు రావూరి ప్రశాంత్, షేక్ బుడాన్, తోడేటి రాము, మండలం యూనియన్ బాధ్యులు, జర్నలిస్ట్ లు, సిపిఎం జిల్లా కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండలఅధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, నామా సైదులు, వివిధ రాజకీయపక్షాల, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం సద్వినియోగం చేసుకోండి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్



వర్ధన్నపేట, మార్చి 29 (తెలంగాణ పత్రిక)పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని యువతి, యువకులు, ఉపయోగించుకోవాలని శ్రీనివాస్ నాయక్ అన్నారు. 05:04:2025 రోజు వరకు అందరూ తమ తమ గ్రామాల్లో ప్రాంతాల్లో ఉన్న మీసేవ సెంటర్లో ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని,మీకు కావాల్సిన పథకాన్ని ఎంచుకొని అప్లికేషన్ రూపంలో పెట్టుకోవాలని శ్రీనివాస్ నాయక్ అన్నారు. రాజీవ్ యువ వికాస్ లో అనేక రకాలుగా అవకాశాలు ఉన్నాయని అవకాశాలను బట్టి సబ్సిడీ ఉంటుందని అన్ని కులాల వారికి సబ్సిడీ ప్రజా ప్రభుత్వం ఇస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. 60% నుండి 100% వరకు సబ్సిడీ వర్తించే పథకాలు ఈ పథకంలో ఉన్నాయని శ్రీనివాస్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆరు గ్యారంటీ లు ఇస్తామని ఎలాగైతేమాటిచ్చిందో,నెరవేర్చి దిశగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ,వర్గాల తో పాటు అన్ని కులాల వారికి సంక్షేమ పథకాలు అందించడమే మా శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు పనిచేస్తున్నారని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. గతంలో పాలించిన ప్రభుత్వ లు చదువుకున్న యువతీ, యువకు లను ఈ ప్రాంత ప్రజలను గానిపట్టించుకోలేదని అన్ని విధాలుగా ఈ ప్రాంత ప్రజలకు మోసం చేసిన ఘనత గత ప్రభుత్వానిదే అని శ్రీనివాస్ నాయక్ అన్నారు. మా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అరులైన పేదలకు వారి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించే బాధ్యత మా కాంగ్రెస్ పార్టీ సైనికులు నాయకులు తీసుకుంటారని శ్రీనివాస్ నాయక్ అన్నారు. గతంలో దళారీ వ్యవస్థతో ఇబ్బంది పడ్డ ప్రజలు మా ప్రజా ప్రభుత్వంలో దళారీ వ్యవస్థ లేకుండా సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందించడమే మా లక్ష్యంగా పనిచేస్తామని మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో అయినవోలు దేవస్థాన డైరెక్టర్ దారం పూర్ణచందర్,మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్,యూత్ నాయకులు కొమ్ము రమేష్,సాయి కృష్ణ, మహిళా మైనార్టీ నాయకురాలు సుల్తానా, ఎస్సీ సెల్ మండల నాయకులు బోట్ల కనకరాజు,బోట్ల వెంకన్న,బూత్ కన్వీనర్ పోకల శంకర్, దౌలత్ నగర్ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, సీనియర్ నాయకులు ఐలయ్య,సుధాకర్, కాంగ్రెస్ పార్టీ ఇతర కుటుంబ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బంజారా జాతి బిడ్డ ఎమ్మెల్యే

# రాంచంద్రు నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలి

### - మరిపెడ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్

డోర్నకల్ మార్చి 29(తెలంగాణ పత్రిక) మరిపెడ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షైక్. తాజుద్దీన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పదహారు నెలలు గడిచిపోతున్న, ఇప్పటి వరకు మంత్రి వర్గ విస్తరణ లో భాగంగా బంజారా జాతి నుండి ఒక్కరికి మంత్రి పదవి ఇస్తే విద్యావంతుడు స్నేహశీలి మృదుస్వభావి, నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ కు మంత్రి వర్గం లో చేర్చి మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వని కోరారు.డోర్నకల్ నియోజకవర్గ ప్రాంతం, ఇక్కడి ప్రజలు రాష్ట్రం లో సామాజిక ఆర్థిక,విద్యా రంగంలో వెనుకబ డిఉందని ఈ ప్రాంతం నుండి ఒక మంత్రి పదవి ఇస్తే ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ ప్రభుత్వనికి కోరుకోవడం జరుగుతుందనీ తెలిపారు.పది సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన నాయకుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన నాయకుడు వారికి మంత్రి పదవి ఇస్తే ప్రజల కష్టాలను తీరుస్తారాని,నిత్యం యువతను ప్రోత్సహిస్తూ చదువుకున్న యువకులు రాజకీయాలకు రావాలని ఈ రాజకీయ వ్యవస్థను మార్చాలని ఉద్దేశంతో యువతకు ప్రాధాన్య ఇచ్చిన నాయకుడనీ తెలంగాణలో 32 లక్షల మంది ఉన్న బంజారా జాతికి న్యాయం జరగాలంటే, నిత్యం జాతీ ప్రయోజనాల కోసం కృషి చేసే నాయకుడు డాక్టర్



రామచంద్రనాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలనీ ప్రభుత్వంని నియోజకవర్గ ప్రజల తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. తమ వైద్య వృత్తిలో స్వయంగా పేదల కష్టాలను చూసి చలించి వారి కష్టాలను తీర్చిదిద్దడానికి రాజకీయంగా అడుగుపెట్టి ప్రతిక్షణం వారికి అండగా ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచిన నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ , ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే మంత్రి పదవి ఇస్తే నేరుగా గిరిజనులకు ఇచ్చినట్టు అవుతుంది అని అన్నారు.

# తెదేపా 43 వ ఆవిర్భావ దినోత్సవం



### పార్టీ ఇన్చార్జి చాడ మరియా సురేఖ

వర్ధన్నపేట, మార్చి 29 (తెలంగాణ పత్రిక) వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చాడ మరియా సురేఖ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చాడ మరియా సురేఖ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది అన్నారు మహిళలకు సమాన హక్కులతో పాటు ప్రజలలో చైతన్యవంతం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కుతుందన్నారు ఎంతోమంది రాజకీయ చైతన్యంతో ప్రజాప్రతినిధులుగా ఎమ్మెల్యే ఎంపీలుగా కలిసి పని చేసే అవకాశం తెలుగుదేశం ద్వారా లభించింది అన్నారు ప్రజలు టిడిపిని తెలంగాణలో ఆదరిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి మరియా సురేఖ పాల్గొని జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు వానజ సెల్ అధ్యక్షులు ఎలగందుల రవీందర్ గుప్తా డివిజన్ అధ్యక్షులు కటకం కుమార్ స్వామి వర్ధన్నపేట మండల నాయకులు మునుకుంట్ల దేవేందర్ అయినవోలు మండల నాయకులు ఆరూరి కుమార్ స్వామి వర్ధన్నపేట మండల నాయకులు బంక సందీప్ చాడ కరుణాకర్ రమేష్ సృజిత్ ఏలియా కంచర్ల బాబు వేణు ఎండి అఫ్జల్ కుమార్ ఎల్లయ్య

## అన్నం పరబ్రహ్మ స్వరూపం.. శివశక్తి జ్యువెలర్స్ శరవన్ రామ్జట్



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 29: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో శివశక్తి జ్యువెలర్స్ ఆధ్వర్యంలో శనివారం బాలబాలికలకు అన్నదాన వితరణ చేశారు. ఈసందర్భంగా జువెలరీ యాజమాన్యం శరవన్ రామ్ జాట్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఉగాది ముందు జువెలరీ షాప్ ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. అన్ని దానముల కన్నా అన్నదానం గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. కార్యక్రమంలో జువెలరీ షాప్ నిర్వాహకులు ఆర్ పి కేవుల్ సింగ్, శరవన్ లాల్ జాట్, చేతన్ రామ్ రాజ్ పురోహిత్, మగరాం చౌదరి, గమ్మరాం రాజ పురోహిత్, రాజ లారాంజాట్, కల్సింగ్ రాజ్ పురోహిత్, చోటా రామ్, హై స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ ల్యాబ్ ని ప్రారంభించిన జిల్లా విద్యాశాలధికారి పాణిని.



ఏటూరునాగారం(ములుగు) మార్చి29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఏటూరునాగారం పాఠశాల లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఏ ఐ కంప్యూటర్ ల్యాబ్ ను ములుగు జిల్లా విద్యా శాఖాధికారి జి. పానిణి ఏటూరునాగారం మండల విద్యా శాఖాధికారి కొయ్యడ మల్లయ్య తో కలిసి రిబ్బన్ కట్ చేసి ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ ల్యాబ్ 3 నుండి 5 వ తరగతి విద్యార్థులకు చదువులో వెనుకబడిన వారికి ఉపయోగకరంగా ఉంటుందని, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంను ప్రభుత్వ బడి పిల్లలు వినియోగించుకోవాలని డీఈవో జి. పానిని తెలియచేసారు, ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ పి. నటరాజ్ మాట్లాడుతూ ఎంపీపీస్ రామన్న గూడెం పాఠశాలను ఎంపిక చేయడం పట్ల హర్షం వెలుబుచ్చారు. ఉపాధ్యాయులు విజయ్ , ప్రవళిక,వెంకట్, కవితలు ఏ ఐ ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధించారు, విద్యార్థులు ఉత్సాహంగా నేర్చుకున్నారు .

## విద్యార్థినిలకు నేషనల్ స్పోర్ట్స్ సర్టిఫికెట్లు అందజేత



పాలకుర్తి,మార్చి29(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లాపాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో గల తెలంగాణ రెసిడెన్షియల్ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల కం కళాశాల నుండి 31 డిసెంబర్ 2024 నుండి 2 జనవరి 2025 వరకు ఉత్తరప్రదేశ్ గాజుపురాలో ఇంటర్నేషనల్ టెన్నిస్ వాలీబాల్ ఫెడరేషన్ వారు నిర్వహించిన క్రీడలలో మా పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థినిలు నేషనల్ లో పాల్గొన్నారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. అట్టి క్రీడాకారులకు పాఠశాల ప్రిన్సిపల్ రేణుకా రాథోడ్ నేషనల్ లెవెల్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పి. ఈ. టి సుస్మితతో పాటు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినిలను అభినందించారు.

## జి-తెలుగు డ్రామా కు 'శ్రీజన్ రెడ్డి'..

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 29: జి– తెలుగులో ప్రసారమయ్యే డ్రామా జూనియర్స్ కు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన బొబ్బిలి శ్రీ జన్ రెడ్డి ఎంపికైనట్లు ఆయన తల్లిదండ్రులు అనిల్ రెడ్డి మణి దంపతులు తెలిపారు. వారు శనివారం ఇక్కడ మాట్లాడుతూ.. హైదరాబాదులో 5వ,తరగతి చదువుతున్న సృజన్ రెడ్డి నటన,డ్యాన్స్ లలో రాణిస్తున్నాడ న్నారు. ఇన్స్టాగ్రామ్ ఫేమ్ జూనియర్ గౌతమ్ గా ట్రేండింగ్ లో ఉన్నాడని తెలిపారు. గతంలో శ్రీజన్ రెడ్డి ఈ టీవీ లో ప్రసారం అయ్యే డీ షో లో పాల్గొనడం జరిగిందన్నారు. చిన్న వయసులోనే చదువుతోపాటు ప్రోగ్రామ్ లలో పాల్గొంటూ డ్రామా జూనియర్స్ కి ఎంపికవ్వటం పట్ల అతని తల్లి తండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# దివ్యాంగుల ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

## దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ:మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) మార్చి29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: దివ్యాంగుల ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని, దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం ఏటూరునాగారం మండల కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారిణి కూచన శిరీష అధ్యక్షతన దివ్యాంగులకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని, వారిని ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అని, అందులో భాగంగానే మన ములుగు జిల్లాలోని దివ్యాంగులకు గతం లో 4 చోట్ల ప్రత్యేకమైన శిబిరాలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి అందులో నుండి అర్హులను ఎంపిక చేయడం జరిగిందని, ఈ అర్హులైన దివ్యాంగులకు అలింకో సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సహాయ ఉపకరణాలను తీసుకున్న లబ్ధిదారులు పునరుత్తేజ%శీ%తో తమ జీవితాన్నికొనసాగిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. వైకల్యం అనేది ఏదో ఒక్క అవయవానికి మాత్రమే ఉంటుంది. కాబట్టి వైకల్యం ఉన్న అవయవాన్ని గురించి వేదనకు గురికాకుండా ఆరోగ్యంగా ఉన్న మిగతా అవయవాల తో ధైర్యంగా ముందుకు వెళ్ళే ప్రయత్నం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగానే వారికి ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి వివిధ రకాలుగా ప్రోత్సాహకాలు, అందించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం వంటి వివిధ సంక్షేమ పథకాల్లో 5% రిజర్వేషన్ అలాగే ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్ అందించే దిశగా ప్రభుత్వం అడుగేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం దివ్యా%శీ%గుల కోసం వారు చిరు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా లోన్లు, ప్రత్యేకంగా వాహనాలను రూపొందించడం జరుగుతుందని త్వరలోనే ఆ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. దివ్యా%శీ%గులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సేవలనువివియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు కూడా సమాజం తో అన్ని విధాలా పోటీ పడాలని, వారు అన్నిరంగాల్లో స్వయం సమృద్ధి సాధించేలా సహకారం అందించడం



జరుగుతుందని అన్నారు. గతం లో అవకాశం రాని దివ్యా%శీ%గుల కోసం భవిష్యత్తులో ఈ శిబిరాలను జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో నిర్వహించి వారికి కూడా సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగులు ఈ సహాయ ఉపకరణాలను వినియోగించుకొని మరింత ధైర్యంతో వారిలోని వైకల్యాన్ని దాటి ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమం లో ముందుగా సభాధ్యక్షతవహించినటువంటి జిల్లా సంక్షేమాధికారిణి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించే%శీ%దుకు గతంలో జిల్లాలో ములుగు, పస్రా, ఏటూరునాగారం, కన్నాయిగూడెం లలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి దరఖాస్తులను తీసుకోవడం



జరిగిందని అన్నారు. ఆ దరఖాస్తుదారుల నుండి అర్హులైన 467 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి 63 లక్షల రూపాయలతో 857 పరికరాలను మంజూరీ చేయడం జరిగిందని తెలిపారు. జనవరిలో ములుగులో కార్యక్రమం నిర్వహించి పరిసర ప్రాంతాల లబ్ధిదారులకు సహాయ ఉపకరణాలు అందించడం జరిగిందని, కాగా ఈ రోజు ఏటూరునాగారం గిరిజన భవన్ లో గోవిందరావుపేట, ఎస్ ఎస్ తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, మండలాలకు చెందిన లబ్ధిదారులకు నేడు ఇక్కడసహాయఉపకరణాలను అందించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరం లో 297 మంది లబ్ధి దారులకు గాను సుమారు 40 లక్షల రూపాయల విలువచేసే 525 ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పైన తెలిపిన మండలాల నుండి అర్హులైన దివ్యా%శీ%గులకు రెట్రో ఫిట్టెడ్ ట్రై సైకిళ్ళు, చేతితో నడిపే ట్రై సైకిళ్ళు, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల స్కూటర్లు, వివిధ రకాల చేతికర్రలు మొదలగునవి, అలింకో సంస్థ – హైదరాబాద్ వారి సహకారం తో "సామాజిక అధికారితా శివిర్" లో భాగంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మంత్రి అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందచేశారు. అనంతరం మంత్రి, కలెక్టర్ దివ్యాంగులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, ఆర్ డిఓవెంకటేష్,ఏటూరునాగారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో ఈపి ప్రేమలత, దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా , మండల స్థాయి నాయకులు పూజరి మాణిక్యం, భాస్కర్, వివిధ సెక్టార్ల ఐసిడిఎస్ సూపర్వైజర్లు, డి డబ్ల్యూ ఓ కార్యాలయ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, ఎఫ్ ఆర్ ఓ గణేష్, డి ఎమ్ సి రమాదేవి, వివిధ అనుబంధ విభాగాలైన డిసిపియు, సి హెచ్ ఎల్, సఖి , ల సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, అలింకో సంస్థ ప్రతినిధులు సాయి, లబ్ధిదారులైన దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస సంస్థ సహకారాలతో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేతి పంపులు

వాజేడు తెలంగాణ పత్రిక మార్చి 29. వాజేడు మండల కేంద్రంలోని పేరూరు గ్రామంలో నే ఎస్సీ కాలనీలో, అలాగే ఘనపురం గ్రామంలో కాఫెడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూద్దు రాజు గారి ఆదేశాల మేరకు కెనడా బాలవికాస సంస్థ సహాయ సహకారాలతో మారుమూలు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రజల నీటి దాహం తీర్చడానికి పేరూరు గ్రామంలోనే ఎస్సీ కాలనీలో అలాగే గణపురం గ్రామంలోని కాపేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేతి పంపు నిర్వహించడం జరిగింది. మా ఏజెన్సీ ప్రాంతమైన నీటి దాహం తీర్చడానికి చేతి పంపు సహకారము చేసిన బాలవికాస సంస్థ వారికి అలాగే . మా పేద ట్రాపజల మీద నిరంతరం పనిచేస్తున్నటువంటి కాఫెడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ గారికి అలాగే కాపేడు సంస్థ బృందానికి మా గ్రామ ప్రజలందరూ కలిసి ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమానికి వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్. బాలవికాస సంస్థ ప్రశాంత్ సారు ప్రసాదు, పాల్గొనడం జరిగింది




## మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం మంజూరు:మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) మార్చి29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం లో భాగంగా మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలు అందిస్తూ అండగా నిలబడుతుందనీ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరునాగరం ఐటీడిఏ కార్యాలయ ఆవరణం లో ఇందిర మహిళల శక్తి క్యాంటీన్ ను మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంట్లను మహిళా సంఘాల వారు ఏర్పాటు చేయడం కోసం రుణాలు మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని, ప్రతి ఒక్క మహిళ వచ్చిన అవకాశాన్నిఉపయోగించుకోవాలని మన ప్రాంతంలో ఎలాంటి బిజినెస్ పెడితే అందరికీ ఉపయోగపడుతుందో అలాంటి వాటిని ఎంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలననే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్, ఎంపి డి ఓ, ఐటి డి ఏ అధికారులు, మహిళాసంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం వేడుక




చర్ల మార్చి 29 (తెలంగాణ పత్రిక)చర్ల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకను టీడీపీ జిల్లా నాయకుడు రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కొత్తపల్లి రామాంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ కాకర్ల సుందరం చేతుల మీదుగా పార్టీ జెండ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా టీడీపీ జిల్లా నాయకులు, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు నినాదనంతో ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ, పేదవాడి కష్టంలో నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుజాతి సంక్షోభంలో ఉన్న ప్రతిసారి వారికి వెలుగునిచ్చేది, రూ 2 లకు కిలో బియ్యం అందించిన ఘనత టీడీపీ పార్టీకి చెందుతుందని, రానున్న ఆస్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో పోటీచేసి తద్వారా పార్టీ తెలంగాణాలో కూడా సత్తా చాటుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఎడ్ల సత్తిబాబు, రేగల్ల సుధాకర్, నల్లూరు మురళీ, ఏడారి సత్యనారాయణ, చిన్నబాబు, బొసిబోయిన నాగేశ్వర్రావు, జెట్టి నరసింహమూర్తి, నడింపల్లి రమేష్, చంటి, బేత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## యూపిఎస్ లో ఉగాది పచ్చడి పంపిణి



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 29: మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి యుపిఎస్ లో విద్యార్థులు కూల్ డ్రింక్స్ తో నష్టం, సహజ పానీయాలతో లాభం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సహజంగా తయారుచేసిన ఉగాది పచ్చడిని పాఠశాల విద్యార్థులు గ్రామస్తులకు పంపిణీ చేశారు. కూల్ డ్రింక్స్ వలన ఆరోగ్యానికి కలిగే నష్టాలను సోదాహరణంగా వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం. వెంకటేష్, ఉపాధ్యాయులు సాయిప్రసాద్,అశోక్,యాకుబ్ రెడ్డి,అనిల్, సంపత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక ఎంతో మేలు:బిజెపి నేత సతీష్.



( తెలంగాణ పత్రిక),నెల్లికుదురు మార్చి 29 : ఒకే దేశం ఒకే ఎన్నికతో దేశ ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని బిజెపి నాయకులు సతీష్ అన్నారు. రాసయాకిరెడ్డి చట్ల సంతోష్ ల ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు చందు రాజకుమార్ అధ్యక్షతన నెల్లికుదురులో శనివారం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. దీనికి సతీష్ హాజరై ఒకే దేశం ఒకే ఎన్నిక పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు,వంగాల రామచంద్రు,జెల్ల రమేష్, దుస్స యాకన్న, అన్నా గూగులోతు సుందర్,తోట రమేష్,సురేష్,కుక్కల ఐలయ్య,జలక యాకన్న, శ్రీను,కృష్ణ,యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## బద్దం ను సన్మానించిన రెడ్డి సంక్షేమ సమాఖ్య

పినపాక, మార్చి 29(తెలంగాణ పత్రిక) మణుగూరు లోని రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆఫీస్ నందు అధ్యక్షులు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో, మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఎన్నికైన బద్దం శ్రీనివాస రెడ్డి ని తోలుత పూలబొకే తో ఆహ్వానించి శాలువా షీల్డ్, పూల దండ తో మణుగూరు రెడ్డి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా, బద్దం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, మన సంఘం తరుపున లీగల్ అడ్వాయిజర్ గా ఉంటానని, రెడ్డీస్ తరుపున న్యాయ స్థానం లో పేద రెడ్డిస్ తరుపున నిలబడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యాక్రమం లో రెడ్డి సంక్షేమ సమాఖ్య చక్రటరీ ఆలేటి అశోక్ రెడ్డి, ట్రెజరర్ గాయం అవినాష్ రెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి, గణేష్ రెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి (రైస్ మిల్), యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, సురేందర్ రెడ్డి,రాంరెడ్డి, గ్యాస్ కొండా రెడ్డి, రాఘవ రెడ్డి, ఉడుముల తిరుపతి రెడ్డి, దేవిరెడ్డి ఆదిరెడ్డి,కోట రాము, ఆదినారాయణ రెడ్డి, రెడ్డెమ్ శంకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,మౌనిక బేకరీ రవీందర్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు న్యాయం చేయండి :సిపిఎం



పినపాక, మార్చి 29(తెలంగాణ పత్రిక)భద్రాచలం లో భవనం కుప్పకూలిన ఘటనలో శిథిలాల కిందపడి చనిపోయిన మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన పినపాక మండల కేంద్రంలో మాట్లాడారు. బాధిత కుటుంబాలకు రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు. శ్రీపతి సేవా ట్రస్టు పేరిట భద్రాచలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఆరు అంతస్థుల భవనం కూలిన ఘటన పైన పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా భవనాన్ని నిర్మిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. శిథిలాల కింద చిక్కుకుని తాపీమేస్త్రి ఉపేందర్, కార్మికుడు కామేశ్వర్ రావు కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు.

## నర్సంపేట నియోజకవర్గం నుండి తొలి స్వతంత్ర ఎమ్మెల్యేగా గెలుపొందిన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డికి మంత్రిగా అవకాశం కల్పించాలి

నర్సంపేట మార్చి 29 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర తొలి స్వాతంత్ర ఎమ్మెల్యేగా గుర్తింపు పొందిన దొంతి మాధవరెడ్డి కి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉంది.తెలంగాణ ఏర్పడ్డాక నర్సంపేట కి తొలి ఎమ్మెల్యేగా 130 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి గత 50 ఏళ్లుగా నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలవలేదు మన అందరికీ తెలుసు కానీ కాంగ్రెస్ పార్టీని 40 ఏళ్లుగా ఒకే పార్టీని నమ్మిన వ్యక్తిగా వరంగల్ జిల్లాలోని నికార్స్ అంటే మాధవరెడ్డి మాధవరెడ్డి అంటే నికార్సైన నాయకుడని పేరుపొందిన వ్యక్తిగా వరంగల్ జిల్లా ప్రజలకు అందరికీ తెలిసిన విషయం వరంగల్ జిల్లా ప్రజలకి ప్రజా ప్రతినిధులకి దొంతి మాధవ రెడ్డి అత్యంత సన్నిహితుడుగా ఉంటారని మనందరికీ తెలుసు,అలాగే 2014లో స్వతంత్ర ఎమ్మెల్యే గెలిచి టిఆర్ఎస్ అధికారంలో ఉన్నా కూడా మంత్రి పదవి ఇస్తా అన్న కూడా టిఆర్ఎస్ పార్టీకి వెళ్లలేదు అదే టికెట్ కాంగ్రెస్ పార్టీ ఇవ్వకున్నా కూడా గెలిచి మళ్ళీ కాంగ్రెస్లో చేరిన గొప్ప నాయకుడిగా పేరు సంపాదించుకున్న వ్యక్తి 50 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీకి జెండా ఎగరలేదు నర్సంపేట గడ్డమీద 2023-24 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి విజయం సాధించిన వ్యక్తిగా చరిత్ర తిరగరాసిన వ్యక్తిగా మాధవ రెడ్డి కి పేరు ఉంది.రాజకీయాల అంటే ఇలా ఉండాలని ధర్మ మార్గాలు పాటించే వ్యక్తిగా మాధవ రెడ్డి విధివిధానాలు ఉంటాయని ఆయన నిజాయితీ నిబద్ధత జిల్లా ప్రజల మనసులు ఆకర్షించాయి.అన్ని రాజకీయ పార్టీల నాయకులు దొంతి మాధవరెడ్డి అంటేనే సలాం కొట్టే తీరుగా ఆయన వ్యక్తిత్వం విధివిధానం నిబద్ధత నిజాయితీ ఆప్యాయత రాజకీయాలకు అతీతంగా మాధవరెడ్డికి గౌరవం ఉంది. గతంలో కాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేటలో మాధవ రెడ్డి కి నర్సంపేట ప్రజల అభిమానిని చూసి సంబరపడి మాధవరెడ్డి అంటేనే నికార్సైన అయిన నాయకుడు నిజాయితీ గల వ్యక్తి అని ప్రస్తావించిన విషయం అందరికీ తెలుసు ప్రస్తుతం క్యాబినెట్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా మాధవ రెడ్డి కి ఉన్న ప్రజా బలాన్ని చూసి ఆయన వింటున్నా ప్రజల అండను గుర్తించి మాధవ్ అన్నకు కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ మంత్రి పదవి ఇచ్చేట్టుగా మేమందరం నాయకత్వానికి చెప్తామని కోమటిరెడ్డ వెంకట రెడ్డి ప్రస్తావించిన విషయం కూడా తెలుసు, ఇలాంటి నాయకుడికి రాష్ట్ర నాయకత్వం గౌరవించుకోవడం చాలా ముఖ్యం రాజకీయ నాయకుల్లో నిజాయితీగల వ్యక్తులను గౌరవ గౌరవాలు కట్టి పెడితే ఆ నాయకులను చూసి రాబోయే యువకులు కూడా ఆదర్శంగా ఉండేలా యువ నాయకులు నేర్చుకుంటారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అంటేనే నిజాయితీ నిబద్ధత కాంగ్రెస్ పార్టీ మీద అభిమానం ఉన్న నాయకులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి గౌరవిస్తారని దేశ ప్రజలందరికీ తెలిసిన విషయం, కాబట్టి ఈ సాంప్రదాయాన్ని మనం కాపాడాల్సిందిగా నిజాయితీగల నాయకులకు అవకాశాలు ఇవ్వాల్సిందిగా కోరుకుంటున్నాను ,పార్టీ ఫిరాయింపుదారులకు రాజకీయ పార్టీలు గౌరవ కల్పిస్తే సమాజంలో రాజకీయాలంటే విలువ లేకుండా పోతుంది అన్న విషయం కూడా తెలుసు.కాబట్టి నిజాయితీ గల వ్యక్తి అయినటువంటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి ప్రస్తుతం ఏప్రిల్ 4 జరుగుతున్న క్యాబినెట్ విస్తరణలో మంత్రిగా అవకాశం కల్పిస్తారని నిజాయితీగల వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తారని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాము.దయచేసి పార్టీ నమ్ముకుని కాంగ్రెస్



పార్టీ మీద అభిమానం ఉన్న నాయకులకు కష్టపడి అర్హత ఉన్న నాయకులను గుర్తించాలి పార్టీ ఫిరాయింపు దారులకు డబ్బున్న వారికి చూసి గౌరవాలు ఇవ్వకూడదు అని ఈ సాంప్రదాయాలు ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం నిజాయితీ గల నాయకులకు నిస్వార్థ సేవకులకు రాజకీయ నిబద్ధత కలిగిన వ్యక్తులకే గౌరవప్రదాలు అందజేయాలి రాజకీయ పార్టీలు అప్పుడే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది,ముఖ్యంగా మాధవ రెడ్డి కి మంత్రివర్గ విస్తరణలో ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఇన్చార్జి మీనాక్షి నటరాజాన్ కి టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి 100% రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో మంత్రిగా అవకాశం కల్పిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.సుమంత్ కోలుగురి యూత్ కాంగ్రెస్ నాయకులు దుగ్గొండి మండలం నర్సంపేట నియోజకవర్గం

## మండల ప్రజలకు విశ్వ వసు సంవత్సర శుభాకాంక్షలు : తహసిల్దార్ అద్దంకి నరేష్

పినపాక, మార్చి 29,( తెలంగాణ పత్రిక ). పినపాక మండలంలోని ప్రజలు విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలు కుటుంబ సభ్యుల సమక్షంలో సంతోషంగా జరుపుకోవాలని తహసిల్దార్ అద్దంకి నరేష్ అన్నారు. ఈ సందర్భంగా వారి కార్యాలయంలో మాట్లాడుతూ కొత్త ఆరంభాలను జరుపుకోవడానికి అంకితం చేయబడిన ఈ పండుగలో ప్రతి ఒక్కరు తమ జీవిత%శీ%లో నూతన శకంగా భావించి మీరు సాధించాల్సిన లక్ష్యాలలో ప్రతి ఒక్కదాన్ని చేరుకునే విధంగా భగవంతుని ఆశీస్సులు అందరికీ ఉండాలని, తెలుగు వారు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగలలో తెలుగువారి తొలి పండుగ ఉగాది అని, ఉగాది పచ్చడి షడ్రుచుల కలయికగా తీపి, కారం, పులుపు, చేదు, వగరు కలిపి తయారుచేస్తారని అన్నారు.రైతులు ఉగాది పండుగ రోజున ఏరువాక సాగడమే కాకుండా విత్తనాలు కూడా చల్లుతూ ఉంటారని, ఈ సంవత్సరం రైతులకు పంటలు బాగా పండి రైతు



కళ్ళల్లో ఆనంద%శీ%తో పాటు, అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని, మండల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మార్వో అద్దంకి నరేష్ కోరారు.

## ట్రై కార్ రుణాలు ప్రభుత్వం లబ్ధిదారులకు ఇవ్వకపోతే ఏప్రిల్ 7న హైదరాబాద్ గిరిజన సంక్షేమ కార్యాలయం ముట్టడిస్తాం.

### భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు భానోత్ దుర్గాప్రసాద్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు

కొత్తగూడెం ఆర్ సి మార్చి 29 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు మండల కేంద్రంలోని. బంజారా భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేసి నా. బాణోత్ దుర్గాప్రసాద్ నాయక్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు గత ప్రభుత్వం ట్రైకార్ లోన్ కోసం 219 కోట్లు నిధులు గత ప్రభుత్వం విడుదల చేసింద అని అన్నారు. తద్వారాఅధికారులు సర్వే చేసి అర్హులను ఎంపిక చేయడం జరిగింది. అతి పెదవారిని ఎంపిక చేసి లిస్టును తయారుచేసి ఆ లిస్టు ప్రకారం ఎవరి పేర్లు వచ్చాయో వారు డీడీలు కట్టి సిద్ధంగా ఉన్న టైంలో ఆ లోను ఆగిపోవడం జరిగింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ట్రైకార్ లోన్లు ఇస్తుందని కోటి ఆశలతో ఎదురు చూస్తుంటే రాజీవ్ యువ వికాస్ పథకం పేరుతో ఈ ప్రభుత్వం గతంలో ఎంపికైన గిరిజనులను అన్యాయం చేయాలని చూస్తుందని ఆయన అన్నారు. అలాగే గతంలో ఎంపికైన గిరిజనులకు న్యాయం చేయాలని పెండింగ్ లో ఉన్న ట్రైకార్ లోన్లు వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. లేనియెడల భారతీయ గోర్ బంజారా పోరాట



సమితి, గిరిజన సంఘ నాయకులు, ట్రై కార్ లబ్ధిదారులు హైదరాబాదులో ఉన్న గిరిజన సంక్షేమ కార్యాలయం ముట్టడించడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు చౌహాన్ మీరాబాయి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## అందరూ సోదరభావంతో మెలగాలి

### సాబీర్ పాషా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జీతేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ లతో కలిసి పాల్గొన్న. జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి. ఎస్.కె, కమ్మర్



కొత్తగూడెం ఆర్ సి మార్చి 29 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం ( ) ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని, సమాజంలో అందరూ సోదర భావంతో మెలగాలని జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్కె కమ్మర్. అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం క్లబ్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జీతేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ లతో కలిసి జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్కె కమ్మర్. హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేసిన అనంతరం సామూహిక నమాజ్ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరసోదరిమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బంజారా జాతి బాషా ను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చడానికి తెలంగాణ అసెంబ్లీ లో బిల్ ప్రవేశపెట్టి ఆమోదం. తెలిపిన.అభినందనలు తెలిపిన. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, దేవీలాల్ నాయక్.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 29 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. అంబేద్కర్ సెంటర్ నందు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో పాల్వంచలోని. బంజారా జాతి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, అదేవిధంగా వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్,చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ 1976 కు ముందు బంజారా జాతి డెనోటిఫెయిడ్ జాతిగా ఉందని ఆనాడు కేంద్ర, రాష్ట్రాలలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బంజారా జాతి స్థితిగతులపై అధ్యయనం చేయడానికి కమిటీ నీ ఏర్పాటుచేయడం జరిగిందని, ఆ కమిటీ సిఫార్సు మేరకు ఆనాడు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీ , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉన్న జలగం వెంగళ రావు, నాయకత్వంలో 1976 లో బంజారా జాతిని ఎస్టీ జాబితాలో చేర్చడంతో ఇవాళ బంజారా జాతి విద్య, ఉపాధి, రాజకీయాలలో రిజర్వేషన్ పొందుతున్నారని తెలిపారు, అదేవిధంగా ఈనాడు తెలంగాణాలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బంజారా భాషా గోర్ బోలి నీ రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని బిల్ ప్రవేశ పెట్టి ఆమోదం తెలపడం జరిగిందని, కాంగ్రెస్ అప్పుడు ఇప్పుడు ఎప్పుడు బంజారా జాతి పక్షనా ఉంటదని మరోసారి నిరూపించినందుకు బంజారా జాతి హర్షం వ్యక్తం చేసింది. ఈ యొక్క బిల్ ఆమోదం కొరకు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ కి, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ కి, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కి, ఎమ్మెలె బాలు నాయక్ కి, ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్,కి తెలంగాణ బంజారా జాతి తరపున ధన్యవాదములు తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బంజారాల పక్షపాతి అని బంజారా జాతి ఎప్పటికి కాంగ్రెస్ పార్టీకి ఎన్నటికీ రుణపడి ఉంటదని పార్టీ సంక్షేమం కోసం బంజారా జాతి అండగా ఉంటదని తెలిపారు. ఈకార్యక్రమంలో భట్టు మురళి, రాము నాయక్, ఉపేందర్ నాయక్, రమేష్ నాయక్, బాలాజీ నాయక్, శంకర్, కిషన్, యోగి, నందిని, అనిల్, దేవా,బాలు నాయక్,సుమన్ నాయక్ మంజూర్, రవి గౌడ్, సోమయ్య, పెంకి శ్రీను, సాంబయ్య, నాగేశ్వరావు, విజయ్, గంధం నరసింహ రావు,బాషా,రాములు నాయక్, కుశ నాయక్, తాజుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో ఆరోగ్య సభలు విజయవంతం

### పకృతి ఆశ్రమ కోఆర్డినేటర్, జి. సుగుణ రావు.

కొత్తగూడెం ఆర్ సి మార్చి 29 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:- ప్రకృతి ఆశ్రమ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్వహించిన ఆరోగ్య మహాసభలు అందరు సహకారంతో విజయవంతం అయ్యాయని నిర్వాహకులు పేర్కొన్నారు. గురువారం రాత్రి బస్టాండ్ సమీపంలో ఆశ్రమ సర్వసభ్య సమావేశం జరిగింది. సభలనువిజయవంతం చేసినందుకు ప్రకృతి ప్రేమికులకు, పర్యావరణ పరిరక్షకులకు, ఆరోగ్యాభిలాషులకు అభినందనలు తెలియజేశారు. ప్రత్యేకించి మీడియా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రకృతి ఆరోగ్యం పైన పర్యావరణ పరిరక్షణ పైన కలెక్టర్ జితేష్ వి పాటిల్ అందించిన స్ఫూర్తితో మరింత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మహాసభలో విజయవంతం ఆర్థికంగా హార్దికంగా సహాయ సహకారాలు ప్రత్యక్షంగా పరీక్షంగా అందించిన వారందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమం యొక్క సలహాదారు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి




కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకటపల్లి ఆయన అనుమానంగా సత్కరించి సన్మానించారు. సింగరేణి రిటైర్డ్ జిఎం శనగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య డాక్టర్ బి కృష్ణయ్య, సింగరేణి ఏజీఎం గోనే శ్రీకాంత్, మంకీ బాత్ మొక్కల రాజశేఖర్, కోఆర్డినేటర్ సుగుణ రావు, బంగారు శంకర్ దయానంద సాగర్, తుంపూడి శివ రగణబాబులు, పాల్గొన్నారు.

## చుంచుపల్లి మండల ఏజెన్సీలో పెట్రేగిపోతున్న, ఆర్ బి ఎల్. ఫిన్ సర్వ్ ఆన్లైన్ మైక్రో ఫైనాన్స్ ఆగడాలను అరికట్టాలి

### మాల మహానాడు కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు పగిడిపల్లి.శ్రీకాంత్

కొత్తగూడెం ఆర్ సి మార్చి 29 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల కేంద్రంలోని.ఏజెన్సీ ఏరియాలో, ఆర్ బి ఎల్. పిన్ సర్వ్ మైక్రో ఫైనాన్స్ పేరిట అమాయక దళిత,గిరిజన మహిళలను అన్యాయంగా ఆర్థికంగా దోచుకుంటున్నటువంటి మైక్రో ఫైనాన్స్ వారిపై చర్యలు తీసుకోవాలని చుంచుపల్లి మండల ఎమ్మార్వో ఆఫీస్ డి.టి. రామ్. వినయ శీల కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పగిడిపల్లి. శ్రీకాంత్ మాట్లాడుతూ ,కొత్తగూడెం నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ఏరియా అయినప్పటికీ కొత్తగూడెం నియోజకవర్గం లోని, చుంచుపల్లి మండలం లో విద్యానగర్ నందు ఆన్లైన్ మైక్రో ఫైనాన్స్ బ్యాంకులు ఇబ్బడి ముబ్బడిగా వెలిశాయని అందులో మరీ ముఖ్యంగా ఆర్బిఎల్. ఫిన్ సర్వ్ ఆన్లైన్ మైక్రో ఫైనాన్స్ బ్యాంకు అని ఎటువంటి అనుమతులు లేకుండా చుంచుపల్లి బైపాస్ నందు ఆఫీస్ తెరచి,కొత్తగూడెం నియోజకవర్గం లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గల అమాయక దళిత, గిరిజనుల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని ఆన్లైన్లో లోన్ లిపిస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ, ఆన్లైన్లో లోన్ కొట్టినందుకు గాను ఒక్కొక్కరి వద్దనుండి సుమారు 5000 రూపాయల వరకు వసూలు చేసి, ఈ ఆర్.బి.ఎల్ ఆన్లైన్ ఫైనాన్స్ ఫీల్డ్ ఆఫీసర్లు మరియు వారికి అనుకూలంగా ఉన్నటువంటి ఏ ఏరియాలో అయితే లోన్ ఇప్పిస్తున్నారు,ఆ ఏరియాలో ఏజెంట్లను పెట్టుకొని ఈ 5000 వేల రూపాయలను అదనంగా అమాయక దళిత గిరిజనుల దగ్గర వసూలు చేసి అధిక మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారు. దీనివలన ఏజెన్సీలో



ఉన్నటువంటి దళిత, గిరిజనులకు ఆర్థికంగా ఇంకా అన్యాయం జరుగుతుంది. అదేవిధంగా, ఆర్బిఎల్.ఫైనాన్స్ ఫీల్డ్ ఆఫీసర్లు ఏజెన్సీ లో ఉన్న మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వారి మనోభావాలను దెబ్బతీస్తున్నారు. గతంలో కూడ ఇదేవిధంగా విపరీతంగా మైక్రో ఫైనాన్స్ లు ఇబ్బడి ముబ్బడిగా పెరిగి ఫైనాన్సులు ఇచ్చి అవి కట్టే వరకు ప్రజలను పీడిస్తూ ఉంటే ఎంతోమంది బలవన్మరణం పాలయ్యారని,దానివలన ఈ యొక్క మైక్రో ఫైనాన్స్ లను అప్పటి ప్రభుత్వాలు మూసివేశాయని కానీ ఇప్పుడు ఎవరు పట్టించుకునే పరిస్థితి లేదని మళ్లీ వారి ఆగడాలు ఏజెన్సీలో పెట్టరేగిపోతున్నాయని, మళ్లీ అమాయక ప్రజలు ఈ యొక్క మైక్రో ఫైనాన్స్ లో వేధింపులకు గురికాకుండా చూడాలని తెలియపరుస్తూ,ఈ యొక్క ఆర్ బి ఎల్.ఫిన్సర్ మైక్రో ఫైనాన్స్ను తక్షణమే ఏజెన్సీ ఏరియా నుంచి తరిమికొట్టాలని,అధిక మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తూ అమాయక గిరిజన మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు, ఆర్బిఎల్. ఫైనాన్స్ ఫీల్డ్ ఆఫీసర్ల పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.

## రుద్రాక్షపల్లిలో ఉపాధి హామీ కూలీలను కలుసుకున్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్

సత్తుపల్లి, మార్చి 29 (తెలంగాణ పత్రిక):సత్తుపల్లి మండలం, రుద్రాక్షపల్లి గ్రామం లో శనివారం సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఉపాధి హామీ కూలీలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి సమస్యలు తెలుసుకున్న అనంతరం వారితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి భూమి లేని నిరు పేద ప్రజలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరం కు 12,000 రూపాయలు అందిస్తుంది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చెయ్యటం మాత్రమే కాకుండా, మరెన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు. అర్హులు గల ప్రజలు అందరికి సంక్షేమ పథకాలు అందుతాయి అని తెలిపారు. రాష్ట్ర మంత్రి బట్టి , తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు.. ఉపాధి హామీ కూలీల సమస్యలు గురించి అధికారులు తో ఈ మధ్య మాట్లాడటం జరిగింది అని తెలిపారు... ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఎండ తీవ్రత దృష్ట్యా టెంట్ లు, మంచి నీళ్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ లు చూసుకోవాలి అని, ఏమైనా బ్యాంక్ అకౌంట్ సమస్యలు ఉంటే ముందే



చూసుకోవాలి అని పలు సూచనలు, సలహాలు చేసారు. అర్హులు గల ప్రజలు అందరికి ఇందిరమ్మ ఇల్లు అందుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో రుద్రాక్షపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు భరత్ కుమార్, ఒగ్గు భూపతి రెడ్డి, హలవత్ అర్జున్, ధరవత్ కృష్ణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కులమతలకతీతంగా స్నేహభావంతో మెలగాలి



కొత్తగూడెం ఆర్ సి మార్చి 29 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాత పాల్వంచలోని ఈద్గా వద్ద జరిగిన రంజాన్ ప్రార్ధనల కార్యక్రమానికి,ముస్లిం కమిటీ,కొత్వాల, ను ఆహ్వానించారు. శనివారం పాత పాల్వంచలోని,కొత్వాల, స్వగృహంలో,మజీద్-ఎ-మొహ్మదీయ మజీద్ కమిటీ, ఆధ్వర్యంలో,కొత్వాల,ను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ మత సామరస్యాన్ని పాటిస్తూ ప్రతి ఒక్కరూ ఐక్యతతో జీవనం సాగించాలన్నారు. మానవత్వంతో మెలుగుతూ తోటి వారికి సహాయ పడినప్పుడే భగవంతుని సాక్ష్యాత్కారం లభిస్తుందని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో,పాత పాల్వంచ మజీద్ కమిటీ సభ్యులు షేక్ జానిమియా, షేక్ ఖాజామియా, ఎండీ,ఇమామ్, షేక్ రహీమ్, షేక్ గుంషావలి, షేక్ యాకుబ్, షేక్ బాబుమియా, షేక్ ఖాజా, షేక్ కరీం, ఎండీ,ఖయ్యుమ్, తదితరులుహాపాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



కొత్తగూడెం ఆర్ సి మార్చి 29 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో 10. రోజులుగా జర్నలిస్టులు సోదరులు చేస్తున్నటువంటి ఇళ్ల స్థలాల పోరాటని తెలుసుకొని స్వయంగా వారి దగ్గరికి వెళ్లిన అజ్మీర నరేష్ నాయక్. వారి సమస్యలను తెలుసుకొని అనంతరం వారు మాట్లాడుతూ నాడు తెలంగాణ మలిదశ ఉద్యమంలో తమదైన శైలిలో యంతో పోరాటం చేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కీలక పాత్ర పోషించారని వారన్నారు,గత ప్రభుత్వం వారికి పదిఎకరాల 18 గుంటల భూమిని జర్నలిస్టు సోదరులకు కోసం కేటాయించిన ప్రభుత్వం గజం వేల రూపాయల చొప్పున దాదాపు కోట్ల రూపాయలు ప్రభుత్వానికి వారు కట్టాలని ప్రభుత్వం చెప్పడంలో కట్టలేని స్థితిలో ఉండిపోవడం జరిగిందినీ జర్నలిస్టు సోదరులకు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని గజం 500 లోపు తీసుకొని వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరినారు కార్యక్రమంలో,జిల్లా నాయకులు బాబు నాయక్, కార్యక్రమంలో జిల్లా నాయకులు బలగం సురేష్ ,గూగులోత్ కళిందర్,క్రిష్ణ బాబు,దరావత్ రానిక్, లు జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు,

## ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ నేషనల్ కో-ఆర్డినేటర్ గా మద్దిశెట్టి



సత్తుపల్లి, మార్చి 29 (తెలంగాణ పత్రిక)ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ నేషనల్ కో-ఆర్డినేటర్ గా మద్దిశెట్టి సామేలు నియమితులయ్యారు. గత 23 ఏళ్లుగా ప్రజా సేవలు చేస్తూ, ప్రజా సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారమయ్యే దిశగా పని చేస్తున్న మద్దిశెట్టి సామేలు సేవలను గుర్తించి ఈ భాద్యతలను అప్పగించడం జరిగింది. ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ వారికి మరియు ఈ భాద్యతలు రావడానికి కృషి చేసిన భారత ప్రభుత్వ మాజీ సలహాదారు మినిస్ట్రీ ఆఫ్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ శ్రీ రామ్ కుమార్ వాలియా కి మద్దిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సండ్ర పరామర్శ



సత్తుపల్లి, మార్చి 29 (తెలంగాణ పత్రికసత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన కొప్పుల రమేష్ శుక్రవారం అనారోగ్యానికి గురి కాగా ఖమ్మం ఆరోగ్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రమేష్ ని శనివారం సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సమాజానికి ఉపయోగపడే కార్యక్రమం - ట్రై సైకిళ్ల పంపిణీలో తుంబూరు దయాకర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 29): నేలకొండపల్లి : చేతన ఫౌండేషన్ వారు సమాజానికి ఎంతో ఉపయోగపడే కార్యక్రమం చేపట్టారని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లిలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచిత ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో స్వార్థంతో కూడుకున్న ఆలోచనలు ఉన్నాయి. అలాంటి సమయంలో చేతన ఫౌండేషన్ వారు సొంతంగా విరాళాలు సేకరించి వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం అభినదనీయమని కొనియాడారు. ప్రతి మనిషి తన వంతు బాధ్యతగా సమాజానికి ఏం చేయాలో ఆలోచించాలని సూచించారు.



## అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే

# కూనంనేని ఘనంగా సన్మానించిన

### షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. బొమ్మెర శ్రీనివాస్ మాదిగ. గోడ్ల. మోహన్ రావు మాదిగ.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 29 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మున్సిపాలిటీ పరిధిలోని. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూన%శీ%నేని సాంబశివరావుకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా శనివారం సన్మాన కార్యక్రమం జరిపారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల స్థానిక రిజర్వేషన్ జడ్పిటిసి,ఎంపీటీసీ రిజర్వేషన్ అమలు చేయాలని శాసనసభలో ప్రస్తావించి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో లక్షలాదిమంది ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ గత ప్రభుత్వం కెసిఆర్ హయంలో తొలగించి అన్యాయం చేశారని ప్రజాపాలన ప్రభుత్వంలో న్యాయం జరిగేంతవరకు కూనంనేని అండగా నిలవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే విధంగా కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు ప్రస్తావించడం ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు ఎంతో మనోధైర్యాన్ని కలిగించినందుకు ఎమ్మెల్యే సాంబశివరావుకు ప్రత్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి గౌరవ సలహాదారు అంబేద్కర్ వాది డాక్టర్ మద్దెల శివకుమార్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి సీనియర్ నాయకులు గోడ్ల మోహన్ రావు, చదలవాడ సూరి,మాజీ ఎంపీటీసీ దారా శ్రీనివాసరావు,ఎనగంటి అర్జున్ రావు, కొమ్ము శ్రీరామ్,కర్లపూడి సుందర్ పాల్, మంద వెంకటేశ్వర్లు,కండె రాములు,గిరిశం,ఎనగంటి శ్రీనివాసు, గుర్రం అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు...

### బాలుడికి తలలో నీరు చేరడంతో కుటుంబ సభ్యులు ఆందోళన-పలువురు తమ కుమారుని ఆదుకోవాలని వేడుకుంటున్న తల్లిదండ్రులు



పినపాక,మార్చి 29(తెలంగాణ పత్రిక) పినపాక మండలం సీతంపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బట్టా వెంకటేశ్వరి, రవి దంపతుల రెండవ కుమారుడైన గనన్ దీపక్ 11 నెలల చిన్నారుడికి తలలో నీరు చేరడంతో ఆ కుటుంబ సభ్యులు ఆందోళనకు గురైనారు. గత మూడు నెలల నుండి బాలుడికి ఈ జబ్బు రావడంతో తల్లిదండ్రులు ఆనాటి నుండి ఆసుపత్రుల వెంట తిరుగుతూనే ఉన్నారు. కూలి నాలి చేసుకొని బ్రతికే ఆ కుటుంబంలో బాలుడికి ఆరోగ్యం బాగ లేకపోవడంతో తల్లిదండ్రులు ఉన్నది మొత్తం అమ్మి బాలుని ఆరోగ్యానికి పెట్టినారు. ఇక స్థోమత లేకపోవడంతో సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. వైద్యులు బాలుడికి ఆపరేషన్ చేస్తేనే ఆరోగ్యం కుదుటపడుతుందని చెప్పడంతో తమ దగ్గర చిల్లి గవ్వలేకపోవడంతో తల్లిదండ్రులు పడుతున్న బాధ అంతా ఇంతా కాదు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తమ కుమారుని ప్రాణాలు కాపాడాలని కాళ్ళ వేళ్ళ మొక్కుతున్నారు. సహాయం చేసే స్వచ్ఛంద సంస్థలు కానీ దాతలు ఎవరైనా ఉంటే 83093 59189 నెంబర్ కి ఫోన్ పే, గూగుల్ పే చేయాలని బాలుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక

### జిల్లా మండల స్థాయి కార్యశాలలు నిర్వహించి కార్యకర్తలకు అవగాహన కల్పించాలి:మండల అధ్యక్షులు నూప రమేష్



చర్ల మార్చి 19(తెలంగాణ పత్రిక) మండల కేంద్రంలో గల బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు నూప రమేష్ ఆధ్వర్యంలో, ముఖ్య అతిథులుగా రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మా, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్ అధ్యక్షతన ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ దృష్టి కోనంపై కార్యశాల వర్క్ షాప్ నిర్వహించారు. వన్ నేషనల్ వన్ ఎలక్షన్ దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్రంలో ఏదో ఒక ఎన్నిక జరుగుతూనే ఉండడం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతున్నదని, అందుకే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దూరదృష్టం జమిలి ఎలక్షన్స్ పై మాజీ రాష్ట్రపతి రాజ్నాథ్ కోవింద్ చైర్మన్ గా, హెూం మంత్రి అమిత్ షా గులాం నబి ఆజాద్ అన్ని వర్గాల వ్యక్తులతో కమిటీ వేయడం జరిగిందన్నారు. ఆ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ఒకేసారి రాష్ట్రం కేంద్రం ఎన్నికలు నిర్వహించి, 3 నెలల వ్యవధిలో స్థానిక స్థలాల ఎన్నికలు నిర్వహించిన తర్వాత నాలుగున్నర సంవత్సరాల పాటు ఎన్నికల లేకుండా కేవలం పాలనపై దృష్టి కేంద్రీకరించారని పేర్కొన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్ష పార్టీలు, కొన్ని ప్రాంతీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేసి ప్రజల్లో అభద్రత భావాన్ని పెంపొందించాలని చూస్తున్నారని అన్నారు. ఈ అంశంపై బీజేపీ దుష్ట కోణాన్ని జాతీయ రాష్ట్ర జిల్లా మండల స్థాయి కార్యశాలలు నిర్వచించి కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ మెంబర్ బాబా పాహి, జిల్లా కార్యవర్గ సభ్యులు గూనూరి రమణ, సీనియర్ నాయకులు ముత్తారపు రత్తయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ చారి, గంజి వెంకట్, విశ్వనాధం, తరుణ్ రెడ్డి, కుప్ప మాధవరావు, సండ్రుగొండ వెంకటేశ్వర్లు, మల్లెల ప్రశాంత్ బోడిక గణేష్. మడి శంకర్, పోడియం సమ్మయ్య, కారం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ సారంగపాణి సేవలు అభినందనీయం

### -ుకరకగూడెం ఎంఈఓ గడ్డం మంజుల- 20 వేల విలువచేసే ట్రాక్ సూట్ రేగళ్ల పాఠశాలకు అందజేత



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 29మార్చ్( తెలంగాణ పత్రిక) కరకగూడెం మండలం రేగళ్ల ఎంపీపీఎస్ స్కూల్ లో ఈరోజు ఆ పాఠశాల ఇన్చార్జి,ప్రధానోపాధ్యాయులు టి సుజాత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన కరకగూడెం మండల విద్యాధికారి గడ్డం మంజుల మాట్లాడుతూ విశ్రాంత ఆయుర్వేద కళాశాల హైదరాబాద్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ సారంగపాణి 20వేల విలువ చేసే ట్రాక్ సూట్ ను విద్యార్థులకు అందజేయడం మారుమూల ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ ప్రాంత విద్యార్థుల మేధస్సును పెంచేలా వారి కృషి అభినందనీయం అన్నారు. బట్టుపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి. మోహన్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ బడులని పరిరక్షించుకునే చర్యలలో భాగంగా ఈ పాఠశాల ఉపాధ్యాయుల కృషి , మరియు గ్రామస్తులకు కృషి ఉన్నప్పుడే పిల్లల భవిష్యత్తు మెరుగవుతుందని, అందుకోసం ఇంకా దాతలు డాక్టర్ సారంగపాణి ని ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలని కోరారు. జన విజ్ఞాన వేదిక స్టేట్ కల్చరల్ సెక్రటరీ డాక్టర్ లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ, ఒక్కసారిగా పిల్లలందరూ ట్రాక్ సూట్ వేసుకొని గ్రౌండ్లోకి రాగానే కళ్ళు చెమ్మగిల్లాయని , ఇలాంటి అవకాశము ఉపయోగించుకునీ విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు. ఆయుష్ యోగా శిక్షకులు యోగి రాంబాబు విద్యార్థులకు గంటన్నర పాటు యోగా శిక్షణ అందించి, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం యోగా తరగతులు స్వచ్ఛందంగా పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరన్న, గ్రామ పెద్దలు పాయం నాగేశ్వరరావు , పాయం శ్రీనివాస్ , బాలకృష్ణ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.



## తరుణ్ రెడ్డి ని సన్మానించిన రెడ్డి సంక్షేమ సమాఖ్య



పినపాక, మార్చి 29(తెలంగాణ పత్రిక) మణుగూరు లోని రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆఫీస్ నందు అధ్యక్షులు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో, పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎన్నికైన సూరం తరుణ్ రెడ్డి ని పూలబొకే తో ఆహ్వానించి శాలువా షీల్డ్, పూల దండ తో మణుగూరు రెడ్డి సంఘం సన్మానించారు. ఈ కార్యాక్రమం లో రెడ్డి సంక్షేమ సమాఖ్య చక్రటరీ ఆలేటి అశోక్ రెడ్డి, ట్రెజరర్ గాయం అవినాష్ రెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి, గణేష్ రెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి (రైస్ మిల్),బద్దం శ్రీనివాస రెడ్డి, సురేందర్ రెడ్డి,రాంరెడ్డి, గ్యాస్ కొండా రెడ్డి, రాఘవ రెడ్డి, ఉడుముల తిరుపతి రెడ్డి, దేవిరెడ్డి ఆదిరెడ్డి,కోట రాము, ఆదినారాయణ రెడ్డి, రెడ్డెమ్ శంకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,మౌనిక బేకరీ రవీందర్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## నవోదయ విద్యాసమతి లో సీటు సాధించిన మన చంచుపల్లి తండా విద్యార్థినిసుహన



కొత్తగూడెం ఆర్ సి మార్చి 29 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని.నవోదయ విద్య సమితి విడుదల చేసిన 6 నుండి 9వ ప్రవేశ పరీక్షలో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం (చుంచుపల్లి తండా) గ్రామం లోని భూక్యా రాము కూతురు భూక్యా సుహాన ఆరవ తరగతి ప్రవేశానికి సీటు సాధించింది స్థానిక బిల్డింగ్ బ్లాక్స్ పబ్లిక్ స్కూల్లో చదువుకుంటూ నవోదయ పరీక్ష రాసి సీటు సాధించినందుకు స్కూల్ యాజమాన్యం వారి తల్లిదండ్రులు అభినందించినారు.

## పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన డాక్టర్ మట్టా దయానంద్



వేంసూరు, మార్చి 29 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి నియోజకవర్గం, వేంసూరు మండలం లోని కల్లూరుగూడెం గ్రామం లో ఆదివారం సాయంత్రం 04:00 గంటలకు జరగనున్న పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాట్లు ను శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర మంత్రులు, సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఖమ్మం జిల్లా నాయకులు పాల్గొంటారు అని డాక్టర్ మట్టా దయానంద్ తెలిపారు. మధ్యాహ్నం 03:00 గంటలకు వేంసూరు మండలం, మర్లపాడు గ్రామ రింగ్ సెంటర్ కీ అందరు చేరుకొని ర్యాలీ గా కల్లూరుగూడెం చేరుకుందాం అని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులకు తెలియజేసారు. కావున రేపటి శంకుస్థాపన కార్యక్రమానికి సత్తుపల్లి మరియు వేంసూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు తప్పకుండ పాల్గొనాలని కోరారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు - మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 29): ఖమ్మంః ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఉగాది పర్వదినం సందర్భంగా శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని ఆయన పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని అభిలషించారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటా శాంతి, సమృద్ధి, ఆనందాన్ని తెచ్చిపెట్టాలని కోరుకుంటూ, మరోసారి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు

# వెంటనే ప్రారంభించాలి-నిధులు పెంచాలి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ - ఆరు గ్యారంటీలు - నీటి మూటలేనా?- ప్రజలను ఎంతకాలం మభ్య పెడతారు! పోతినేని సూటి ప్రశ్న

కొత్తగూడెం టౌన్ మార్చి 29 ( తెలంగాణ పత్రిక) సీతారామ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం నిదులు పెంచి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు, శనివారం నాడు మంచికంటి భవన్ లో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న సాగు భూములన్నింటికీ గోదావరి జలాలు సాదించడం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా గోదావరి నీళ్ళు ఎలా తీసుకువస్తారని ప్రశ్నించారు, గోదావరికి గండి కొట్టడం వల్ల ఉపయోగం లేదన్నారు, ఖమ్మం జిల్లా ప్రజలను భ్రమలకు గురి చేస్తున్నారని విమర్శించారు, వెంటనే ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించిన నిధులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఆరు గ్యారంటీల పై సమరశంఖం పూరించనున్న సిపిఎం. ఆరు గ్యారంటీలు – నీటి మూటలేనా? ప్రజలను ఎంతకాలం మభ్య పెడతారని పోతినేని సుదర్శన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు,సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రభుత్వ హామీల అమలుకోసం పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ముగ్గురు మంత్రులు ఉండి జిల్లా సాగునీటి ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం అదిక నిదులు సాదించడం లో వైఫల్యం చెందారని విమర్శించారు,ప్రతి గ్రామానికి వెళ్ళి సిపిఎం కార్యకర్తలు సమస్యలు అధ్యయనం చేస్తారని



అన్నారు,ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ,ఎజె రవేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలనర్సారెడ్డి,కొక్కెరపాటి పుల్లయ్య,కారం పుల్లయ్య,లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ,రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులుబి.చిరంజీవి, వీర్ల రమేష్,నిమ్మల వెంకన్న, మర్మం చంద్రయ్య,,గడ్డం స్వామి, ముదిగొండ రాంబాబు,గద్దల శ్రీనివాస్,ఎస్ ఏ నబి , భూక్యా రవేష్,కొండబోయిన వెంకటేశ్వర్లు,యాసా నరేష్, సత్రపల్లి సాంబశివరావు,మోరంపూడి శ్రీనివాసరావు,మండల కార్యదర్శులు పాయం నర్సింహారావు,మచ్చ రామారావు,ఆలేటి కిరణ్,పాకాలపాటి వెంకట్రావు, తులసీ రాం,వాంకుడోత్ కోబల్, దుబ్బ గోవర్దన్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల చిరకాల వాంఛ నెరవేరుస్తా

# 10ఎకరాల 18గుంటలకు రక్షణ కల్పిస్తా

### - ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం.- రిపోర్టర్ల ఐక్యత చూస్తుంటే నా జర్నలిస్టు రోజులు గుర్తుకు వస్తున్నాయి.- దీక్ష శిబిరాన్ని సందర్శించి , దీక్షను విరమిపజేసిన ఎంఎల్ఏ కూనంనేని.



కొత్తగూడెం ఆర్ సి మార్చ్ 29 తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడు సిద్ధంగా వుంటానని, వారి చిరకాల వాంఛ ఇంటి స్థలం ఇప్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ ఎంఎల్ఏ కూనంనేని సాంభశివరావు అన్నారు. శనివారం గంగా బిసన్ బస్తీలో గత పది రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉద్యమాలకు తాను వ్యతిరేకం కాదు అని, ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేసారు. జర్నలిస్టు చేస్తున్న దీక్ష ఐక్యతను తీసుకు వచ్చిందని , ప్రభుత్వం జర్నలిస్టు లకు ఇవ్వాలని అనుకున్న 10ఎకరాల 18గుంటల భూమికి చుట్టూ ఫెన్సింగ్ వేయించి బోర్డు పెట్టించే పని చేపడతానని, ఆ తర్వాత భూమి జర్నలిస్టు లకు ఎలా పంపిణి చేయాలనే అంశం పై కలెక్టర్ , యూనియన్ లకు అతీతంగా కూర్చొని మాట్లాడి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అనంతరం జర్నలిస్టులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో మాట్లాడుతూ మీలోని ఐక్యత , ఇలా అందరూ ఒకదగ్గర చేరడం చూస్తుంటే తనకు నా జర్నలిస్టు గా పని చేసిన రోజులు గుర్తుకు వస్తున్నాయని చెప్పి గత స్మృతులను పంచుకున్నారు. ఆ రోజుల్లో ఐదారుగురు మాత్రమే వుండేవాల్లమని సమాజం , ప్రజల సమస్యల పై ఎప్పుడు చర్చించేవారమని తెలిపారు. ఇలాగే ఐక్యత కొనసాగాలని, భవిష్యత్ లో మీ అందరికీ ఇంటి స్థలం ఇచ్చి మీ కోరిక నెరవేర్చుతనని జర్నలిస్టులకు మరోసారి భరోసా ఇచ్చారు.సీపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, సీనియర్ పాత్రికేయులు జనుమాల రమేష్, %ు.జ%. నాగాచారి , కల్లోజి శ్రీనివాస్, డీవీ, రవీందర్, రవి, తారక్, వీరు, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## గోర్ బోలి (లంబాడా) భాషను 8వ షెడ్యూల్లో చేర్చే తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలపడం పట్ల లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ హర్షం

కొత్తగూడెం టౌన్ మార్చి 29( తెలంగాణ పత్రిక) ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గోర్ బోలి (లంబాడా) భారత రాజ్యాంగంలోని భాషను 8వ షెడ్యూల్లో చేర్చే తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలపడం పట్ల ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి, ఏఐసీసీ ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్,ట్రైకార్ కార్ చైర్మన్ ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డా .బెల్లయ్య నాయక్ గారికి గారికి ధన్యవాదాలు తెలియజేశారు గోర్ బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని గౌరవం %-% తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం పట్ల గత 30 సంవత్సరాలు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ట్రైకార్ కార్ చైర్మన్ ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ సారథ్యంలో అనేక ఉద్యమాల అనంతరం శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి అందుకోసం ప్రత్యేక చొరవ తీసుకున్న డాక్టర్ బెల్లయ్య నాయక్ గారికి ఎల్ హెచ్ పి ఎస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా న్యాయవాది ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గోర్ బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేసేందుకు శాసనసభ తీర్మానం భాషా పరిరక్షణలో మరో కీలక ముందడుగు.ఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణం. ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు



ప్రశంసనీయం, లంబాడిల భాష సంస్కృతి సాంప్రదాయాలు ప్రత్యేకమైన గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలని ఎప్పటినుండో ఉన్న డిమాండ్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు కేంద్ర మంత్రులైన బండి సంజయ్, కిషన్ రెడ్డి గారు ప్రత్యేక చొరవతీసుకొని కేంద్ర ప్రభుత్వంతో గోర్ బోలినీ 8వ షెడ్యూల్లో చేర్చేటట్లు చొరవ తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు అసెంబ్లీలో ఇందుకోసంతీర్మానాలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్ ,తిరుపతి నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శివ నాయక్ , సంఘీభావం తెలిపారు రవి నాయక్ ప్రవీణ్ నాయక్ భాస్కర్ నాయక్ శివ నాయక్ రాధాకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్ పి ఎల్ మొదటి సీజన్ విజేత గా మెతడిస్ట్ సూపర్ స్టార్ జట్టు

రాయికోడ్ తెలంగాణ పత్రిక మార్చ్ 29/రాయికోడ్ మండల కేంద్రములో గత వారం రోజులుగా జరిగిన రాయికోడ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో స్ట్రైకర్స్ 11 జట్టు పై మేతడిస్ట్ సూపర్ స్టార్ జట్టు 6వికెట్ల తేడాతో విజయం సాధించడము జరిగింది. మొదటి బ్యాటింగ్ చేసిన స్ట్రైకర్స్ జట్టు 9ఓవర్లో 52పరుగులు చేయడం జరిగింది.53పరుగుల లక్ష్యం బరిలో దిగిన మెతడిస్ట్ సూపర్ స్టార్ జట్టు 9.2ఓవర్లో నాల్గు వికెట్లు కోల్పోయి విజయం సాధించడం జరిగింది.విజేత నిలిచిన జట్టు కు 30,000నగదుతో పాటు ట్రోపిని స్పాన్సర్ అబ్దుల్ మియా చేతుల మీదుగా అందించడం జరిగింది.రన్నర్ అప్ నిలిచిన జట్టు 15000రూపాయల తో పాటు ట్రోపిని స్పాన్సర్ మీడిదొడ్డి రాజు చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ , బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్ రుక్మిణి పాఠశాల కరస్పాండెంట్ పాండు, వరము వైస్ ప్రెసిడెంట్ తుక్కారం, రాజు గౌడ్, మల్లేషం,హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.




# సీసీ నిర్మాణంలో తగు జాగ్రత్తలు నిల్

### - లాభదాయ కోసమా ప్రజల అవసరాల కోసమా ! అంటూ హేతువులు - దుబ్బ కలిగిన ఇసుకతో నిర్మాణాలు కొనసాగిస్తున్న వైనం - సీసీ రోడ్డు నిర్మాణంలో బేబీ చిప్స్ వాడుతున్న కాంట్రాక్టర్లు - రోడ్ల నిర్మాణంలో అధికారుల పర్యవేక్షణ కరువు





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 29 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం గ్రామంలో ఎన్ ఆర్ జి యస్ నిధులను దుర్వినియోగం చేస్తున్న సంఘటన మనకి ఇక్కడ స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనబడుతుంది కోట్ల రూపాయలు గ్రామీణ అభివృద్ధి కోసం ప్రభుత్వం అభివృద్ధి బాటలో నడుస్తూ ఉంటే కొందరు కాంట్రాక్టర్లు నాసిరకపు మెటీరియల్స్ ను ఉపయోగించి దృఢత్వం అనేది కనబడకుండా నిబంధనలకు విరుద్ధంగా పనులు కొనసాగించి చేతులు దులుపుకుంటున్నారు. ఆయా శాఖకు సంబంధించిన అధికారులు మాత్రం పర్యవేక్షణలో లేకుండా కాంటాక్ట్ దారులే అధికారులై పోతున్న సంఘటన జిల్లాలో మనకు చాలాచోట్ల పలుమార్లు కనపబడుతున్నాయి బేబీ చిప్స్ ను సైతం రోడ్డు నిర్మాణాలకు వాడుతూ కోట్ల రూపాయలను కొందరు సొమ్ము చేసుకుంటున్నా గుడ్డితత్వం కనబరుస్తున్న ప్రభుత్వ నిర్లక్ష్యపు కార్యకాలాపాలకు ప్రభుత్వ వాహనాలను సైతం వాడుతున్న కాంట్రాక్టర్లు. కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్ము పర్యవేక్షణలో అధికారులు మాత్రం కనపడిన దాఖలాలే మాత్రం శూన్యంగా స్పష్టంగా అర్థమవుతున్నాయి

పకడ్బందీగా కొలతల ప్రకారం పనులు ప్రారంభించాల్సిన స్థానంలో అధికారులు ఎక్కడున్నారో ఏం చేస్తున్నరో తెలియని పరిస్థితి ఇక్కడ ఏర్పడింది అధికారులు ఎవ్వరూ లేకుండా కాంట్రాక్టర్లు తమ సొంత నిర్ణయాలతో సిసి రోడ్ల నిర్మాణాలు కొనసాగిస్తున్నారు ఒక ప్రక్క నిర్మాణ దశలోనే మరో పక్క పగుళ్లు కనబడటం దురదృష్టకరంగా ఉంది. గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం అవటంతో అధికారులు పని అయిపోయిందని క్వాలిటీ కంట్రోల్ నుండి అధికారులు తనిఖీల కే తప్ప ఇంకేం పని ఉండదని గ్రహించిన కాంట్రాక్టర్లు అధికారులను సైతం బురిడీ కొట్టిస్తున్నారు. ఆయా గ్రామంలో కాంట్రాక్టర్లపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటనలు లేకపోవడం లేదు. కొందరైతే నిర్మాణ దశలో గోదావరి ఇసుకనే వినియోగిస్తున్నామని అధికారులకు నమ్మబలికి కాలుబాటన ఉండే దుబ్బ ఇసుకను సైతం వినియోగించడం వంటి కార్యక్రమాలను చూస్తుంటే నిజంగా అధికారులు సైతం కేటుగాళ్ల ఉచ్చులో పడుతున్నారని మండలంలో యావత్తు ప్రజానీకాన్ని ఆశ్చర్యకరాన్ని గురిచేస్తుంది ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అన్నపురెడ్డిపల్లి మండలంలో పోస్తున్న సిసి రోడ్ల బిల్లులను నిలుపుదల చేయాలని పట్టణం ప్రజలు ముక్తకంఠంతో అధికార యంత్రం గాని డిమాండ్ చేస్తున్నారు.కొందరు అధికార పార్టీ నాయకులే సిసి రోడ్ల నిర్మాణనికి శ్రీకారం చూడుతూ అధికారులకు ముడుపులు చెల్లిస్తూ కొనసాగిస్తున్నారని పెద్ద ఎత్తున మండలంలో ప్రసారాలు కొనసాగుతున్నాయి

## గ్రామాలలో దుబ్బ ఇసుకతో సిసి రోడ్ల నిర్మాణాలు

### నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చ్ 29 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం జనకిపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద 40 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుండి సిసి రోడ్ల నిర్మాణం నిమిత్తం ఎనిమిది సీసీ రోడ్లు మంజూరు కాగా ఆట్టి సీసీ రోడ్లను గ్రామపంచాయతీ అధికారులు పనులు నిర్వహించాల్సి ఉండగా కమిషన్ల కక్కుర్తి పడి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బినామీలకు అప్పజెప్పగా వారు సిసి రోడ్డను నాసిరకంగా పోయుడం జరిగింధి.గురువారం సిసి రహదారుల నిర్మాణాలను నాయకులు పరిశీలించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ వరదల్లో కొట్టుకొచ్చిన నాసిరకం ఇసుకను సీసీ రోడ్ల నిర్మాణంలో ఉపయోగించడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక ఏఈ కి తెలియజేసినప్పటికీ కూడా అతను పట్టించుకోలేదు 12 ఫీట్ల మూడు ఇంచులు పోయవలసిన సిసి రోడ్డుని 12 ఫీట్లు మాత్రమే పోయడం జరిగింది. ఏడు ఇంచుల మందం పోయవలసిన దానిని 6 ఇంచులు మాత్రమే పోయడం జరిగింది. అంతేకాకుండా రోడ్డు పోసిన తెల్లవారే రోడ్డు మొత్తం పగిలిపోవడం జరిగింది. రోడ్డు వేసిన మూడు రోజులకు కూడా నీటితో క్యూరింగ్ చేయటం లేదు. స్థానిక ప్రజలు ఇట్టి విషయాన్ని నిలదీయగా మీరు



ఏమన్నా ఏ ఈ ల డి ఈ డి ఈ ల అంటూ బినామీ కాంట్రాక్టర్ దుర్భాషలాడుతున్నాడు.ఇట్టి విషయంపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇట్టి విషయంపై కలెక్టర్ కి కలిసి మెమోరాండం సమర్పించి విజిలెన్స్ విచారణకు చేపట్టాలని తెలియజేస్తామని గ్రామ ప్రజలు చెప్పటం జరిగింది. ఇట్టి రోడ్ల విషయంలో నాసిరకంగా పనులు చేపట్టినటువంటి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ ఏఈ మరియు డి ఈ ల పై శాఖా పరమైన చర్యలకు ఆదేశించాలని కలెక్టర్ కి వినతి పత్రం సమర్పిస్తామని గ్రామ ప్రజలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నందిగమ రమేష్ నునే లక్ష్మణరావు పాల్గోనారు


## పేషెంట్లకు మెరుగైన చికిత్సలు అందించడంలో రాష్ట్రం లోనే ఆదర్శంగా మెదక్ జిల్లా...

మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 29,, (తెలంగాణ పత్రిక) :: మెదక్ జిల్లాలో వైద్య ప్రమాణాలు 24 గంటలు మెరుగు పరిచేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం తెల్లవారుజామున 1 %ఖుఎ% నుండి 3 %ఖుఎ% గంటల వరకు నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి, కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ వైద్యాన్ని పేదలకు అతి చేరువలోకి తెస్తూపటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏరియా ఆసుపత్రి లోని ఆత్యావసర చికిస్తా విబాగం ఇన్ పేషంట్ వార్డ్, ఔషధాలను నిలువ ఉంచిన డ్రగ్ స్టోర్ తదితర విభాగాలను పరిశీలించడం జరిగిందని మెదక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరు రాత్రి వేళలో కూడా ఆదర్శంగా ఉందని వైద్యాధికారులు సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటూ విధులను క్రమశిక్షణగా నిర్వహిస్తున్నారని చెప్పారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి, ,అలాగే రోగులతో మాట్లాడి వారికి రాత్రి వేళలో అందుతున్న సదుపాయాలు మరియు వారి ఆరోగ్యం గురించి ఆరా తీసినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిలో రాత్రి పుట అందుబాటులో ఉన్న వైదులు మరియు సేవలను పరిశీలిస్తుండగా సుమారు 2:00 %ఖుఎ% సమయంలో 108 వాహనంలో ఆవంచ గ్రామానికి చెందిన మహిళా



పురిటి నొప్పులతో రావడం జరిగిందని , అట్టి మహిళకు ఆసుపత్రి వైద్య సిబ్బంది తక్షణమే స్పందించి సాదారణ కాన్పు చేసి తల్లి బిడ్డలను సురక్షితంగా వుంచడం హర్షణీయమని కొనియాడారు. అదే విదంగా సుమారు ఉదయం 3 గంటల ప్రాంతంలో కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయగా ఆ సమయంలో కూడా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం చూసి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం లోనే మెదక్ జిల్లా వైద్య సేవలలో మొదటి స్తానంలో నిలబెటాడానికి వైద్యశాఖలోని అన్నీ విభాగాలు కృషి చేస్తున్నాయని ఇ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ మృతికి కారకులైన వారిని వెంటనే శిక్షించాలి



రాయికోడ్ తెలంగాణ పత్రిక/మార్చ్ 29వ తేదీ న అనుమాస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల రాయికోడ్ మండలం లోని రాయికోడ్ యాక్స్ రోడ్డులో పలువురు పాస్టర్లు మరియు స్థానిక యువకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు పలువురు పాస్టర్లు మాట్లాడుతూ క్రైస్తవులు అంటే ఎవరికి హాని చేసే వాళ్ళు కాదు క్రైస్తవులు అంటే నిత్యం దేశం కోసం రాష్టం కోసం దేశ నాయకుల కోసం ప్రార్ధనలు చేసేవారు క్రైస్తవులు ఎప్పటికి ఎవరికి హాని చేసేవాలు కారు అన్ని తెలియజేస్తూ శాంతి యుతంగా రాయికోడ్ యాక్స్ రోడ్డులో చీమ్నపూర్ లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి 2 నిమిషలు మౌనం పాటించడం జరిగింది వెంటనే అధికారులు విచారణ చేపట్టి పాస్టర్ మృతికి కారకులైన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టొద్దని పాస్టర్లు మరియు యువకులు తెలిప్యారు

## దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట తెలంగాణ పత్రిక మార్చి 29: దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించి గండుగులపల్లి సీతారామపురం గ్రామ పంచాయతీలలో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు అందించారు రెడ్యాలపాడు గ్రామంలో మాజీ యంపిపి సోయం ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ప్రస్తుత పరిస్థితిని గమనించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు అనంతరం ముష్టిబండ గ్రామంలో కుందుల ప్రభాకర్-పావని దంపతుల కుమారుడు ప్రణయ్ పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు అదే గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన దాంట్ల శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన ధైర్యంగా ఉండాలని సూచించారు ప్రభుత్వం పరంగా సహాయం అందిస్తామని భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్నిసందర్శించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్,



తల్లాడ, మార్చి 29 (తెలంగాణ పత్రిక)తల్లాడ పట్టణంలో కొత్తగూడెం రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని శనివారం సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా టీ బ్రేక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ మట్టా దయానంద్ పరామర్శ



వేంసూరు, మార్చి 29 (తెలంగాణ పత్రిక)వేంసూరు మండలం, దుళ్ళకొత్తూరు గ్రామం లో కీ.శే లు ఉప్పలపాటి సుబ్బయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొల్చారం మండలం ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు



తెలంగాణ పత్రిక/కొల్చారం/ మండల ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన వారు అప్పాజీపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పాషా వారు మాట్లాడుతూ మండల ప్రజలందరూ ఘనంగా ఉగాది పండగ ప్రతి ఒక్కరు జరుపుకోవాలని తెలిపారు..

## నూతనంగా ఎన్నికైన చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించిన సీపీఎం నాయకులు

చేర్యాల, మార్చి 29( తెలంగాణ పత్రిక): చేర్యాల కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్ష, కార్యదర్శులు గా ఎన్నికైన ఆరేళ్ల విరమల్లయ్య, తాటీకొండ ప్రణిత్ గార్లను సీపీఎం నాయకులు శాలువ కప్పి అభినందనలు తెలియజేశారు, అనంతరం వారు మాట్లాడుతు చేర్యాల కోర్టు అభివృదికి, పెద ప్రజలకు,బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్, శేట్టిపల్లి సత్తి రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, బద్దిపడకే కృష్ణారెడ్డి ఆలేట యాదగిరి, దాసరి ప్రశాంత్,చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరు రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు, తదితులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ స్థాపన దినోత్సవం శుభాకాంక్షలు. తెలియజేసిన కనుకుంట్ల కుమార్ టిడిపి రాష్ట్ర నాయకులు




కొత్తగూడెం ఆర్సి మార్చ్ 29 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:- దేశ రాజకీయలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర అన్ని ఇది కేవలం అధికారం కోసం పుట్టిన పార్టీ కాదని. టీడీపీ రాష్ట్ర నాయకులు. కనుకుంట్ల. కుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం కొత్తగూడెం లోని. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు. మాజీ ముఖ్యమంత్రివర్యులు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనుకుంట్ల కుమార్ మాట్లాడుతూ తెలుగు నాట అతి పెద్ద సామాజిక విప్లవానికి నాంది,నాలుగు గోడల మధ్య కే పరిమితమైన రాజకీయం టీడీపీ ఆవిర్భావం తో సామాన్యుని ముంగిటికి చేరిందని మద్రాసి పరదలా మాటున మాగిపోతున్న తెలుగు జాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ వెలుగును ప్రసాదించారాని,చంద్రబాబు హయాంలో ఆ వెలుగును విశ్వవ్యాప్తం అయిందని నారా. లోకేష్ ఆ వెలుగు మస్కబారకుండా మరింత వన్నెతెస్తున్నారని అన్నారు, అనంతరం టిడిపి సీనియర్ నేత. రాజయ్య గౌడ్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో,టీడీపీ నేతలు, కోటయ్య,ఎండీ. అక్బర్ పాషా,పసలశ్రీను,విజయ్, కిరణ్ కోటేశ్వరరావు,ఉదయ్ జావేద్ తదితరులు,పాల్కొన్నరు.

# “విశ్వావసు”లో విజయాలు సిద్ధించాలి!

### - జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు.

### - మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు.



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 29 (తెలంగాణ పత్రిక ): తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా “విశ్వావసు”లో విజయాలు సిద్ధించాలని... సిద్దిపేట జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరిశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ... ఈ ఉగాది మీ కష్టాలకు ముగింపు మీ విజయాలకు ఆరంభం కావాలని... తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ విశ్వా వసు నా విశ్వం అంత ఆనందం తో విరిజిల్లాలని ఆకాంక్షించారు. విశ్వా వసు అంటే విశ్వాసం, నమ్మకమని అదిశగా ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ప్రభుత్వాలు నిలుపుకోవాలన్నారు. ఈ సంవత్సరం అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని తెలిపారు. గత పదేళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాదించి పురోగమనంలోకి వచ్చిందని.. ఈ పదిహేను నెలల్లో ప్రజా సంక్షేమ రాష్ట్ర అభివృద్ధి పేరు ప్రతిష్టలు తిరుగోమానంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కెసిఆర్ గారి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో ఈ మండు టెండల్లో చెరువులు, చెక్ డ్యామ్ లు మత్తళ్ల దుంకుతున్నాయని.. కొంత ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం ధోరణితో సాగు నీటి ఇబ్బందులు తలెత్తి రైతులు ఆందోళన చెందుతున్నరన్నారు. ఈ యేడాది వర్షాలు సమృద్ధిగా కురువాలని, రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు. అన్నింటా శుభం జరగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉగాది సంబురాలు



గజ్వేల్ టౌన్, మార్చి 29,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశా లో శనివారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేష్ అధ్యక్షత వహించి విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపి, ఉ గాది పండుగ ప్రాధాన్యత గురించి వివరించారు.తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ ఆర్.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో షడ్రుచులు లాగా కష్టసుఖాలను కూడా సమంగా పంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ వస్త్రధారణ పోటీలను నిర్వహించగా విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా సాంప్రదాయ వస్త్రాలతో హాజరై తెలుగువారి కట్టుబొట్టు,సంస్కృతి,ఆచార వ్యవహారాలన్నీ వారి ఆహార్యంతో తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కెప్టెన్ భవాని, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ మహేందర్ రెడ్డి,డాక్టర్ అలివేలు, డాక్టర్ మహేందర్,డాక్టర్ విజయ్ భాస్కర్ రెడ్డి,డాక్టర్ రామచంద్రం, డాక్టర్ వెంకటేశ్వర్లు,డాక్టర్ పెద్దిరాజు,డాక్టర్ అమల దేవి, మార్కండేయ,డాక్టర్ జ్యోతి,శివ, పద్మ,భావన,శ్రీధర్,వెంకట రమణ, చాంద్ పాషా,సాయి రమేష్, మంజుల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2 నుండి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పాదయాత్ర మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



చిన్నకోడూరు, మార్చి 29, (తెలంగాణ పత్రిక):రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్షంగా గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నా ఆరు గ్యారంటీలు, అభివృద్ధినీ ప్రజలకు వివరిస్తూ అబద్దాల తో ప్రభుత్వన్ని బాధానం చేస్తున్న ప్రతిపక్షాల కుట్రలను చేదించి నిజ నిజాలను ప్రజలకు వివరిస్తూ గ్రామ స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలనే సంకల్పంతో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ఏప్రిల్ 2న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గలలో, మండల కేంద్రాలలో, గ్రామ స్థాయిలో నిర్వహించే పాదయాత్ర గురుంచి నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరీకృష్ణ ఆధ్వర్యంలో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 2న మొదలయ్యే పాదయాత్రలో ప్రతి కార్యకర్త నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎన్ఎస్యూఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ అనుభంద సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు సందబోయిన పర్షరం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, నాయకులు, నముండ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## శని అమావాస్య సందర్భంగా శనీశ్వరునికి ప్రత్యేక పూజలు



కౌడిపల్లి తెలంగాణ పత్రిక మార్చి 29 :మీన రాశి యందు ఆరుగ్రహాల కూటమి కలిసి ఉండటం వలన అన్ని రాశుల వారికి దోషం ఉన్నందున కౌడిపల్లి మండలంలోని వెల్మకన్న గ్రామంలో 9 ఫీట్ల శనీశ్వర దేవాలయం నందు శని అమావాస్య సందర్భంగా దోష నివారణ పూజలు నిర్వహించారు. మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేష్ శని దోష నివారణ పూజ కార్యక్రమంలో పాల్గొని శనీశ్వరునికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉమాశంకర్ శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆదివారం నుంచి జరిగే శ్రీ రాయగిరి వెంకటేశ్వర స్వామి జాతర కరపత్రాన్ని జాయింట్ కలెక్టర్ నాగేష్ కు అందిస్తూ ఆహ్వానించిన మాజీ సర్పంచ్ రాజేందర్, అర్చకులు మా శంకర్ శర్మ ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## ఐదు కేజీల గంజాయిని పట్టుకున్న ఎస్సై రాజ్ కుమార్



పినపాక, మార్చి 29(తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం హనుమాన్ టెంపుల్,అటవీ శాఖ అర్బన్ పార్క్ వద్ద గంజాయి విక్రయిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చేసి బైక్,తో పాటు ఐదు కేజీల గంజాయి నీ పట్టుకున్న ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజకుమార్ సిబ్బంది

## సిగ్నల్స్ ఉన్న పట్టించుకోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు వ్యవస్థ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 29 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టౌన్ లో సిగ్నల్స్ రన్నింగ్ లో ఉన్న పట్టించుకోని పోలీసు వ్యవస్థ ట్రాఫిక్ లో నిలిచిపోయిన వాహనా దారులు అలాగే అత్యవసర వ్యవస్థలో పనిచేస్తున్న అంబులెన్స్ కూడా దారి ఇవని వాహనదారులు ఈ సమయంలో చంటి ప్రసాద్ అనే వ్యక్తి మానవత్వం చాటుకొని ట్రాఫిక్ క్లియర్ చేసి అంబులెన్స్ కు పోస్ట్ ఆఫీస్ సర్కిల్ లోదారిచూపించి ట్రాఫిక్ ను క్లియర్ చేశాడు ఈ సమ ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు తమ కెమెరాలతో క్లిక్కుమనిపించారు

## రాయికోడ్ మండలం ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు



తెలంగాణ పత్రిక/ మార్చ్ 29రాయికోడ్/ మండల ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన శ్రీ వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ ( సతీష్) వారు మాట్లాడుతూ మండల ప్రజలందరూ ఘనంగా ఉగాది పండగ ప్రతి ఒక్కరు జరుపుకోవాలని తెలిపారు

## జహీరాబాద్ డాక్టర్ఆర్ఎల్ఆర్ స్కూల్ పిల్లలు క్రమశిక్షణకు మారుపేరు: !కన్నోళ్ళు దేవుళ్ళు.!



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(మార్చ్ 29) అమ్మ చెప్పే మాట నాన్న చూపే బాట ఈ చిన్ని బ్రతుకులో అగునోయ్ కంచుకోట అమ్మ తీయని ఊట మదిని దోచే పాట జాలువారును ఇంట శుభములు ఆమె నోట నాన్న మమతల మూట వారే లేని పూట గడవదు క్షణమైనా మనసున హైరానా మాహిలో కన్నవారు మదిలో మిన్నవారు వారికి సాటెవ్వరు ఎవరు లేనేలేరు కసింత ప్రేమతో పలకరిస్తే చాలు ఘానమైన మనసుతో ఆదరిస్తే మేలు కన్నోళ్ళు దేవుళ్ళు తెరువు గుండె లోగిళ్ళు జన్మ దాతలు వారు మార్చుకోని తీరు దాడువై పవన్ కుమార్ జహీరాబాద్ తాలూకా సంగారెడ్డి జిల్లా

## బర్దిపూర్ దత్త క్షేత్రాన్ని రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ సందర్శించి, శనైశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు

జహీరాబాద్ (తెలంగాణ పత్రిక) మార్చ్ 29 ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ దత్త క్షేత్రాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సందర్శించి, శనైశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సంగారెడ్డి జిల్లా ఝరాసంఘం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో ఉన్న దత్తగిరి ఆశ్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శని అమావాస్య రావడంతో శని యజ్ఞం, పూర్ణాహుతి నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, తోపాటు ఝరాసంఘం మండల అధ్యక్షులు హనుమంతరావు పటేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమ గౌడ్ వినయ్ గౌడ్ పాల్గొన్నారు



## బీదవాని గుండెల్లో దిగులు దులుపే

# "ఉగాది" ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 29 (తెలంగాణ పత్రిక): తెలంగాణ అస్తిత్వం ఉగాది పండుగను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీ సిద్ధిపేటలో శనివారం 'ఉగాది శ్రీ విశ్వావసు నామ వసంతం' చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం, ఉగాది చిత్రాలను చిత్రించి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికి శ్రీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిజేస్తూ, పండుగలు సంస్కృతి సహజీవన శోభనుపెంచి సమాజాలను కళావంతం చేస్తాయని అన్నారు. ప్రకృతి పరవశించి బీదవాని గుండెల్లో దిగులు దులుపే విశ్వావసు నామ సంవత్సరం "ఉగాది" పర్వదినం' వికారాలను తరుమ షడ్రుచుల పచ్చడి, నవధాన్యాలను ప్రకృతి ద్వారా మనకు కానుకగా తెచ్చే. పంచాంగ శ్రవణంతో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళి కలను సిద్ధం చేసుకొనే విదంగా జాగృత పరుస్తున్నారు. "ఆగ మాగమై మూగ బోకు" కోకిల గానంలా దూసుకపో" ఆశయసాధనే ఉగాది మనకు" ప్రపంచ నలువైపులా ఆరోగ్యం శాంతి భద్రతలు ఆనందాలు వెల్లివిరియాలని, కోట్ల గుండెల అమూల్య ఐకమత్య ఖజానా నాతెలంగాణ అస్తిత్వం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిహో అన్ని మతాల ఐకమత్యం, సంస్కృతి సంప్రదాయాలను రక్షిస్తూ ప్రజా సంక్షేమ పథకాల అమలు భారతావనికి కనువిప్పు కలగాలని విశ్వావసు నామ ఉగాది అందరి జీవి తాల్లో సుఖ సంతోషాలు ఐక్యతకు




నాంది పలకాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, ఎండి రహీం నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుంహో అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, మహ్మద్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖురాన్ పఠనం పూర్తి చేసినవారికి ఘనంగా సన్మానించిన జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు మహమ్మద్ ఖదీర్ అహ్మద్ ( కేకే )



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 29)నియోజకవర్గ పట్టణ కేంద్రంలో గల భారత్ నగర్ ( తమ్మడ్ పల్లి )లో గత 26 రోజులుగా రంజాన్ మాసం ప్రారంభ మైన నాటి నుంచి శుక్రవారం రాత్రి వరకు కాలనీ పరిధిలోని వార్డులో మజీద్ లో పవిత్ర రంజాన్ మాసాన్ని ఘనంగా పురస్కరించుకోవడమే కాకుండా ప్రతిరోజు అనంతరం ఈషా నమాజ్ రోజుకు ఒక పర పఠనం చేసి ఖురాన్ పూర్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు మహమ్మద్ ఖదీర్ అహ్మద్ (కేకే ) ఆధ్వర్యంలో మస్జిద్ ఇమామ్ మౌలానాలకు శాలువా పూలమాలవు కప్పి ఘనంగా సత్కరించారు భారత్ నగర్ కాలనీకి ఎన్నో సేవలు అందించి కాలనీ వాసుల కష్టసుఖాలు అందు బాటులో ఉండి సేవలందించిన ఘనత మహమ్మద్ ఖదీర్ అహ్మద్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఇమామ్ అంకితభావంతో రోజువారి ఖురాన్ పట్టణంలో చేసే ముస్లింలకు ముక్తి వైపు నడిపించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ భారత్ నగర్ కాలనీ వాసుల యోగక్షేమాలు గురించి దేవుడితో నిరంతరం ప్రార్థన చేయాలని కోరారు

## నేడు సిద్దిపేట బ్రాహ్మణ

# పరిషత్ లో "ఉగాది ఉత్సవం"

**- విశ్వావసు నామ పంచాంగ శ్రవణం.- ఉగాది కవి సమ్మే ళనంకవులకు, కవయిత్రులకుప్రముఖులకు సన్మానం.- హాజరు కానున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు- సిద్దిపేట ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చిన నిర్వహణ కమిటీ.**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి , మార్చి 29 (తెలంగాణ పత్రిక): విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకొని సిద్దిపేట పట్టణం కోటిలింగాల గుడి వెనక ఉన్న బ్రాహ్మణ పరిషత్ సంక్షేమ సదనం భవనంలో "ఉగాది ఉగాది ఉత్సవం " జరుగుతుందని ఉత్సవ నిర్వాహక కమిటీ ప్రతినిధులు తెలిపారు. శనివారం బ్రాహ్మణ పరిషత్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉగాది ఆదివారం రోజున సాయంత్రం ప్రాంరంభం అయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిధిగా హాజరు అవుతారని తెలిపారు. 4:30 కి బ్రాహ్మణ పరిషత్ భవనంలో ఉగాది కవిసమ్మేళనం ప్రారంభం అవుతుందని తెలిపారు. సిద్దిపేటకు చెందిన కవులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. 6:30 కి పంచాంగ శ్రవణం ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రముఖ గేయ రామాయణ గాధ కథకులు బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహ రామశర్మ పంచాంగ శ్రవణం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేటకు చెందిన వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులకు సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ మంజుల రాజనర్సు, మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొంటారని తెలిపారు. సిద్దిపేటలో 40 ఏండ్ల క్రితం మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ దేశంలోనే మొట్టమొదటి బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని ప్రభుత్వ నిధులతో నిర్మింప జేశారని తెలిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సుమారు కోటి రూపాయల నిధులతో పరిషత్ భవనాన్ని ఆధునీకరింపజేశారని తెలిపారు. హరీష్ రావు సూచన మేరకు పరిషత్ భవనంలో ఉగాది ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని... సిద్దిపేట పట్టణ ప్రజలు ఈ ఉత్సవానికి హాజరుకావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వేలేటి రాధాకృష్ణ శర్మ, మంగు హరిహరావు, దూస కంటి సత్యనారాయణ, వేలేటి భాస్కర శర్మ, కలకుంట్ల వెంకట నరసింహా చార్యులు, కలకుంట్ల రంగాచార్యులు, కలకుంట్ల శేషు కుమార్, జక్కాసపురం నాగరాజు శర్మ, బ్రంహోభట్ల నాగరాజు శర్మ, నాగరాజు శర్మ, శనగల శేఖర్ శర్మ, ఒడితెల రమేష్, శాస్త్రుల విజయ్ కుమార్, గండికోట రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిద్రలో... నిఘానేత్రాలు..!?

దుబ్బాక ప్రతినిధి, మార్చి29(తెలంగాణ పత్రిక): ఎక్కడ ఏం జరిగినా చీమ చీటుక్కుమన్న.. సీసీ కెమెరాలు ఉంటే ఇట్టే తెలిసిపోతుంది కానీ దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామంలో ఉన్న సిసి కెమెరాలు మాత్రం దాదాపు రెండు సంవత్సరాల నుండి పనిచేయడం లేదు సీసీ కెమెరాలపై తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం.... నేటి ఆధునిక కాలంలో గ్రామాలలో,జన సంచారం ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఉంటే "ఒక్క కెమెరా 100 మంది పోలీస్" లతో సమానం అన్నట్టుగా పోలీస్ శాఖ వారు అవగాహన కల్పిస్తుంటారు.రాజక్కపేట, మధిర గ్రామం ఎల్లాపూర్ మొత్తం జనాభా 2312, పది వార్డులు ఉన్న ఈ గ్రామంలో 2018 సంవత్సరంలో కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో 12 సీసీ కెమెరాలను రాజక్కపేట గ్రామంలో అమర్చారు. దాదాపు రెండు సంవత్సరాల నుండి నిఘా...నేత్రాలు పూర్తిగా నిద్రలో ఉన్నాయి. నేటి వరకు వాటిని ఎవ్వరుకుడా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దాదాపు రెండు సంవత్సరాల నుండి నిఘా నేత్రాలు పని చెయ్యకపోవడం, అధికారులు చూడకపోవడమే దీనికి కారణమా అని ప్రజలు వాపోతున్నారు. ఇక్కడ ఎం జరిగినా ఎవ్వరికీ



తెలియదు. ఈ మధిర గ్రామంలో ఒక్క సీసీ కెమెరా అమర్చిన...నాథుడే లేదని ఈ గ్రామం అంటే ఇంత నిర్లక్ష్యమా అంటూ ప్రజలు ఆచ్చర్యపోతున్నారు. ఈ నెల 25 న గ్రామానికి చెందిన ఓ రైతు ఎద్దును దొంగలు దొంగిలించారు. నిఘా నేత్రాలు లేకపోవడం వల్ల ఇలాంటి దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి గ్రామంలో నూతన సీసీ కెమెరాలను ఏర్పాటు చెయ్యాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు, ప్రజాప్రతి నిధులు ఇంక ఎవరైనా స్పందిస్తారో వేచి చూడాలి.

## బర్దిపూర్ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు



సంగారెడ్డి జిల్లా, మార్చి 29,(తెలంగాణ పత్రిక ) సంగారెడ్డి జిల్లా, బర్దిపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖా మణి శ్రీ అవధూతగిరి మహారాజ్ పీఠాధిపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ శనేశ్వర శని త్రయోదశిని పురస్కరించుకొని తన కుమార్తె పులిమామిడి మాధవి జన్మదిన సందర్బంగా శ్రీ దత్తగిరి ఆశ్రమాన్ని సందర్శించి శనేశ్వర స్వామికి ప్రత్యేక తైలాభిషేకము మరియు అర్చన కార్యక్రమము తన కుటుంబ సమేతంగా నిర్వహించారు. తదుపరి శివాలయంలో శివునికి అభిషేకం, అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి పులిమామిడి రాజు మాట్లాడుతూ ఈ దత్తగిరి ఆశ్రమం ముంబై హైవే 65, జహీరాబాద్ పట్టణానికి అతిసమీపంలో ఉందని, ఇట్టి ఆశ్రమం మహా అద్భుతమైనదని, శక్తివంతమైనదని, దైవచింతనకు ఈ ఆశ్రమం దోహదపడుతుందని, రానున్న రోజులలో ఈ ఆశ్రమం మహా ప్రసిద్ధి చెందుతుందని, మహా పుణ్యక్షేత్రంగా మారుతుందని, ఇక్కడ దత్తగిరి మహారాజ్ దిగంబర స్వామి ఇక్కడకు విచ్చేసి, తన మేధాత్తప శక్తితో ఆ దత్తాత్రేయుని దైవంశాన్ని ఇక్కడ ప్రతిష్ఠించడం జరిగిందని, శ్రీ దత్తగిరి మహారాజ్ వారి ఆధ్వర్యంలో ఈ ఆశ్రమం స్థాపించబడిందని వారు తెలియజేశారు. దత్తగిరి మహారాజ్ ఇక్కడ ఐదు వృక్షాలను స్థాపించి ఎంతో మహా తపస్సును చేసి చివరకు ఇక్కడే జింద సమాధి అయ్యారని, ఇక్కడికి విచ్చేసిన భక్తులకు ఆ దత్తాత్రేయ స్వామి అంశతో తాము కోరుకునే కోరికలు నెరవేరుతాయని పులిమామిడి రాజు అన్నారు. తదుపరి అవధూత ఐన అమ్మగారికి, అప్పగారికి, పాదాభిషేకం తన సతీమణి పులిమామిడి మమతతో కలిసి నిర్వహించారు. శనివారం నాడు ఇక్కడికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఆ శనీశ్వరునికి తైలాభిషేకం నిర్వహించారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి దత్తగిరి అవధూత గిరి మహారాజ్, రిత్వికులు, పి.ఎం. ఆర్ యువసేన నాయకులు మరియు తాలెల్మ రాము, మనోజ్, అఖిల్, నరేష్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



గజ్వేల్ టౌన్, మార్చి 29, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద శనివారం అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకులు దోమకొండ సురేందర్, సతీష్, కుటుంబ సభ్యుల సౌజన్యంతో దాదాపు 300 మందికి అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించి పలువురు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీ శ్రీనివాస హాస్పిటల్ డాక్టర్ మంజుల, శ్రీధర్ హాజరయ్యారు. అనంతరం శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్నీ సంతోష్, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అందరికీ ముందుగా ఉగాది శ్రీవిశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అన్నదానం మహాదానమని అమావాస్య నాడు అన్నదానం చేస్తే పితృదేవతలకు శాంతి కలుగుతుందని అమావాస్య రోజున అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేరుకొన్నారు. గజ్వేల్ లో ప్రారంభించిన అమావాస్య అన్నదానం కార్యక్రమాన్ని చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అమావాస్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దాదాపు ఐదు సంవత్సరాలుగా ప్రతి అమావాస్య రోజున దాతల సహకారంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కీర్తిశేషులు దోమకొండ రమణయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు, కుటుంబ సభ్యుల సౌజన్యంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలి...

మెదక్ జిల్లా ప్రతినిధి,, మార్చ్ 29,,(తెలంగాణ పత్రిక)::మెదక్ జిల్లా నర్సాపూర్ పరిధిలోనిసెక్టార్ రెడ్డిపల్లి నారాయణపూర్ సెక్టార్అంగన్వాడీ టీచర్ల తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నర్సాపూర్ సిడిపిఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు బాలింతలు పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆట పాటల ప్రీస్కూల్ విద్యాబోధన చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేసే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి టీచర్లు ప్రతిరోజు ఆన్లైన్ వర్క్ పూర్తి చేయాలన్నారు. ఆన్లైన్ సమస్యలు ఉంటే సూపర్వైజర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.బాల్యవివాహాలు చిన్న పిల్లల దత్తత గురించి ప్రతి గ్రామంలో



అవగాహన కల్పించాలని ప్రతి టీచర్ యొక్క బాధ్యత అని తెలిపారు. రెడ్డిపల్లి సూపర్వైజర్ సరళ నారాయణపూర్ సూపర్వైజర్ లక్ష్మీనరసమ్మ మేడం మరియు నర్సాపూర్ సూపర్వైజర్ కవిత టీచర్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, డ్రగ్స్ అంశాలపై అవగాహన కల్పించాలి.

### - సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ






దుబ్బాక ప్రతినిధి, మార్చి29(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం లోని రాయపోల్, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్లను శనివారం జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సందర్శించి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డు, రైటర్ గదిని పరిశీలించారు. ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకొని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐ లకు సూచించారు. ప్రజల రక్షనే ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్నలను పొందాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి, నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. వీపీఓలకు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని విసేబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని అన్నారు. పాత నేరస్తులైన కేడీలు, డీసీలు, సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేస్తూ నిఘా ఉంచాలన్నారు. పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సమయం దొరికినప్పుడల్లా వాకింగ్, రన్నింగ్, యోగ చేస్తుండాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి త్వరగా వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్, ఇసుక, జూదం పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. రాయపోల్ పోలీస్ స్టేషన్ లో రికార్డ్స్, సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు. డ్రగ్స్ ప్రభావం, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ వద్ద ఆర్అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సీఐ లతీఫ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్, పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, సీసీ నితిన్ పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యకు నిధులు కేటాయించాలి.... సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారికి పీఆర్టీయూ వినతి పత్రం

నంగునూరు, మార్చి 29 (తెలంగాణ పత్రిక):ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్య కోసం నిధులు కేటాయించాలని పిఆర్టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర శర్మ కోరారు. శనివారం సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి నాణ్యమైన విద్య అందించడానికి ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్య ఏర్పాటు చేయాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ పేరుతో చిన్న పిల్లలను గ్రామాల నుంచి పదుల కిలోమీటర్ల దూరం తరలిస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ సెక్షన్ పూర్వ ప్రాథమిక విద్యకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తే తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తారని చెప్పారు.దీనివల్ల చిన్నారులకు రక్షణ కూడా లభిస్తుందన్నారు. జిల్లాలో ఇటీవల కొన్ని ప్రాథమిక పాఠశాలలకు మాత్రమే ప్రీ ప్రైమరీ గ్రాంట్ మంజూరు అయిందని, సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ సెక్షన్ ఉండే విధంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని పాఠశాలలు, ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు 2025 ఏప్రిల్ వరకు నిధులు కేటాయించి మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామాజిక ఆర్థిక సమగ్ర సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయాలన్నారు. గత ఏడాది పదవ తరగతి మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి వెంటనే పారితోషికం జమ అయ్యేట్లు చూడాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో జరిగిన పనులకు త్వరితగతిన రికార్డులు పూర్తి చేసి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## మండలం ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు -కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి పటేల్



తెలంగాణ పత్రిక/రాయికోడ్/ మండల ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మండల సీనియర్ నాయకులు రాయిపల్లి గ్రామ రవి పటేల్ మాట్లాడుతూ రాయికోడ్ మండల వివిధ గ్రామాల ప్రజలందరూ ఘనంగా ఉగాది పండగ ప్రతి ఒక్కరు జరుపుకోవాలని తెలిపారు

## వెల్దుర్తి మండలం లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించిన తాసిల్దార్ కృష్ణ ,ఎస్సై రాజు,




వెల్దుర్తి మార్చ్ 29 తెలంగాణ పత్రిక వెల్దుర్తి మండలం శేరిల్లా గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ, ఎస్సై రాజు, పంచాయతీ ఈవో బలరాం రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ఎస్సీ దళితవాడలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు రెండు గ్లాసుల విధానాన్ని రూపుమాపాలని, కులం పేరుతో దూషించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రజలకు అవగాహన కల్పించారు. అన్ని కులాలు మతాలు సమానంగా కలిసిమెలిసి ఉండాలని ప్రజలకు సూచించారుఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ప్రజారోగ్యానికి పటిష్ట చర్యలు:కలెక్టర్



నర్సాపూర్ ప్రతినిధి మార్చ్: 29 (తెలంగాణ దినపత్రిక) నర్సాపూర్ ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ వైద్యానికి పేదలకు అతి చేరువలో ఉంటు పటిష్ట చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.శనివారం తెల్లవారుజామున 1నుండి3 గంటల ప్రాంతంలో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని అత్యవసర చికిత్స విభాగం ఇన్ పేషెంట్ వార్డ్, ఔషధాలను నిల్వ ఉంచిన డ్రగ్ స్టోర్ విభాగాలను పరిశీలించారు.మెదక్ జిల్లాలో వైద్య ప్రమాణాలు 24 గంటలు వైద్య సేవలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరు రాత్రి వేళలో కూడా ఆదర్శంగా ఉందని,సిబ్బంది అందుబాటులో ఉంటూ విధులను క్రమశిక్షణగా నిర్వహిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే రోగులతో మాట్లాడి వారికి రాత్రి వేళలో అందుతున్న సదుపాయాలు,వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు.రాత్రివేళ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఆవంచ గ్రామానికి చెందిన మహిళా పురిటి నొప్పులతో రావడం జరిగిందని,తక్షణమే ఆసుపత్రి సిబ్బంది స్పందించి సాధారణ కాన్పు చేసి తల్లి బిడ్డను సురక్షితంగా ఉంచడం హర్షనీయమని కొనియాడారు. రాష్ట్రంలోనే మెదక్ జిల్లా వైద్య సేవలను మొదటి స్థానంలో నిలబెట్టడానికి వైద్యశాఖలో అన్ని విభాగాలు కృషి చేస్తున్నాయని కలెక్టర్ తెలియపరిచారు.కలెక్టర్ వెంట వైద్యాధికారులు,వైద్య సిబ్బంది ఉన్నారు.

## నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిది నర్సాపూర్ ఎమ్మెల్యే

నర్సాపూర్ ప్రతినిధి మార్చ్:29(తెలంగాణ దినపత్రిక)తిమ్మాపూర్ గ్రామానికి చెందిన %జూ%. శ్రవణ్ కు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో హాస్పిటల్ నిమిత్తం ఖర్చుల కొరకు 30000 రూపాయల చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో సారరామ గౌడ్ ఎల్లమయ్య మహిపాల్ రెడ్డిఅమరసింగ్ సాయ గౌడ్ ప్రవీణ్ కుమార్ పూల నవీన్ సందీప్ ప్రతాప్ గౌడ్ రాజు నాయక్ క ఆంజనేయులు మండల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## అంగడి కిష్టపూర్ గ్రామంలో కోటి తలంబ్రాల దీక్ష



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 29,(తెలంగాణ పత్రిక):భద్రాచల సీతారాముల కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ,గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ.అందులో భాగంగా శనివారం మర్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ గ్రామానికి తలంబ్రాలు,కళాశాలు తీసుకొస్తున్న సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు కు గ్రామస్థులు స్వాగతం పలికారు. అనంతరం శివాలయం వద్ద భక్తులు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు.వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి,భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా శివాలయం అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రామకోటి రామరాజు చేస్తున్న నిర్వీరామ ఆధ్యాత్మిక సేవలు అమోఘం అని మా గ్రామానికి రెండోసారి తలంబ్రాలు తీసుకురావడం అదృష్టం అన్నారు. భక్తులుమాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఒలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్, నారెడ్డి వెంకట్ రెడ్డి,మైపాల్, అర్చకులు వెంకట్ నర్సింహా శర్మ, వీరేశం, రాపోలు నాగరాజు గౌడ్,రాపోలు సుదర్శన్ గౌడ్, రాపోలు రాము గౌడ్,తోట సత్యం, మన్నే ఆంజనేయులు,సాయి కుమార్ గౌడ్,భక్తులు పాల్గొన్నారు.

## జిల్లాలో "డ్రగ్స్" సరఫరా, వినియోగాన్ని అంతం చెయ్యాలి

### జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్






సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 29 (తెలంగాణ పత్రిక): ల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని అంతం చెయ్యడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు . శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగ నివారణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని అంతం చెయ్యాలని ముఖ్యంగా ఏక్కడినుండి రవాణా అవుతుందో నిఘా పెట్టాలని, సోషల్ మీడియాలో డ్రగ్స్ అవేర్నెస్ వీడియోలు, పోటోలలతో ప్రచారం చెయ్యాలని, విద్యాసంస్థలలో డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన, డ్రాపౌట్ విద్యార్థులు మరియు ఇతరులు కాని డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలిస్ అధికారులకు తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, పిల్లల ప్రవర్తన లో తెడా వచ్చిన వారిని జిల్లా ఆసుపత్రి లో డి-అడిక్షన్ సెంటర్ కి పంపించాలని సూచించారు. ఆర్టీసి కండక్టర్ మరియు డ్రైవర్ లకు సైతం డ్రగ్స్ రవాణా జరగకుండా బస్సు లో గుర్తించే చర్యల గూర్చి పోలిస్ అధికారులు శిక్షణ ఇవ్వాలని జిల్లాలో బయటి ప్రాంతాల నుండి మత్తుపదార్థాల తరలింపు జరగకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ రహదారుల వెంబడి అనధికారిక డివైడర్ కటింగ్స్ లను ముసి వెయ్యాలని అలాగే ఇతర గ్రామాల నుండి రహదారి కలిసే ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని మరియు రోడ్ వెంబడి చెట్ల ఎల్లపుడూ పచ్చగా ఉండేలా చెయ్యాలని హెచ్ కె ఆర్ అధికారులకు తెలిపారు. రహదారుల వెంబడి డ్రంక్ అండ్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ లపై అధికారులు కఠినంగా వ్యవహరించడం మాత్రమే కాకుండా, కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని 2విలర్ నడిపే ప్రతీ ఒక్కరూ హెల్మెట్ దరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్టీసీ, పోలిస్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు జారీ చేసిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సుభాష్ చంద్రబోస్, ఆర్ అండ్ బి డీఈ వెంకటేశ్వర్, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, బి డబ్ల్యు లక్ష్మీకాంత్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, కలక్టరేట్ ఏ ఓ అబ్దుల్ రహమాన్, నేషనల్ హైవే, జిజిఎచ్ సూపరిండెంట్ శాంతి, ఆర్టీసీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజు శర్మ విశేష సేవలు అందించారు

### - సిద్దిపేట డిపిఆర్ఓ రవికుమార్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 29 (తెలంగాణ పత్రిక): సమాచార పౌర సంబంధాల శాఖలో దాదాపు 32 సంవత్సరాలు పబ్లిసిటీ అసిస్టెంట్ గా, ఆడియో విజువల్స్ సూపర్వైజర్ గా నాగరాజు శర్మ విశేష సేవలు అందించారని డిపిఆర్ఓ రవికుమార్ అన్నారు. శనివారం డిపిఆర్ఓ సిద్దిపేట కార్యాలయంలో ఏవీఎస్( ఆడియో విజువల్ సూపర్వైజర్)గా విధులు విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న నాగరాజు శర్మ పదవి విరమణ కార్యక్రమం కలెక్టరేట్ లోని డిపిఆర్ఓ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఏవీఎస్ నాగరాజు శర్మను డిపిఆర్ఓ మరియు సమాచార ఇంజనీరింగ్ కార్యాలయ అధికారులు సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ రవికుమార్ మాట్లాడుతూ నాగరాజు శర్మ సమాచార పౌర సంబంధాల శాఖలో దాదాపు 32 సంవత్సరాలు పబ్లిసిటీ అసిస్టెంట్ గా, ఆడియో విజువల్స్ సూపర్వైజర్ గా విశేష సేవలు అందించి జిల్లా కలెక్టర్ల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం వరకు ఫోటోగ్రాఫర్ గా సేవలందించి మెప్పు పొందారని అన్నారు. ఉద్యోగి జీవితంలో పదవి విరమణ సహజమని భావి భవిష్యత్తు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ భూపాల్ రెడ్డి, రిటైర్డ్ డిపిఆర్ఓ శాంతి కుమార్, సమాచార శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుపతి నాయక్, రిటైర్డ్ ఏవీఎస్ కిషోర్ బాబు, నిజామాబాద్ ఏవీఎస్ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది రాములు, మల్లికార్జున్, నీరజ, రేణుక, స్వామి చరణ్,సైదులు, మహేష్, భావోద్దీన్, కుమార్, రామస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ మాదిగ లకు మంత్రి పదవి ఇవ్వాలి

రామాయంపేట మార్చి 29 (తెలంగాణ పత్రిక)మెదక్ జిల్లా రామాయంపేట తెలంగాణ రాష్ట్ర మాదిగ జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షులు కర్రె రమేష్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ పచ్చజెండా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే కాబట్టి వచ్చే నెల ఏప్రిల్ మాసంలో తేది: 3న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం ఉన్నందున కొత్త మంత్రివర్గంలోనీ ఎస్సీ (%బాజ%) మాదిగలకు మంత్రిపదవి ఇవ్వాలని మెదక్ జిల్లా మాదిగ జేఏసీ తరుపున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ,, శ్రీ, ఎనుముల రేవంత్ రెడ్డి గారిని మరియు గౌరవనీయులు పిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారిని కోరుతున్నాము. మెదక్ జిల్లా మాదిగ జేఏసీ జిల్లా ప్రజల తరుపున , మాదిగ విద్యార్ధి సంఘాల తరుపున మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.ఎందుకంటే గతంలో ఎంపి స్థానాల్లో చట్టా సభల్లో మాదిగలకు సముచిత స్థానం కల్పించలేదు గనుక ఎప్పటికైనా మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని కల్పిస్తారని కోరుకుంటున్నాము. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం ఉండే అవకాశం ఉన్నందున మంత్రివర్గ విస్తరణ నియామకాల్లో ఎస్సీ మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని కోరుతూ ఎస్సీ వర్గీకరణ మాదిగల 30యేండ్ల పోరాటం, మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఈ ఎస్సీ వర్గీకరణ మాదిగ బిడ్డల మరణం వృధా కలేదు అమరులకు జోహార్లు జోహార్లు వారి త్యాగ ఫలితమే , వాళ్ళ సంకల్పంమే ఈ యొక్క వర్గీకరణ 9% రిజర్వేషన్ ఏర్పాటు బిల్లు ఆమోదం చేసిన సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు చట్టం అమలుచేసి సామాజిక న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ,, శ్రీ, ఏనుముల రేవంత్ రెడ్డి గారికి, మద్దతు తెలిపి పాల్గొన్న ప్రతి పార్టీలకు అతీతంగా మద్దతు ఇచ్చిన వారందరికీ మాదిగ జేఏసీ మెదక్ జిల్లా కమిటీ తరుపున మరియు జిల్లా ప్రజల తరుపున మాదిగ విద్యార్థి సంఘాల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షులు కర్రె రమేష్ తో పాటు దళిత బహుజన నాయకులు తుడుం యేసురత్నం మాదిగ , మదురి రత్నం మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## చేగుంట కనకదుర్గ వైన్ షాప్ చోరీ




వెల్దుర్తి మార్చ్ 29 తెలంగాణ పత్రిక అర్ధరాత్రి సమయంలో ఓవైన్స్ సెటిల్ పగలగొట్టి దొంగతనానికి పాల్పడి దొంగలు సీసీ కెమెరాలను ధ్వంసం చేసిన సంఘటన చోటుచేసుకుంది వైన్స్ యజమాని తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామంలో శ్రీ కనకదుర్గ వైన్స్ లో అర్ధరాత్రి సమయం వైన్స్ సెటిల్ పగలగొట్టి దొంగతనానికి పాల్పడి సీసీ కమాలను ధ్వంసం చేయడమే కాకుండా 50వేల నగదు 50వేల విలువగల మద్యం బాటిల్లను దొంగలు అపహరించారని దీంతో వైన్స్ యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు విచారణ చేపట్టారు

## దారి దోపిడీ కేసులో ఇద్దరు అరెస్ట్



వెల్దుర్తి మార్చ్ 29 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం సంగాయి పల్లి వద్ద జరిగిన దారిదోపిడి కేసులు పోలీసులు చేదించారు. ఇద్దరు దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారుమెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం సంగాయిపేట శివారులో ఈనెల 11వ తేదీన ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు నడుచుకుంటూ వెళుతున్న మహిళను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని ఊర్లో దింపుతామని నమ్మించి కొద్ది దూరం వెళ్లిన తర్వాత ఆమె కంట్లో కారం కొట్టి ఒంటిపై ఉన్న బంగారు నగలను చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శనివారం అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా చోరీ విషయం బయటపడిందని డిఎస్పి వెంకటరెడ్డి తెలిపారు. పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేస్తున్న మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శివంపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఒగ్గు కమలమ్మ తన బంధువుల ఇంటికి జాతర ఉత్సవాలకు వస్తున్న క్రమంలో చోరీ జరిగినట్టు తెలిపారు. ఈ కేసులో చిన్న శంకరంపేట మండలం కొండాపూర్ కు చెందిన మూడబోయిన బాబు, మూడబోయిన గురు చరణ్ అనే ఇద్దరు దొంగలను అరెస్టు చేసిన పోలీసులు వారి నుండి బంగారు నగలను స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలిస్తున్నట్లు తెలిపారు.

## ఉగాదితెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ చేసినరాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 29 తెలంగాణ పత్రిక: త్రిమత ఏకైక గురువు, త్రైత సిద్ధాంత ఆది కర్త, సంచలనాత్మక రచయిత, శతాధిక గ్రంథకర్త , ప్రబోధాశ్రమము ను స్థాపించిన శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి వారు రచించినటు వంటి 100 ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" వనపర్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-వనపర్తి కమిటీ అధ్యక్షులు, సభ్యులు వెంకట్రాములు బద్రీనాథ్, సురేష్ కుమార్, వనపర్తి జిల్లా మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదన్న, మాజీ ఎంపిటిసి శివశంకర్ , మునిగిళ్ళ మాజీ సర్పంచ్ కొండ రవీందర్ రెడ్డి, ఎం శేఖర్ రెడ్డి ,వడ్డే సత్తన్న, రామకృష్ణారెడ్డి బుచ్చన్న, రాజు,బాలయ్య, మహేష్, రమేష్, సురేష్, కృష్ణయ్య, నాగరాజు, పాల్గొన్నారు.

## బాల్యంలో చక్కెర నియంత్రణతో మధుమేహానికి చెక్!

న్యూఢిల్లీ: చిన్నారుల జీవితంలోని తొలి వెయ్యి రోజులు చక్కెరను నియంత్రించడం, ఇంకా చెప్పాలంటే మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి రెండేళ్లపాటు చక్కెర తీసుకోవడాన్ని తగ్గిస్తే పెద్దయ్యాక దీర్ఘకాలిక వ్యాధుల ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. 'సైన్స్' జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ప్రారంభ జీవితంలో చక్కెరను తీసుకోవడం తగ్గిస్తే టైప్-2 డయాబెటిస్ ముప్పును 35 శాతం, రక్తపోటును 20 శాతం తగ్గించవచ్చు. వీటి రాకను కూడా ఆలస్యం చేయవచ్చు. సౌత్ కాలిఫోర్నియా యూనివర్సిటీ నిర్వహించిన ఈ అధ్యయనం ప్రకారం చక్కెరను తగ్గించడం వల్ల పిల్లల్లో ఊబకాయం వచ్చే ప్రమాదం 30 శాతం తగ్గింది. రెండో ప్రపంచ యుద్ధం నుంచి కోలుకుంటున్న సమయంలో యూకేలో చక్కెర రేషన్ కారణంగా దాదాపు 60 వేల మంది ప్రభావితమయ్యారని పరిశోధకులు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) మార్గదర్శకాల ప్రకారం రెండేళ్లలోపు చిన్నారులు అదనపు చక్కెర తీసుకోకూడదు.

## సర్టిఫికెట్ల జారీలో జాప్యం

# గడువు పొడిగింపు అవసరం సిపిఐ



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 29 తెలంగాణ పత్రిక:యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఎమ్మార్వో ఆఫీసుల్లో ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం, పండగ సెలవుల కారణంగా గడువును పొడిగించాలని సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ కోరారు. శనివారం సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధికి యువ వికాస పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టడం హర్షనియమన్నారు. అయితే దరఖాస్తుకు చివరి గడువు ఏప్రిల్ 5వ తేదీ పెట్టారన్నారు. యువ వికాస పథకానికి దరఖాస్తు చేసే అభ్యర్థులు, రేషన్ కార్డ్ లేదా ఆదాయం సర్టిఫికెట్ జత చేయాలని ప్రభుత్వం నిబంధన పెట్టిందన్నారు. కొత్త రేషన్ కార్డులను ఇవ్వని కారణంగా చాలామంది అభ్యర్థులకు రేషన్ కార్డులు లేవన్నారు. ఆదాయం సర్టిఫికెట్ ఎమ్మార్వో ఆఫీస్ నుంచి తీసుకోవాలని, సాంకేతిక కారణం వల్ల వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ లలో ప్రభుత్వ సైట్ పనిచేయక సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వటం లేదన్నారు. వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ లో గత మూడు రోజులుగా సైట్ పనిచేయక వెయ్యి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. తాసిల్దార్ ను సంప్రదిస్తే రాష్ట్రవ్యాప్తంగా సైట్ సమస్య ఉందని చెబుతున్నారన్నారు. ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం జరుగుతోందన్నారు. అంతేగాక మార్చి 30న ఉగాది పండుగ, మార్చి 31న రంజాన్ పండుగ ఆఫీసులకు సెలవులు అన్నారు. ఈ కారణం వల్ల ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లు గడువులోగా తీసుకునే పరిస్థితి కనిపించక నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. అందువల్ల దరఖాస్తు గడువును ఏప్రిల్ 15 వరకు పొడిగించాలన్నారు. దరఖాస్తు చేసుకునే ఆసక్తి ఉన్న అందరికీ అవకాశం కల్పించాలన్నారు. అంతేగాక యువ వికాస పథకంలో కొన్ని వ్యాపారాలను చేర్చ లేదన్నారు. కుండల తయారీ, తట్టలు పొరకల తయారీ తదితర వ్యాపారాలు వికాస పథకం స్కీం లో పెట్టలేదని, పెట్టాలన్నారు. గతంలో కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసిన కొందరికి రుణాలు రాలేదన్నారు. కానీ వారి పేర్లు ఆన్లైన్లో ఉన్నాయని, దరఖాస్తు చేసుకునేందుకు వెళితే ఆన్లైన్ యాక్సెప్ట్ చేయడం లేదని, సమస్య పరిష్కరించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, పృథ్వీ నాదం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశి, ప్రసాద్, సిపిఐ సీనియర్ సీనియర్ నేత చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణ చర్యలు శూన్యం

### - బిక్కు బిక్కు మంటూ బయటికి వెళ్లలేని పరిస్థితిలో విద్యార్థులు, చిన్న పిల్లలు - చూసి చూడనట్టు పట్టించుకోని అధికారులు నాయకులు



ఊరుకొండ మార్చి 29 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేట గ్రామంలో ఘోరంగా వీధి కుక్కల సంచారం గత కొన్ని నెలలుగా వీధి కుక్కలు బహిరంగంగా సంచరిస్తున్నాయని కనీసం పాఠశాలకు వెళ్లాలన్నా భయానికి గురవుతున్న విద్యార్థులు. తల్లిదండ్రులే వాహనాలపై పిల్లలని పాఠశాలకు దిగపెడుతున్నారు. ఏప్పుడు ఏ కుక్క వెంట పడుతుందో తెలియని పరిస్థితిలో విద్యార్థులు చిన్నపిల్లలు. విద్యార్థులకు చిన్న పిల్లలకు ఓటు హక్కు లేదనే చిన్న చూపా అని విమర్శిస్తున్న గ్రామస్తులు. ఈ కుక్కల భయానికి పెద్దలే భయపడుతుంటే మరి పిల్లల పరిస్థితి ఏంటి!...ఇలాంటి దీన పరిస్థితి రావడానికి కారకులు ఎవరు? ఏదైనా సంఘటన జరిగితే తప్ప దీనిపైన అధికారులు నాయకులు చర్యలు తీసుకోరా అంటున్న గ్రామస్తులు. వాహనాలపై వెళ్తున్న వారి పై ఎగబడుతున్న వీధి కుక్కలు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే దీనికి బాధ్యులు ఎవరు? ఏదేమైనా వీధి కుక్కల నియంత్రణ ప్రక్రియ మాత్రం శూన్యం అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని నాథుడే లేడు ఎన్నిసార్లు చెప్పినా గ్రామపంచాయతీలో నిధులు లేవని ఈ విషయంపై తాము ఎలాంటి చర్యలు తీసుకోలేమని అంటున్న అధికారులు. ఏదైనా సంఘటన జరిగితే తప్ప ఈ విషయంపై చర్యలు తీసుకోరా అని పలువురు గ్రామస్తులు అంటున్నారు. ఈ సమస్యపై తక్షణమే పరిష్కారాన్ని చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో కృష్ణయ్య స్పందన.... త్వరలో ఈ సమస్య కు పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామని ఊరుకొండపేట గ్రామపంచాయతీ కార్యదర్శి ఎప్పుడు కూడా ఈ వీది కుక్కల విషయం తనకు చెప్పలేదని. ఈ విషయం నా దృష్టికి రాకపోవడం కారణంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు, కానీ ఇప్పుడు త్వరలోనే ఈ విషయంపై చర్యలు తీసుకుంటామని ప్రజలకు, విద్యార్థులకు చిన్న పిల్లలకు వీధి కుక్కల ద్వారా ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు.

# చారకొండ లో బైపాస్ బాధితులను ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోవాలి

### - సిపిఐ జిల్లా సమితి సభ్యులు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు




చారకొండ మండల కేంద్రంలో జాతీయ 167 బైపాస్ రోడ్డుకు 29 మంది ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం స్పందించకపోవడంతో 14 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టగా ప్రభుత్వం దిగివచ్చి బాధితులకు 15 రోజులలో ఇంటి స్థలం కేటాయించి ఇస్తామని హామీ ఇచ్చింది అన్నారు. నేటికీ నెల రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు . ఇచ్చిన మాట ప్రకారం బాధితులకు స్థలం కేటాయించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే స్వయంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదల పక్షాన ఆందోళన కార్యక్రమాలను మళ్లీ చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో అచ్చంపేట సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి గోపాల్ సిపిఐ మండల కార్యదర్శి అశోక్ గౌడ్ , సిపిఐ నాయకులు మద్దినారాయణరెడ్డి, జెల్ల బాలయ్య , మొగళ్ల శ్రీను, వెంకటయ్య ,శంకరయ్య, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# వందల్లో కార్మికులు.. విధుల్లో కనిపించరు




కరీంనగర్ :నగరంలోని టెలిఫోన్ క్వార్టర్స్ రోడ్డు, సప్తగిరికాలనీ ప్రాంతాల్లో రహదారులు శుభ్రంగా ఉండటంలేదు. ఎక్కడి చెత్త అక్కడే ఉంటుంది. ఫిర్యాదు చేస్తే తప్ప కార్మికులు కనిపించడం లేదు. గణేశ్నగర్ బైపాసు రోడ్డుకు ఇరువైపులా కొద్ది రోజులుగా ఊడవటం లేదు. ఎక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలు కనిపిస్తున్నాయి. డివిజన్ కార్మికులు సైతం ఆవైపు చూడటం లేదు. పై ఉదాహరణలు చాలు కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ గాడి తప్పుతుంది అనడానికి. స్వచ్ఛ సర్వేక్షణ్లో అవార్డులు, ర్యాంకులు సాధించిన నగరంలో.. కొద్ది నెలలుగా అపరిశుభ్రత ఎక్కడ పడితే అక్కడ దర్శనమిస్తోంది. పండగల సమయంలో అయితే రహదారులు అధ్వానంగా మారుతున్నాయి. నగరంలో పారిశుద్ధ్య కార్మికులు డివిజన్కు కనీసం 10 నుంచి 12 మంది పని చేయాల్సి ఉంటుంది. గతంలో మాదిరిగా శుభ్రతను పట్టించుకోవడం లేదు. కూడళ్ల చుట్టూ చెత్తా చెదారం లేకుండా శుభ్రంగా ఉంచేవారు. ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలు తొలగించేవారు. ప్రస్తుతం హరితహారం కార్మికులు తొలగించకపోగా, డివిజన్ కార్మికులు సైతం ఆవైపు చూడటం లేదు. పై ఉదాహరణలు చాలు కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ గాడి తప్పుతుంది అనడానికి. స్వచ్ఛ సర్వేక్షణ్లో అవార్డులు, ర్యాంకులు సాధించిన నగరంలో.. కొద్ది నెలలుగా అపరిశుభ్రత ఎక్కడ పడితే అక్కడ దర్శనమిస్తోంది. పండగల సమయంలో అయితే రహదారులు అధ్వానంగా మారుతున్నాయి. నగరంలో పారిశుద్ధ్య కార్మికులు డివిజన్కు కనీసం 10 నుంచి 12 మంది పని చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన పరిశీలిస్తే ఒక్కోచోట 8 మంది కూడా క్షేత్రస్థాయిలో ఉండటం లేదు. కొందరు ప్రజాప్రతినిధులు, అధికారుల ఇళ్లలో పనిచేస్తుండగా, మరికొందరు డివిజన్లలో ప్రైవేటు పనులలో నిమగ్నమవుతున్నారు. గాంధీరోడ్డులో రాత్రిపూట పనిచేసే కార్మికులే లేరు. డ్రైవర్లు, లోడర్లు లేకపోవడంతో రోజంతా పనిచేసేవారితోనే చెత్తను ఎత్తిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీలు ఉన్నచోట పూడికతీసే కార్మికులు కనిపించడంలేదు. అటకెక్కిన పర్యవేక్షణ నగరంలో పారిశుద్ధ్య విభాగానికి పర్యవేక్షకులు లేకపోవడంతో ఇన్ఛార్జిలతో నెట్టుకొస్తున్నారు. దీంతో పనులలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. రోజూ ఉదయం, మధ్యాహ్నం తనిఖీలు లేకపోవడంతో పనులు సక్రమంగా జరగడం లేదనే ఫిర్యాదులు అధికమయ్యాయి. డివిజన్లలో రహదారులకు ఇరువైపులా శుభ్రంగా ఊడవటం, ప్రతీ వీధిలోని బహిరంగ మురుగునీటి కాలువల్లో పూడిక తొలగించడం, ప్రభుత్వ కార్యాలయాల డివిజన్ కార్మికులు సైతం ఆవైపు చూడటం లేదు. పై ఉదాహరణలు చాలు కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ గాడి తప్పుతుంది అనడానికి. స్వచ్ఛ సర్వేక్షణ్లో అవార్డులు, ర్యాంకులు సాధించిన నగరంలో.. కొద్ది నెలలుగా అపరిశుభ్రత ఎక్కడ పడితే అక్కడ దర్శనమిస్తోంది. పండగల సమయంలో అయితే రహదారులు అధ్వానంగా మారుతున్నాయి. పని చేయాల్సి ఉంటుంది. దగ్గర పిచ్చిమొక్కలు లేకుండా చూడటంవంటి పనులు చేయాల్సి ఉండగా పట్టించుకోవడంలేదు. చేయకుండా కార్మికులను ప్రైవేటు ప్లాట్ల వద్ద శుభ్రం చేసేందుకు, అక్కడున్న చెత్తను తరలించేందుకు ట్రాక్టర్లను వినియోగిస్తుండటంతో దీని ప్రభావం పారిశుద్ధ్య పనులపై పడుతోంది. ప్రైవేటు ప్లాట్లకు జరిమానా వేసి శుభ్రం చేయాల్సి ఉండగా ఎక్కడ కూడా అలా జరగడంలేదు. డివిజన్లలోని అంతర్గత వీధులలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా జవాన్లతో పర్యవేక్షణ పెంచడం జరుగుతుంది. తనిఖీల సందర్భంగా నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తీసుకుంటాం.

## ఐదేళ్లూ అసంపూర్తిగా కేవీకే నిర్మాణాలు

# కూటమి రాకతో పనుల్లో కదలిక



తిరుపతి:గ్రామీణ యువతకు చదువుతోపాటు క్రీడలను దరిచేర్చే లక్ష్యంతో తలపెట్టిన క్రీడా వికాస కేంద్రాల (కేవీకే) నిర్మాణాల్లో మళ్లీ కదలిక మొదలైంది. 2014-19లో అప్పటి తెదేపా ప్రభుత్వం వాటిని మంజూరు చేసి అవసరమైన నిధులు కేటాయించింది. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఐదేళ్లలో ఒక్కటీ అందుబాటులోకి తేకపోగా ఉన్నవాటినీ వదిలేసింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలకుగాను మూడు క్రీడా వికాస కేంద్రాలు (కేవీకే) మంజూరయ్యాయి. రూ. 2.10 కోట్ల నిధులతో ఇండోర్ స్టేడియం, 200 మీ. రన్నింగ్ ట్రాక్, మైదానం, యోగా, జిమ్ కేంద్రాల ఏర్పాటుతోపాటు ఆదాయం వచ్చేలా వాణిజ్య దుకాణాల నిర్మాణం తలపెట్టారు. పట్టణానికి కి.మీ. దూరంలో కేవీకేను నిర్మించారు. తమిళనాడు, ఆంధ్ర సరిహద్దు ప్రాంతం లో ఉండటం, అక్కడి యువతకు క్రీడలపై అవగాహన లోపం కారణంగా నిరూపయోగంగా ఉంది. ఇటీవల బాధ్యతలు చేపట్టిన శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎండీ గిరీష ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కేవీకేలో ఆటలాడించేలా త్వరలో ఆదేశాలు జారీ చేయనున్నట్లు సమాచారం. పునర్విభజనలో భాగంగా నెల్లూరు జిల్లా పరిధిలోని సూళ్లూరుపేట నియోజకవర్గం తిరుపతి పరిధిలోకి వచ్చింది. సూళ్లూరుపేట పట్టణంలో కేవీకే నిర్మాణం పునాదుల దశలోనే నిలిచిపోయింది. పట్టణంలోని కేవీకేలో మరమ్మతులకు గురైన వాటిని ఇటీవల బాగుచేయించారు. ఇండోర్ మైదానంలో ఉడెన్ కోర్టు అందుబాటులో తెచ్చారు. కమర్షియల్ దుకాణాల నుంచి రూ. 3వేల చొప్పున నెలనెలా అద్దె, డిపాజిట్ల రూపంలో రూ. 1.80 లక్షలు వసూలు చేశారు. పర్యవేక్షకుడు (సెక్యూరిటీ) లేకపోవడంతో మందు బాబులు, ఆకతాయిలు అద్దాలు, తలుపులు ధ్వంసం చేస్తున్నారు. పట్టణంలో 2018లో రూ. 2 కోట్లతో కేవీకే నిర్మాణం చేపట్టారు. ఏడాదిలో రూ. 67 లక్షల వరకు ఖర్చుచేసి 45% పనులు పూర్తిచేశారు. తర్వాత అధికారంలో వచ్చిన వైకాపా పనులను గాలికి వదిలేసింది. ఇటీవల ఇంజినీరింగ్ అధికారులు పూర్తి చేయాల్సిన పనులకు అంచనాలను వేసి నివేదిక అందించారు. త్వరలో పనులు పూర్తి చేసి అందుబాటులో తీసుకొచ్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న కేవీకేలపై ప్రత్యేక దృష్టి సారించాం. శాప్ ఛైర్మన్ ఆదేశాల మేరకు అన్ని కేంద్రాలు వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతాం.

# వైకాపా పాపం.. ప్రభుత్వ బడులకు శాపం



చిత్తూరు: 'ప్రైవేటు పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలు పది శాతం తక్కువగా ఉంటున్నాయి.. మొత్తం విద్యార్థుల్లో 45 శాతం మంది మాత్రమే ఇక్కడ చదువుతున్నారు.. హాజరు కూడా 70 శాతమే ఉంటోంది' అని పూతలపట్టు మండలం ఆకనంబట్టులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీల సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆవేదన ఇది. దీనంతటికీ వైకాపా హయాంలో తెచ్చిన సంస్కరణలే కారణమని చెప్పవచ్చు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం తలాతోకా లేని సంస్కరణలు తీసుకురావడం.. అవి వికటించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దగా ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్చేందుకు ఆసక్తి చూపలేదన్నది స్పష్టం. ఆ ప్రభావంతోనే ఈ విద్యా సంవత్సరంలోనూ ప్రవేశాల జోరు తగ్గింది. జగన్ పాలనలో జరిగిన తప్పిదాలను కూటమి పాలనలోనైనా సరిదిద్దితే సర్కార్ బడులకు మహర్దశ వస్తుంది. జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా పాఠశాలల విలీనం చేపడుతున్నామని గత వైకాపా ప్రభుత్వం ప్రకటించింది. ఉపాధ్యాయులు, బడుల సంఖ్యను తగ్గించేందుకు గత పాలకులు 3, 4, 5 తరగతులను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. దీంతో ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులు కిలోమీటరు దూరంలోని బడులకు వెళ్లాల్సి వచ్చింది. ఈ సంస్కరణలను నిరసిస్తూ తల్లిదండ్రులు, చిన్నారులు రోడ్డెక్కినా జగన్ ప్రభుత్వం మాత్రం స్పందించలేదు. పాలసముద్రం, గంగవరం, బైరెడ్డిపల్లె, కుప్పం తదితర మండలాల్లో వారం- 10 రోజులపాటు ఆందోళనలు చేసినా నాటి పాలకులు ఒక్క మెట్టు కూడా దిగిరాలేదు. అనివార్య పరిస్థితుల్లో తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల్లో చేర్చేందుకు మొగ్గు చూపారు. ఫలితంగా ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశాలు గణనీయంగా తగ్గాయి. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జీవో 117ను తెచ్చి అస్తవ్యస్త విధానాలు అమలు చేసింది. దీన్ని అమలు చేస్తే ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ బడులుగా మారుతాయని ఉపాధ్యాయులు గగ్గోలు పెట్టినా పట్టించుకోలేదు. ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఖ్య తగ్గుతుందని హెచ్చరించినా లెక్క చేయలేదు. ఇలా ఐదేళ్లలో విద్యాశాఖను భ్రష్టు పట్టించారు. 2021-22లో ప్రభుత్వ ఆధ్వర్యంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో కలిపి 1,84,138 మంది విద్యార్థులు చేరారు. తర్వాత విద్యా సంవత్సరంలో ఏకంగా 13,156 ప్రవేశాలు తగ్గాయి. దీంతో 1,70,982 మాత్రమే చేరారు. 2023- 24లో పరిస్థితి మరింత దిగజారి 1,54,191గా విద్యార్థుల సంఖ్య నమోదైంది. అప్పటి ప్రభావంతో ప్రస్తుత విద్యా సంవత్సరంలోనూ 1,50,120 ప్రవేశాలు ఉన్నాయి. మూడేళ్లుగా ఇలా చిన్నారుల సంఖ్య దిగజారుతూనే ఉంది. ఐదేళ్లలోని లోటుపాట్లను ఒకొక్కటిగా సరిదిద్దితేనే ప్రభుత్వ పాఠశాలలు గాడిలో పడతాయి.

# నీటి చుక్కను ఒడిసిపడదాం..!




తాళ్లపూడి : జిల్లా వ్యాప్తంగా 19 మండలాల్లోని మెట్ట ప్రాంతాలైన తొమ్మిది మండలాల్లో ఇంకుడు గుంతలు తవ్వాలని ఉన్నతస్థాయి అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. వీటిలో తాళ్లపూడి, నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం, రంగంపేట, రాజానగరం, కోరుకొండ, గోకవరం, సీతానగరం.. ఇలా 9 మండలాల్లో ఇంకుడుగుంతలు తవ్వకానికి చర్యలు చేపట్టింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఒక్కో మండలానికి వెయ్యి చొప్పున ఇంకుడు గుంతల తవ్వకానికి ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఒక్కో గుంత పొడవు, వెడల్పు 1.20 మీటర్లు ఉండాలని నమూనా ఆకృతిని సైతం పంపించారు. ఎన్ని సెం. మీ. పెద్ద, చిన్న కంకరాళ్లు ఎలా వాడాలో సూచించారు. ఇందుకోసం పనులు చేసిన కూలీల వేతనాలకు రూ. 550, సామగ్రి కొనుగోలుకు రూ. 5,450 ఖర్చు చేయాలని అనుమతిచ్చారు. జిల్లా వ్యాప్తంగా చూస్తే ఒక్కో మండలానికి వెయ్యి చొప్పున తొమ్మిది మండలాల్లో 9 వేలు ఇంకుడుగుంతలను తవ్వాలి. ఈ లెక్కన చూస్తే ఒక్కో గుంతకు ఖర్చు రూ. 6 వేల చొప్పున లెక్కకడితే రూ. 5.40 కోట్ల పరిపాలన అనుమతులు వచ్చాయి. ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న క్షేత్ర, సాంకేతిక సహాయకులు, ఏపీవో, ఏపీడీ, ఎంపీడీవోలు, ప్రణాళికను సిద్ధం చేసి వెంటనే పనులకు శ్రీకారం చుట్టాలని ఆదేశించారు. 2014-19లో అప్పటి తెదేపా హయాంలో ఇంకుడు గుంతల తవ్వకం కార్యక్రమాన్ని ప్రభుత్వం యజ్ఞంలా చేపట్టింది. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్ల కాలంలో నీటి సంరక్షణకు మంగళం పాడేసింది. భూగర్భ జలాలను సంరక్షించే విధానంపై కన్నెత్తి చూడలేదు. తాజాగా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇంకుడుగుంతల తవ్వకానికి శ్రీకారం చుట్టింది. ఎక్కడా నీటి చుక్క వృథాగా పోకుండా భూగర్భ జలాలు కళకళలాడేలా చూడాలని ఆదేశించింది. మురుగునీరు దుర్వాసన రాకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని తెలిపింది. వాన నీటిని ఒడిసిపట్టేందుకు ప్రతి ఒక్కరూ భగీరథుడిగా పని చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. వీధుల్లో నీరు ఎక్కువగా నిలిచే ప్రదేశాలను గుర్తించి ఇంకుడు గుంతలను తవ్వించాలని ఉన్నతస్థాయి నుంచి ఆదేశాలు వచ్చాయి. మురుగునీరు ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పనులు చేపట్టాలన్నారు.

# స్నేహపూర్వకంగా సేవలు అందించండి




ఆనందపురం: ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించేలా ఇబ్బంది పెట్టకుండా స్నేహపూర్వక వాతావరణంలో వారి సమస్యలను పరిష్కరించి, సేవలందించాలని రెవెన్యూ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా, నిజాయితీగా పనిచేయాలని హితవు పలికారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భీమిలి రెవెన్యూ డివిజన్ సదస్సులో జాయింట్ కలెక్టర్ కె.మయూర్అశోక్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి పరిస్థితులపై పూర్తిగా అవగాహన పెంచుకొని విధులు నిర్వర్తించాలన్నారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి, వాటి పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల నిర్వహణలో లోపభూయిష్టం, సమస్యలు లేకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. తద్వారా భవిష్యత్తులో పారిశ్రామిక వేత్తలు, ఐటీ పరిశ్రమల నిర్వాహకులు ఇక్కడికి వచ్చేందుకు ఆసక్తి కనబరుస్తారన్నారు. విశాఖపట్టణం మహా నగరానికి ఉన్న ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని రెవెన్యూ సిబ్బంది పని చేయాలని సూచించారు. నిబద్ధతతో పనిచేస్తే ఆశించిన ఫలితాలు సాధ్యమన్నారు. ప్రజలకు అత్యంత సులభతరమైన రీతిలో సేవలందించాల్సిన కనీస బాధ్యత విఆర్ఏ నుంచి కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. తప్పు చేసినా, నిర్లక్ష్యం చేసినా ఉపేక్షించంకుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల జారీ, మ్యుటేషన్ ప్రక్రియ, పట్టాదారు పాసుపుస్తకాల జారీలో అవకతకలకు పాల్పడరాదని, అలా ఎవరైనా చేస్తే ఉపేక్షించబోనని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ రెవెన్యూ సిబ్బందిని హెచ్చరించారు. రెవెన్యూ పరమైన అంశాల్లో ఏదైనా తప్పు జరిగితే తక్షణమే స్పందించాలని, అడ్డు చెప్పాలని, నివేదించాలని సూచించారు. తప్పు చేసినా, సమర్థించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. సమావేశంలో రీ సర్వే, మ్యుటేషన్ ప్రక్రియ, వివిధ సర్టిఫికేట్ల జారీ, భూముల ఫ్రీహోల్డ్, ప్రభుత్వ భూముల పరిరక్షణ, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, డి.నోటిఫికేషన్, ప్రజా సమస్యలపై స్పందన, క్షేత్రస్థాయి రెవెన్యూ సమస్యలు తదితర అంశాలపై మాట్లాడారు. సమావేశంలో డిఆర్ఓ కె.మోహన్కుమార్, భీమిలి ఆర్డిఓ సంగీత్మాధుర్, తహశీల్దార్లు పేర్లి శ్యాంప్రసాద్, పి రామారావు,పాల్కిరణ్, ఎం.రమేష్ డిటిలు చేతన్కుమార్, చంద్రశేఖర్రెడ్డి శ్రీనివాసరావు, త్రినాథ్, రాజేష్, పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.